జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 29 మార్చి 2026 | సంపుటి: 19 | సంచిక :20 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , చైత్ర మాసము , తిథి: ఏకాదశి - 07:48:41 వరకు నక్షత్రంఆశ్లేష - 14:38:16 వరకు కరణంవిష్టి - 07:48:41 వరకు, బవ - 19:27:26 వరకు పక్షంశుక్ల యోగంధృతి - 18:18:30 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## బెంగాల్లో గెలిచాక ఢిల్లీలో పాగా వేస్తాం

### మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు

కోల్‌కతా,మార్చి28(ప్రజాజ్యోతి): కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పై పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ తీవ్ర విమర్శలు చేశారు. ముర్షిదాబాద్లో శుక్రవారం

మిగతా1 2లో..

## చలో హైదరాబాద్‌కు ఆశాల పిలుపు


### ఎక్కడికక్కడే పోలీసుల అరెస్ట్

హైదరాబాద్,మార్చి28(ప్రజాజ్యోతి): చలో హైదరాబాద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు అరెస్టులకు పాల్పడ్డారు. హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుంచి

మిగతా 2లో..

## ఇరాన్ నేత మొజ్తబా ఖమేనీ కూడా మరణించే ఉంటాడు

- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలన వ్యాఖ్యలు
- తదుపరి తమ టార్గెట్ క్యూబా అంటూ హెచ్చరిక
- ఇరాన్‌పై భూతల దాడులు చేయాల్సిన అవసరం
- అనుకున్న సమయానికన్నా ముందే యుద్ధం ముగింపు
- అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో



వాషింగ్టన్,మార్చి28(ప్రజాజ్యోతి): ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ మరణించి ఉండొచ్చని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అమెరికా సైనిక దాడులు ఇరాన్ అగ్ర నాయకత్వాన్ని తుడిచిపెట్టాయని, దీంతో ఆ దేశంలో నాయకత్వం లేకుండా పోయిందని ట్రంప్ చెప్పుకొచ్చారు. అమెరికాలోని మయామిలో జరిగిన ఫ్యూచర్ ఇన్వెస్ట్‌మెంట్ ఇనిషియేటివ్ ప్రయారిటీ సమ్మిట్‌లో ప్రసంగిస్తూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా

మిగతా 12లో..



## మూసీని అడ్డుకుంటే శివతాండవమే

- ప్రజలే అడ్డుకున్న వారికి బుద్ధి చెబుతారు
- మూసీ కాలుష్యాన్ని నిర్మూలనే మా లక్ష్యం
- దేవుడు మాకిచ్చిన అవకాశంగా చూస్తున్నాం
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి
- మంచిరేవులలో ఓంకారేశ్వరాలయ శంకుస్థాపన

రంగారెడ్డి,మార్చి28(ప్రజాజ్యోతి): రామప్ప శివుడి సాక్షిగా మూసీ ప్రక్షాళన చేసి తీరుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. రాజకీయ కారణాలతో మూసీ పునరుజ్జీవనాన్ని అడ్డుకోవడం సరికాదని, ఆరు నూరైనా.. అక్కడి సూర్యుడు ఇక్కడ ఉదయించినా ఈ ప్రాజెక్టు ఆగదని తేల్చి చెప్పారు. శనివారం రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం మంచిరేవుల వద్ద ఓంకారేశ్వర ఆలయ నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అలాగే చేవెళ్లలోని ఎంకేపల్లి వద్ద ఆధునిక గోశాలకూ ఆయన శంకుస్థాపన చేశారు. కుటుంబసమేతంగా పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు. మంచిరేవుల ప్రాంతాన్ని దక్షిణ కాశీగా

మిగతా 2లో..

## మెట్రో విస్తరణకు మార్గం సుగమం

- ప్రభుత్వ ఆధీనంలోకి హైదరాబాద్ మెట్రో
- అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం ఆమోదం
- తీర్మానం ప్రవేశపెట్టిన సీఎం రేవంత్
- మైనింగ్, ఇసుక తవ్వకాలపై సీబీసీఐడీ విచారణ
- రాఘవ కన్‌స్ట్రక్షన్ సహా అన్నింటిపైనా దర్యాప్తు
- ప్రభుత్వ ఖజానాకు గండికొడితే ఊరుకోం
- అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన
- అక్రమాలను సహించేది లేదని సీఎం వెల్లడి

హైదరాబాద్,మార్చి28(ప్రజాజ్యోతి): హైదరాబాద్ మహానగర రవాణా వ్యవస్థలో ఒక సరికొత్త అధ్యాయం మొదలైంది. ఇప్పటివరకు ప్రైవేట్ భాగస్వామ్యంతో నడుస్తున్న మెట్రో రైలు ప్రాజెక్టును ప్రభుత్వం పూర్తిగా తన స్వాధీనంలోకి తీసుకోవాలని నిర్ణయించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో ప్రవేశపెట్టిన తీర్మానానికి సభ ఏకగ్రీవంగా మద్దతు తెలిపింది. ఈ చారిత్రాత్మక నిర్ణయంతో మెట్రో రైలు ఇకపై పూర్తిస్థాయిలో ప్రభుత్వ ఆస్తిగా మారిపోనుంది. నగరవాసుల చిరకాల వాంఛ అయిన మెట్రో విస్తరణకు ఉన్న అడ్డంకులను తొలగించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ సాహసోపేతమైన అడుగు వేసింది. మెట్రో స్వాధీన తీర్మానానికి తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్

మిగతా 2లో..

## వైభవంగా శ్రీసీతరామ పట్టాభిషేకం

### వేడుకలో పాల్గొన్న గవర్నర్ శుక్లా

భద్రాచలం,మార్చి 28(ప్రజాజ్యోతి): భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి పట్టాభిషేక మహోత్సవం అంగరంగ వైభవంగా సాగింది. వేలాది మంది భక్తుల సమక్షంలో జయ జయ నీరాజనాల మధ్య దేవదేవుడికి అర్చకులు సమస్త నదీ జలాలతో అభిషేకం చేశారు. ఈ పుణ్య జలాన్ని భక్తులపై చిలకరించి సమస్త లోకాలు శుభాలతో వర్ధిల్లాలని ఆశీస్సులు పలికారు. గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఈ వేడుకకు హాజరై సీతారాముల వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే వెంకట్రావు దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు ఈ ఉత్సవాన్ని తిలకించారు.



## చిన్నారులకు పౌష్టికాహారం తొలిముద్ద

- అంగన్‌వాడీలకు సొంత భవనాలు నిర్మిస్తాం
- పథకాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి
- అంగన్‌వాడీలకు సెల్‌ఫోన్లు అందచేత

హైదరాబాద్,మార్చి 28(ప్రజాజ్యోతి): దేశంలో ప్రస్తుతం ఆహారభద్రత ఉంది కానీ, పౌష్టికాహారం అందట్లేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శాసనసభ సమావేశ మందిరంలో

మిగతా 2లో..

## తెలంగాణలో క్రీడా స్ఫూర్తికి చర్యలు

### గత పదేళ్లలో క్రీడలను పట్టించుకోని ప్రభుత్వం

### ఎల్బీ స్టేడియంలో ఎమ్మెల్యేల క్రీడలను ప్రారంభించిన సీఎం



హైదరాబాద్,మార్చి 28(ప్రజాజ్యోతి): ఎల్బీ స్టేడియంలో రాష్ట్ర ప్రజాప్రతినిధుల స్పోర్ట్స్, కల్చరల్ మీట్‌ను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి.. ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాప్రతినిధులు మంచి క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని కోరారు. తమ కేబినెట్‌లోనూ మంచి క్రీడాకారులు ఉన్నారన్నారు. ప్రజా జీవితంలో ఉన్నవారికి క్రీడలు ఓ ఉపశమనం అని సీఎం చెప్పుకొచ్చారు. తెలంగాణ

మిగతా 2లో..

## కంచె చేను మేసినట్లుగా ఉంది

- మంత్రి కంపెనీ అక్రమాలను పట్టించుకోరా
- నగరం నడిబొడ్డున అక్రమ మైనింగ్ జరుగుతోంది
- మైనింగ్ వ్యవహారంలో హౌజ్ కమిటీకి హరీష్ రావు డిమాండ్
- హరీష్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క



హైదరాబాద్,మార్చి28(ప్రజాజ్యోతి): అక్రమ మైనింగ్ ముఖ్యంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్ మైనింగ్ వ్యవహారంపై అసెంబ్లీలో దుమారం చెలరేగింది. అక్మ మైనింగ్‌పై చర్యలు తీసుకోవడం లేదంటూ బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు. అసెంబ్లీలో మైనింగ్ అంశంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్

మిగతా 2లో..

## అందుబాటులోకి మరో అంతర్జాతీయ విమానాశ్రయం

- నెయిడా జేవర్‌లో దేశంలోనే అతిపెద్ద విమానాశ్రయం
- ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ
- నోయిడా మూఢనమ్మకాన్ని చెరిపేసామని వ్యాఖ్య
- పశ్చిమాసియా యుద్ధ ప్రభావం పడకుండా చర్యలు




న్యూఢిల్లీ,మార్చి 28(ప్రజాజ్యోతి): మరో అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి వచ్చింది. జెవర్‌లో నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించారు. ఈసందర్భంగా మోడీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఒకప్పుడు రాజకీయ నేతలు వదిలేసిన ఈ ప్రాంతమే.. ఇప్పుడు ప్రపంచస్థాయి నేతలను ఆహ్వానించేందుకు సిద్ధంగా ఉంది. నేడు దేశానికి గర్వకారణంగా నిలిచిందని మోదీ పేర్కొన్నారు. విపక్ష సమాజ్‌వాదీ పార్టీపై విమర్శలు చేశారు. ఆ పార్టీ నేతలు తమ మూఢనమ్మకాలు, పిరికితనంతో నోయిడాను గాలికొదిలేశారని ధ్వజమెత్తారు. అధికారంలో ఉన్నవారు నోయిడాలో పర్యటిస్తే అది వారికి అపశకునంగా మారుతుందనే నమ్మకం ఎంతోకాలంగా ప్రచారంలో ఉంది. దానిని ఉద్దేశించే మోదీ మాట్లాడారు. గతంలో ఉత్తర్‌ప్రదేశ్‌లో అధికారంలో ఉన్నవారు తమ పదవులను కోల్పోతామనే భయంతో ఈ నగరానికి

మిగతా 2లో..

## ఆర్‌బిఎల్ కుంభకోణంలో 139 కోట్ల లావావేవీలు

### 13మందిని అరెస్ట్ చేసిన పోలీసులు

### సైబర్ నేరగాళ్లతో చేతులు కలిపిన బ్యాంక్ సిబ్బంది

కరీంనగర్,మార్చి28(ప్రజాజ్యోతి): కరీంనగర్ కేంద్రంగా సాగుతున్న ఒక భారీ అంతర్జాతీయ సైబర్ నేరాల నెట్‌వర్క్‌ను కరీంనగర్ పోలీసులు ఛేధించారు. స్థానిక ఆర్‌బిఎల్ బ్యాంకును వేదికగా చేసుకుని సుమారు 139 కోట్ల రూపాయల మేర అక్రమ లావాదేవీలు జరిగినట్లు పోలీసులు గుర్తించారు. 'ఆపరేషన్ క్రాక్ డౌన్'లో భాగంగా సాగించిన ఈ విచారణలో మ్యూల్ అకౌంట్ల ద్వారా సాగుతున్న ఈ భారీ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. ఈ కేసులో ౧

మిగతా 12లో..

## కాళేశ్వరం అవినీతికి కేసీఆర్ బాధ్యుడు

### అవినీతిని పట్టుకోవడంలో సీఎం రేవంత్ విఫలం

### కవితకు ప్రజాదరణ ఉంటే ఆదరిస్తారు

### మీడియాతో కేంద్రమంత్రి బండి సంజయ్



కరీంనగర్,మార్చి 28(ప్రజాజ్యోతి): కాళేశ్వరం ప్రాజెక్ట్ వైఫల్యానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని బండి సంజయ్ స్పష్టం చేశారు. మరోసారి తెలంగాణ ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యవహారశైలి, కాళేశ్వరం ప్రాజెక్ట్ వైఫల్యం, కవిత కొత్త పార్టీ, తాజా రాజకీయ పరిణామాలపై బండి సంజయ్ తనదైన శైలిలో సంచలన వ్యాఖ్యలు చేశారు. తాజాగా కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ సందర్భంగా ఆయన

మిగతా 12లో..

# సంపాదకీయం

## ట్రంప్‌ను నిలువరించేదెవరు?

పశ్చిమాసియాలో యుద్ధజ్వాలలు ఆరేలా లేవు. పరస్పర దాడులతో మరింత ఉద్రిక్తంగా మారుతోంది. దీంతో ప్రపంచ దేశాలు ఏమీ చేయలేని దుస్థితిలో ఉండిపోయాయి. అమెరికాను నిలువరించే పరిస్థితి ఏ దేశానికి లేకుండా పోయింది. సుంకాలు విధించినా చైనా, భారత్ లాంటి దేశాలు సైతం కిమ్మనకుండా మిన్నకుండాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇప్పుడు చమురు సంక్షోభం నేపథ్యంలోనూ అమెరికాను కట్టడిచేయగల శక్తి ఎవరికీ లేకుండా పోయింది. ట్రంప్ కూడా ఆయుధ బలంతో రెచ్చిపోతున్నాడు. ఇది ప్రపంచ వినాశనానికి కంకణం కట్టుకున్నట్ఉగా ఉంది. ఇంతటితోనే ఇది ఆగుతుందనుకోవడానికి లేదు. ఇక భూతలదాడులు జరిగితే నష్టం మరింత తీవ్రంగా ఉంటుంది. ఇరాన్‌లో భూతల దాడులకు అమెరికా సన్నద్ధమవుతుందంటూ వస్తున్న వార్తలు ఆందోళనలు రేకెత్తిస్తున్నాయి. ఈ దాడులను అడ్డుకొనేందుకు ఇరాన్ కూడా సన్నాహాలు మొదలుపెట్టినట్లు తెలుస్తోంది. అందులోభాగంగా 10 లక్షల మందికి పైగా సైన్యాన్ని సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. సైనికాధికారులను ఉటంకిస్తూ ఆ దేశ మీడియా ఈ విషయాన్ని ఇప్పటికే వెల్లడించింది. ఓ వైపు చర్చలు కొనసాగుతున్నాయంటూనే.. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పశ్చిమాసియాలో తన సైనిక ఉనికిని విస్తరిస్తున్నారు. గల్ఫ్ దేశాల్లో తీవ్ర సంక్షోభం నెలకొన్నా పట్టించు కోవడం లేదు. ఆర్థికంగా దెబ్బతింటున్న పట్టించుకోవడం లేదు. ఈ క్రమంలోనే బసిజ్ ఫోర్స్, ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ తో సహా అనేక విభాగాలు తక్షణమే కదనరంగంలోకి వచ్చేవిధంగా దళాలను బలోపేతం చేస్తున్నట్లు ఇరాన్ సైనిక వర్గాలు పేర్కొన్నాయి. ఇరాన్ నేలపై అమెరికా సైన్యం అడుగుపెడితే.. వారికి నరకం చూపించేందుకు తమ యోధులు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించాయి. స్వచ్ఛందంగా సైన్యంలో చేరతామని బసిజ్ ఫోర్స్, ఐఆర్‌జీసీలకు యువకుల నుంచి పెద్దఎత్తున అభ్యర్థన లు వస్తున్నట్లు వెల్లడించాయి. ఇదిలాఉండగా.. ఉద్రిక్తతలు తీవ్రమవుతున్న నేపథ్యంలో యుద్ధంలో పాల్గొనేందుకు అర్హత వయసును కూడా ఇరాన్ తగ్గించినట్లు తెలుస్తోంది. 12 ఏళ్ల పిల్లలను సైతం యుద్ధంలో పాల్గొనేందుకు అనుమతివ్వాలని నిర్ణయించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. దీనికి 'ఫర్ ఇరాన్' అని పేరు పెట్టినట్లు వెల్లడించాయి. పెట్రోలింగ్, చెక్ పాయింట్ల దగ్గర వీరిని ఉంచనున్నారు. ఇదిలాఉండగా.. ఇరాన్‌తో యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో ఇజ్రాయెల్ సైనిక కొరతను ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. అవసరమైన దానికంటే 12వేల మంది తగ్గినట్లు సైనికాధికారులు ప్రభుత్వానికి వెల్లడించినట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ కొరత కారణంగా ఐడీఎఫ్ కూలిపోయే ప్రమాదం ఉందని.. ఆ సంస్థ చీఫ్ ఆఫ్ స్టాఫ్, లెఫ్టినెంట్ జనరల్ ఐయాల్ జమీర్ ఆందోళన వ్యక్తంచేశారు. దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని పిలుపు నిచ్చారు. దీనికి సంబంధించి ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో సహా ఇతర ఉన్నతాధికారులకు కూడా ఆయన లేఖ రాశారు. ఇకపోతే హర్మూజ్ జలసంధి వద్ద ఇరాన్ సాగిస్తున్న దిగ్బంధనంతో నౌకాయానం ఇబ్బందులు ఎదుర్కొంటోంది. చాలా దేశాల్లో చమురు, గ్యాస్ సంక్షోభానికి ఇది కారణమైంది. ఇప్పుడు మరో జలసంధికి ముప్పు ముంచుకొచ్చింది. తమ ఖర్గ్ దీవిని స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నిస్తే బాబ్ అల్ మాండెబ్ జలసంధిని అడ్డుకుంటామని ఇరాన్ అమెరికాను హెచ్చరించడమే ఇందుకు కారణం. ఆ నౌకామార్గమూ మూసుకుపోతే ప్రపంచానికి మరిన్ని కష్టాలు తప్పవంటున్నారు. అరేబియా ద్వీపకల్పానికి పశ్చిమాన మరో జలమార్గమే బాబ్ అల్ మాండెబ్ జలసంధి. అరబిక్ భాషలో బాబ్ అల్ మాండెబ్ అంటే 'కన్నీటి ద్వారం' లేదా 'విషాద ద్వారం' అని అర్థం. అక్కడ ప్రతికూల పరిస్థితుల కారణంగా అనేక నౌకలు ప్రమాదానికి లోనయ్యాయి. అందువల్లే ఈ మార్గానికి ఆ పేరు వచ్చింది. 1869లో సూయజ్ కాలువను తెరిచాక మాండెబ్ జలసంధికి ప్రాముఖ్యత పెరిగింది. ఇది మధ్యధరా సముద్రం, హిందుమహాసముద్రానికి మధ్య కీలక లంకెగా మారింది. మాండెబ్ జలసంధికి చాలా ప్రాముఖ్యత ఉంది. ఇది యెమన్, జిబౌటి మధ్య ఉంది. ఎర్ర సముద్రాన్ని అరేబియా సముద్రంతో అనుసంధానం చేస్తోంది. సూయెజ్ కాలువ దిశగా వెళ్లే నౌకలు, చమురు ట్యాంకర్లకు ఇది కీలక నడవాగా మారింది. ఎర్ర సముద్రానికి, గల్ఫ్ ఆఫ్ ఎడెన్‌కు మధ్య ద్వారంలా వ్యవహరిస్తోంది. దీని వెడల్పు 30 మీటర్లు మాత్రమే.ఆసియా, ఐరోపా, ఉత్తర అమెరికా, పశ్చిమాసియా మధ్య ప్రయాణించే నౌకల మధ్య మాండెబ్ జలసంధి ఒక గేట్‌వేలా పనిచేస్తోంది. నిత్యం ఈ మార్గంలో 45 లక్షల బ్యారెళ్ల చమురు రవాణా అవుతోంది. అంతర్జాతీయ వాణిజ్యం లో 10-12 శాతం దీని గుండానే పయనిస్తోంది. ప్రధానమైన మార్కెట్ల మధ్య ద్రవీకృత సహజ వాయువు (ఎల్ఎన్‌జీ), తయారీ వస్తువులు, ఆహార పదార్థాలు ఈ మార్గంలోనే రవాణా అవుతున్నాయి. ఏటా రూ.93.95 లక్షల కోట్ల విలువైన సరకులు మాండెబ్ జలసంధి గుండా రవాణా అవుతున్నట్లు అంచనా. తన అజమాయిషీ లో పనిచేసే హూతీలను ఇప్పటికే మాండెబ్ మార్గంలో ఇరాన్ మోహరించింది. యెమెన్‌లోని ఈ ముఠా.. ఎర్ర సముద్ర తీరంలోని కొన్ని భాగాలను నియంత్రిస్తోంది. సముద్రంలోని లక్ష్యాలపై దాడి చేసే సామర్థ్యం ఈ ముఠాకు ఉంది. 2023 అక్టోబరు 7న గాజా యుద్ధం చెలరేగాక.. పాలస్తీనావాసులకు సంఘీభావంగా హూతీలు రంగంలోకి దిగారు. ఇరాన్, చైనాలు అందించిన డ్రోన్లు, నౌకా విధ్వంసక క్షిపణులు, విస్ఫోటక బోట్లతో వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకున్నాయి. దీంతో ప్రధాన నౌకాయాన కంపెనీలు వేరే మార్గంలో పయనించాల్సి వచ్చింది. 2 నెలల కాలంలో 134 నౌకలపై దాడి చేశారు. ఫలితంగా ఎర్ర సముద్ర వర్తక నడవాలో అంతర్జాతీయ వాణిజ్యం 60 శాతానికిపైగా తగ్గింది. ఇందులో చాలావరకూ పశ్చిమ దేశాలతో ముడిపడినవే. నాలుగు నౌకలు మునిగిపోయాయి. మాండెబ్ జలసంధిని ఇరాన్ దిగ్బంధిస్తే సరకు రవాణా నౌకలు ఆఫ్రికాలోని దక్షిణ భాగం నుంచి పయనించాల్సి వస్తుంది. దీనివల్ల ప్రయాణ సమయంతోపాటు ఖర్చులూ పెరుగుతాయి. ఇది అంతిమంగా చమురు ధరల పెరుగుదలకు, ఇంధన మార్కెట్‌లో మరింత అస్థిరతకు దారితీయవచ్చు. అయితే ఈ జలసంధి దిగ్బంధనానికి ప్రయత్నిస్తే అమెరికా గట్టిగా ప్రతిఘటించవచ్చు. మాండెబ్ జలసంధిలో జిబౌటి వైపున అగ్రరాజ్యానికి భారీ సైనిక స్థావరం ఉంది.

## అందుబాటులోకి మరో అంతర్జాతీయ
# విమానాశ్రయం

మొదటిపేజీ తరువాయి..

రావడమే మానేశారు. సమాజ్‌వాదీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఓసారి నోయిడాకు వచ్చేందుకు ప్లాన్ చేసుకున్నాను. అప్పుడు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ఆందోళనకు గురయ్యారు. ఆయన రాకపోగా.. నన్నుకూడా రావొద్దని చెప్పారు. 'మోదీజీ నోయిడా వెళ్లొద్దు. మీరు ఇటీవలే ప్రధాని అయ్యారు' అని చెప్పుకొచ్చారు. నేను వెంటనే 'ఆ ప్రాంత ప్రజల ఆశీర్వాదం కోసం వెళ్తాను. అది సుదీర్ఘకాలం దేశానికి సేవ చేసే అవకాశాన్ని ఇస్తుంది' అని నాడు బదులిచ్చాను. అసలు ఈ నమ్మకానికి 1988 జూన్‌లో పునాది పడింది. అప్పుడు వీర్ బహదూర్ సింగ్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆయన నోయిడా వెళ్లి వచ్చిన కొన్ని రోజులకే సీఎం పదవిని కోల్పోవాల్సి వచ్చింది. ఆ తర్వాత మరికొందరు సీఎంలకు అలాంటి పరిస్థితే ఎదురైంది. 1989లో ఎన్‌డీ తివారీ, 1995లో ములాయంసింగ్ యాదవ్, 1997లో మాయావతి, 1999లో కల్యాణ్ సింగ్ కూడా ఆ నగర పర్యటన తర్వాతే సీఎం కుర్చీకి దూరమయ్యారు. ఈ నోయిడాను తప్పించుకోవడానికి నేతలు చిత్రవిచిత్రమైన కారణాలు వెతుక్కునేవారు. ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన రాజ్‌నాథ్ సింగ్ కూడా నోయిడా భయాన్ని విస్మరించలేకపోయారు. నోయిడా-దిల్లీని అనుసంధానించే డీఎన్‌డీ రైల్వేను నోయిడా నుంచి కాకుండా దిల్లీ వైపు నుంచి ప్రారంభించడం గమనార్హం అన్నారు. ఇక, 2013లో ఆ నగరంలో జరిగిన ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్ సమిట్‌కు నాటి ముఖ్యమంత్రి అఖిలేశ్ యాదవ్ హాజరుకాలేదు. అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆ సమిట్‌కు చీఫ్‌గెస్ట్ అయినా కూడా యాదవ్ రాకపోవడం గమనార్హం. దాద్రి మూకదాడి బాధిత కుటుంబాన్ని నోయిడా వెళ్లి కలవలేక.. లఖ్‌నవూకే రప్పించుకున్నారాయన. అయితే యోగి ఆదిత్యనాథ్ మాత్రం నోయిడా మూఢనమ్మకాన్ని పట్టించుకోలేదు. ఆయన 2017లో తొలిసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత పలుమార్లు ఆ నగరంలో పర్యటించారు. ఆ తర్వాత 2022లో రెండోసారి సీఎంగా గెలిచారు. 2027లో మరో దఫా ఎన్నికలకు వెళ్లనున్నారు. ఇకపోతే పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా ఎదురవుతోన్న సవాళ్లను భారత్ పూర్తి శక్తితో ఎదుర్కొంటోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పశ్చిమాసియాలోని పరిస్థితిని ప్రపంచమంతా గమనిస్తోందని మోదీ అన్నారు. అక్కడ గత నెల రోజులుగా భీకర పోరు కొనసాగుతోందన్నారు. ఈ సంఘర్షణ కారణంగా.. ఆహారం, ఇంధనం, గ్యాస్ సరఫరాపై తీవ్ర ప్రభావం పడిందని ఆందోళన వ్యక్తంచేశారు. అనేక దేశాల్లో నిత్యావసర సరకుల కొరత ఏర్పడిందన్నారు. ప్రతి దేశం ఈ సంక్షోభాన్ని అధిగమించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోందని తెలిపారు. దీనినుంచి దేశాన్ని రక్షించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రజలు, రైతులపై యుద్ధ భారం పడకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. సంక్షోభ సమయంలో కూడా ఎలాంటి అంతరాయం లేకుండా దేశంలో అభివృద్ధి కొనసాగుతోందన్నారు.

## మూసీని అడ్డుకుంటే
# శివతాండవమే

మొదటిపేజీ తరువాయి..

తీర్చిదిద్దుతాం. రాజకీయ కారణాలతో మూసీ పునరుజ్జీవనాన్ని అడ్డుకోవడం ఏ సంస్కృతి అంటూ ప్రశ్నించారు.. హైదరాబాద్ నగరం మత సామరస్యానికి వేదిక. మూసీ పరీవాహకంలో చారిత్రక శివాలయాన్ని పునఃనిర్మించాలని ఈశ్వరుని ఆశీర్వాదంతో పనులు మొదలుపెట్టాం. దీనిపై పెడార్థాలు తీసి విమర్శించే వారిపై ప్రజలే శివతాండవం చేస్తారని హెచ్చరించారు. ఆరు నూరైనా ఈ ప్రాజెక్టు ఆగదు.. ఇది శివదీక్ష. రామప్ప శివుడి సాక్షిగా మూసీ ప్రక్షాళన చేసి ఈ ప్రాంతాన్ని దక్షిణ కాశీగా తీర్చిదిద్దుతాం. ఇది ఓట్ల కోసం.. నోట్ల కోసం చేస్తున్న పని కాదు. ఇది చరిత్రలో దేవుడి ఇచ్చిన గొప్ప అవకాశం.. ప్రజల పట్ల మాకున్న చిత్తశుద్ధి. ప్రజలే మాకు దేవుళ్లు. వారి ఆకాంక్షల మేరకే చేస్తున్నాం. చరిత్రాత్మక మందిరాన్ని నిర్మించుకోవడం ఒక చారిత్రక సందర్భం. ఏదో ఒక అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఈ పని జరుగుతోందని అనుకోవట్లేదని సిఎం అన్నారు. శివుని ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదంటారు. ఇది దైవేచ్ఛతో జరుగుతున్న కార్యక్రమం. 8 ఎకరాల్లో రూ.700కోట్లతో ఆలయాలను అభివృద్ధి చేస్తున్నాం. ఈ ప్రాంతానికి 1400 ఏళ్ల చరిత్ర ఉంది. ఈ చరిత్ర కనుమరుగు కాకుండా భవిష్యత్తు తరాలకు అందించాలన్నదే మా ప్రభుత్వ ఆలోచన. మూసీ నది పునరుజ్జీవనం చేయాలని చాలా మంది ప్రయత్నించారు. కారణాలు ఏవైనా ఆ ప్రయత్నాలు ముందుకు సాగలేదు. ఆ అవకాశం మనకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నా అని వివరించారు.. విమర్శలు వచ్చినా, అడ్డంకులు సృష్టించినా దేవుడే వాటిని తొలగిస్తాడు. తెలంగాణ పౌరులకు నా విజ్ఞప్తి ఒక్కటే. చరిత్రను గమనిస్తే నది పరీవాహకంలోనే నాగరికత అభివృద్ధి చెందింది. సముద్ర పరీవాహకంలో వ్యాపారం, ఆర్థిక అభివృద్ధి జరిగింది.

## తెలంగాణలో క్రీడా స్ఫూర్తికి చర్యలు

మొదటిపేజీ తరువాయి..

ఒకప్పుడు క్రీడల రాజధానిగా ఉండేది. కానీ ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత క్రీడా స్ఫూర్తి కనుమరుగైందన్నారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. 'యువతను డ్రగ్స్‌కు దూరంగా ఉంచేందుకు యత్నిస్తున్నాం. ఫామ్‌హౌస్‌లు, పబ్బులు వంటివాటికి యువత దూరంగా ఉండాలి. బీఆర్ఎస్ ఆలోచనలు ఫామ్‌హౌస్‌లు, పబ్బుల్లో పార్టీలు, విందులే' అని ప్రతిపక్ష పార్టీపై విమర్శలు గుప్పించారు రేవంత్. ఎల్బీ స్టేడియాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయడం సహా రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహిస్తున్నామని ఆయన అన్నారు. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి నింపుతున్నామన్న ఆయన.. వారు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని కోరారు. 'స్పోర్ట్స్, కల్చరల్ మీట్-2026' పేరిట నిర్వహిస్తున్న ఈ పోటీలకు సీఎం రేవంత్‌రెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ ప్రసాద్‌కుమార్, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, సలహాదారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఎమ్మెల్యేలతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ఫుట్‌బాల్ ఆడారు. లెమన్ అండ్ స్పూన్ పోటీలో మంత్రి కొండా సురేఖ మొదటి బహుమతి గెలుచుకోగా.. ఎమ్మెల్యేలు యశస్విని రెడ్డి, రాగమయి రెండు, మూడు స్థానాల్లో నిలిచారు. క్రీడా పోటీల ప్రారంభం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. నిత్యం రాజకీయాల్లో మునిగి తేలుతూ, నిరంతరం సమస్యల పరిష్కారం కోసం విరామం లేకుండా పని చేసేవారికి ఇది అద్భుత అవకాశం అన్నారు.

## మెట్రో విస్తరణకు మార్గం
# సుగమం

మొదటిపేజీ తరువాయి..

మాట్లాడుతూ.. మెట్రో విస్తరణకు కేంద్రం సహకరించాలని కోరారు. విస్తరణ కోసమే మెట్రో స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ మెట్రో రైలును స్వాధీనం చేసుకోవడానికి సంబంధించి దాదాపు అన్ని పక్రియలు పూర్తయ్యాయి. ఈ నెల 31 నుంచి మెట్రో రైలును నడిపించేందుకు సర్కారు సిద్ధమైంది. ఈ నేపథ్యంలోనే మెట్రో రైలు స్వాధీనానికి సంబంధించి తెలంగాణ అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెట్రో స్వాధీన తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. మెట్రో విస్తరణకు కేంద్రం సహకరించాలని కోరారు. విస్తరణ కోసమే మెట్రో స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్‌లో మెట్రో నెట్వర్క్‌ను భారీగా విస్తరించాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మక ప్రణాళికలను సిద్ధం చేసింది. అయితే ప్రస్తుతం ఫేజ్-1 ప్రైవేట్ నిర్వహణలో ఉండటం వల్ల, కొత్తగా చేపట్టబోయే ఫేజ్-2 పనులకు అనేక సాంకేతిక , చట్టపరమైన అడ్డంకులు ఎదురవు తున్నాయి. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం లేవనెత్తిన కొన్ని నిబంధనలను పరిష్కరించాలన్నా, మెట్రో విస్తరణ వేగంగా జరగాలన్నా మొత్తం నెట్వర్క్ ప్రభుత్వ ఆధీనంలో ఉండటం అత్యవసరమని ముఖ్యమంత్రి సభలో వివరించారు. అందుకే ఎల్ అండ్ టీ సంస్థ నుండి మెట్రో ఫేజ్-1ను 'హైదరాబాద్ మెట్రో రైల్వే లిమిటెడ్' ద్వారా స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం గట్టిగా నిర్ణయించుకుందని వివరించారు. ఈ స్వాధీన పక్రియతో పాటు మెట్రోను నగరం నలుమూలలా విస్తరించేందుకు ప్రభుత్వం భారీ ప్రణాళికలను ఆవిష్కరించింది. ఫేజ్-2ఏ కింద సుమారు 76.4 కిలోమీటర్ల మేర కొత్త మార్గాల నిర్మాణం చేపట్టబోతుండగా, ఫేజ్-2బి కింద మరో 86.1 కిలోమీటర్ల విస్తరణ కోసం ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించారు. ఈ విస్తరణ పూర్తయితే హైదరాబాద్ ప్రజా రవాణా వ్యవస్థ అంతర్జాతీయ స్థాయికి చేరుకుంటుందని ప్రభుత్వం ధీమా వ్యక్తం చేస్తోంది. నగరంలో వేగంగా పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా మెట్రో సేవలను మెరుగుపరచడమే ఈ నిర్ణయం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం. ప్రభుత్వం నేరుగా నిర్వహణ బాధ్యతలు చేపట్టడం వల్ల భవిష్యత్తులో టిక్కెట్ ధరల నియంత్రణ, మెరుగైన సౌకర్యాలు , కొత్త మార్గాల అనుసంధానం మరింత సులభతరం కానుంది. కేంద్ర ప్రభుత్వం నుంచి ఫేజ్-2 విస్తరణకు త్వరితగతిన ఆమోదం పొందేందుకు కూడా ఈ నిర్ణయం ఎంతగానో దోహదపడుతుందని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. మొత్తానికి, మెట్రో రైలుపై ప్రభుత్వ పెత్తనం పెరగడం వల్ల సామాన్య ప్రయాణికులకు మెరుగైన సేవలు అందుతాయని, నగరం ప్రపంచ పటంలో ఒక అత్యాధునిక రవాణా వ్యవస్థ కలిగిన మెట్రోపాలిటన్‌గా నిలుస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అయితే అసెంబ్లీలో తీర్మానాలను ఏకపక్షంగా ఆమోదించడం సరికాదని ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. మెట్రో తీర్మానంపై సభలో చర్చించలేదని అన్నారు. మెట్రో తీర్మాన ఆమోదం ఏకగ్రీవం కాదు.. ఏకపక్షం అంటూ మండిపడ్డారు. నష్టాలతో సతమతమవుతున్నామని, మెట్రో రైలు నిర్వహణ నుంచి తప్పుకొంటామని నాలుగైదేళ్లుగా ఎల్‌అండ్‌టీ సంస్థ చెబుతోంది. ఇదే విషయాన్ని గత సెప్టెంబరులో రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకెళ్లింది. సుదీర్ఘ చర్చల తర్వాత ఎల్‌అండ్‌టీ వివిధ బ్యాంకుల నుంచి తీసుకున్న రూ.13 వేల కోట్ల రుణంతో పాటు సంస్థ ఈక్విటీ వాటా రూ.2 వేల కోట్లను చెల్లించేందుకు ప్రభుత్వం అంగీకరించింది. ఎల్‌అండ్‌టీ నుంచి మెట్రో రైలును టేకోవర్ చేసిన తర్వాత ఎలాంటి మార్పులు లేకుండానే ప్రభుత్వం కార్యకలాపాలను నిర్వహించనుంది. మెట్రో తీర్మానంపై సభలో చర్చించలేదని హరీష్ రావు అన్నారు. మెట్రో తీర్మాన ఆమోదం ఏకగ్రీవం కాదు.. ఏకపక్షం అంటూ మండిపడ్డారు. మైనింగ్, ఇసుక తవ్వకాలపై సీబీసీఐడీ విచారణకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈ మేరకు శాసనసభలో ప్రకటించారు. సిరిసిల్ల, నేరెళ్ల ఇసుక మాఫియాపై విచారణ జరిపిస్తాం. సంతోష్‌రావు, ఆయన తండ్రి రవీందర్‌రావుపై విచారణకు ప్రభుత్వం సిద్ధం అని తెలిపారు. గంగుల కమలాకర్ అక్రమ గ్రానైట్ మైనింగ్, వద్దిరాజు రవిచంద్ర కంపెనీ అక్రమ మైనింగ్‌పై విచారణకు సిద్ధం అని ప్రకటించారు. రాఘవ కన్‌స్ట్రక్షన్‌తోపాటు అన్నింటిపై సీబీసీఐడీ విచారణకు ఆదేశిస్తున్నాం అని తెలిపారు. విచారణలో నిజాలు నిగ్గు తేల్చి శాసనసభలో నివేదిక పెడతాం. ఇసుక మాఫియా, అక్రమాలకు పాల్పడింది బీఆర్ఎస్ నేతలు, వారి బంధువులే. వద్దిరాజు రవిచంద్ర వంటివారిని బెదిరించి దారిలోకి తెచ్చుకున్నారు. స్వయంగా హరీశ్‌రావు తమ్ముడు మహేశ్వర్‌రావు ఇసుక మాఫియా నడిపారు. అతడి అక్రమాల వల్లే కేటీఆర్ మైనింగ్ శాఖను తీసుకున్నారని రేవంత్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర ఖజానాకు గండి కొడుతూ సాగే అక్రమ మైనింగ్ వ్యవహారాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో అత్యంత కఠినమైన వైఖరిని ప్రదర్శించారు.

## బెంగాల్లో గెలిచాక ఢిల్లీలో పాగా వేస్తాం

మొదటిపేజీ తరువాయి..

రామనవమి శోభాయాత్ర జరుగుతున్న సమయంలో ఘర్షణలు చోటుచేసుకోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్తంచేశారు. పశ్చిమబెంగాల్‌ను ధ్వంసం చేయాలని చూస్తే బీజేపీ దేశంలో అధికారం కోల్పోవడం ఖాయమని అన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం ఢిల్లీని స్వాధీనం చేసుకోవడానికి అన్ని రాజకీయ పార్టీలతో కలిసి ముందుకు వెళ్తానని చెప్పారు. పశ్చిమ బెంగాల్‌లోని రాణిగంజ్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే ఇళ్ల పైకి బుల్డోజర్లను ప్రయోగించి ప్రజలందరినీ బయటకు గెంటేస్తారని మమత ఓటర్లను హెచ్చరించారు. తమ గెలుపు కోసం దర్యాప్తు సంస్థలను ఉపయోగించుకుంటూ బీజేపీ నేతలు అన్ని హద్దులను దాటుతున్నారని మండిపడ్డారు. ఆ పార్టీ ఆదేశాల మేరకే ఎన్నికల సంఘం రాష్ట్రంలో ఎలక్షన్స్‌కు ముందు హడావిడిగా 'సర్' పక్రియ చేపట్టిందని ఆరోపించారు. ఓటరు జాబితా నుంచి బెంగాలీ ఓటర్లను తొలగించడానికి ఎన్నికల కమిషన్‌ను బీజేపీ పావులా వాడుకుంటోందని అన్నారు. రాష్ట్రంలో బీజేపీ ఉనికి లేకుండా చేయడం, ఆ పార్టీ నుంచి దేశాన్ని రక్షించడమే తృణమూల్ కాంగ్రెస్ ప్రధాన లక్ష్యమన్నారు. రాణిగంజ్‌లోని పర్వత ప్రాంతాల్లో తరచూ కొండచరియలు విరిగిపడుతుండడం వల్ల అక్కడి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని మమత ఆవేదన వ్యక్తంచేశారు. ఇటువంటి ప్రమాదకర ప్రాంతాలను విడిచిపెట్టి.. సురక్షిత ప్రాంతాలకు వెళ్లే వారికి తమ ప్రభుత్వం గృహవసతితోపాటు రూ.10 లక్షల ఆర్థికసాయం అందిస్తుందని హామీ ఇచ్చారు. బెంగాల్‌లో గెలువగానే దేశంలోని ఇతర రాజకీయ పార్టీలతో కలిసి కేంద్రంలో బీజేపీని గద్దె దించుతానని హెచ్చరిక చేశారు.

## చలో హైదరాబాద్‌కు ఆశాల పిలుపు

మొదటిపేజీ తరువాయి..

ఇందిరాపార్క్ వరకు శాంతియుత ర్యాలీ నిర్వహించేందుకు బీఆర్‌టీయూ నేతలు, ఆశావర్కర్లు ముందస్తుగా అనుమతులు తీసుకున్నారు. కానీ ర్యాలీకి పర్మిషన్ ఇచ్చినట్లే ఇచ్చి బీఆర్‌టీయూ ఆశావర్కర్లను అక్రమంగా అరెస్టు చేసారు. బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు యాదవ్; కార్యదర్శి మారయ్యను అర్ధరాత్రి పోలీసులు అరెస్టు చేశారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఆశావర్కర్లు ఎక్కడికక్కడ అరెస్టు చేసారు. పోలీసుల తీరుపై ఆశావర్కర్లు, బీఆర్‌టీయూ నేతలు మండిపడుతున్నారు. ధర్నాకు అనుమతులు ఇచ్చిన తర్వాత ఎందుకు అరెస్టు చేస్తున్నారని పోలీసులను నిలదీస్తున్నారు. ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు దక్కుతున్న గౌరవమిదేనా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేసి తీరుతామని స్పష్టం చేశారు.

## చిన్నారులకు పౌష్టికాహారం తొలిముద్ద

మొదటిపేజీ తరువాయి..

ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిన్నారులకు బ్రేక్‌ఫాస్ట్ పథకం కింద 'తొలిముద్ద' కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. రెడీ టూ కుక్ ఫుడ్ ఉప్మా, కిచిడీ మిక్స్ ను బ్రేక్ ఫాస్ట్‌గా అందించనుంది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్ అమలు చేయడం వెనుక సహేతుక కారణం ఉందన్నారు. బిడ్డ కడుపులో ఉన్నప్పటి నుంచే తల్లికి పౌష్టికాహారం అందిస్తున్నాం. పిల్లలకు పౌష్టికాహారం అందితేనే మానసిక ఎదుగుదల ఉంటుందన్నారు. అంగన్వాడీ సిబ్బందిని ప్రభుత్వం కుటుంబసభ్యుల్లా భావిస్తోంది. వారి సమస్యలపై ఎప్పటికప్పుడు చర్చిస్తున్నాం. అంగన్వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో ఉండటానికి వీల్లేదు. సొంత భవనాలు నిర్మించే చర్యలు చేపట్టాం. సమతులాహారం లేకపోవడం వల్లే ఎక్కువ సమస్యలు వస్తున్నాయని సీఎం అన్నారు. గతంలో దేశంలో నిరక్షరాస్యతను తగ్గించేందుకు, వ్యవసాయ అభివృద్ధికి తొలి ప్రధాని నెహ్రూ ఎడ్యుకేషన్, ఇరిగేషన్‌కు ప్రాధాన్యత ఇచ్చారన్నారు. దేశంలో ప్రస్తుతం ఆహార భద్రతఉంది.. కానీ పౌష్టికాహారం అందడం లేదు. అందుకే ప్రభుత్వం బిడ్డ కడుపులో ఉన్నప్పటి నుంచే తల్లికి పౌష్టిక ఆహారం అందిస్తోంది. అందుకే తాజాగా బ్రేక్ ఫాస్ట్ స్కీంను కూడా ప్రారభించాము. ప్రభుత్వం ఎంత మంచి ప్రణాళికలు చేసినా.. అమలు చేయాల్సింది అంగన్వాడీ టీచర్లు మాత్రమే. అందుకే ఈ ప్రభుత్వం మీపై గురుతర బాధ్యత పెట్టిందని రేవంత్ రెడ్డి అన్నారు. సందర్భంగా అంగన్‌వాడీ సిబ్బందికి మొబైల్ ఫోన్లు సీఎం రేవంత్ రెడ్డి పంపిణీ చేశారు. అంగన్వాడీ భవనాలు నిర్మించేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఏ మాత్రం ఆర్థిక వెసులుబాటు కలిగినా ముందుగా మీ సమస్యలనే పరిష్కరిస్తామని అంగన్వాడీలకు హామీ ఇచ్చారు.

# కంచె చేను మేసినట్లుగా ఉంది

మొదటిపేజీ తరువాయి..

ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'కంచె చేను మేసినట్లు... రక్షకుడే భక్షకుడిలా మారినట్లు అక్రమ మైనింగ్ జరుగుతోంది' అని విమర్శించారు. నగరం నడిబొడ్డున అక్రమ మైనింగ్ జరుగుతోందని.. రాఘవ కన్ష్ట్రక్షన్స్ నడుపుతున్న క్రషర్లకు ఎలాంటి అనుమతులు లేవని ఆయన ఆరోపించారు. క్రషర్ నడపాలంటే 8 రకాల అనుమతులు కావాలని.. కానీ నిబంధనలు పాటించకుండా నడుపుతున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయానికి కోట్ల రూపాయలు గండిపడుతుంటే ప్రభుత్వం ఏం చేస్తోందని ఆయన ప్రశ్నించారు. మైనింగ్ శాఖ ఇప్పటికే షోకాజ్ నోటీసులు, డిమాండ్ నోటీసులు ఇచ్చినా చర్యలు జరగడం లేదని తెలిపారు. అనుమతులు లేని క్రషర్‌ను మూసివేయాలని పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు మైనింగ్ శాఖ లేఖ రాసినా ఎలాంటి చర్యలు లేవని వ్యాఖ్యలు చేశారు. ఒక క్రషర్ కంపెనీ వల్ల కాలుష్యం పెరుగుతోందని ట్వీట్ పెట్టానని.. ఈ ట్వీట్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ తీవ్రంగా స్పందించారని సభలో హరీశ్ తెలిపారు. 'విచారణ జరిపిస్తారని అన్నారు మంచిదే. పొంగులేటి మంత్రిగా ఉన్నప్పుడు విచారణ జరపడం పద్ధతి కాదు. మంత్రి పదవికి పొంగులేటి రాజీనామా చేసిన తర్వాత విచారణ జరిపించాలి' అని హరీష్ రావు డిమాండ్ చేశారు. 'నాకు పొంగులేటి మంచి మిత్రుడు. ఆయన, నేను కలిసి పనిచేశాం. నాకు వ్యక్తిగత ఉద్దేశాలు లేవు. గతంలో మేం తప్పులు చేశాం కాబట్టి మీరు తప్పులు చేస్తామనడం మంచిది కాదు. ఓబుళాపురం మైన్స్‌పై కూడా సభలో చర్చ జరిగింది. ఓబుళాపురం మైన్స్ విషయంలో హౌస్ కమిటీ వేశారు. ఆరోపణలు చేసిన నాగం జనార్ధన్ రెడ్డిని హౌస్ కమిటీకి హెడ్‌గా పెట్టారు. తప్పు చేయకపోతే హౌస్ కమిటీ వేయండి. సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించండి' అంటూ హరీశ్ రావు పట్టుబట్టారు.

## గాలికుంటు నివారణతోనే పశువులకు రక్షణ

**- డాక్టర్ రాథోడ్ జీవన్**



**నేరడిగొండ మార్చి 28 (ప్రజా జ్యోతి) :** గ్రామంలోని పశువుల ఆరోగ్యాన్ని సంరక్షించడమే లక్ష్యంగా శనివారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గాలికుంటు వ్యాధి (ఎఫ్ఎం డి) నివారణ టీకా కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ అల్లూరి నీరజ శివారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, పశువులకు టీకాలు వేసే ప్రక్రియను స్వయంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పాడి రైతులు తమ పశువుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ టీకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పశువులు ఆరోగ్యంగా ఉంటేనే రైతు ఆర్థికంగా నిలదొక్కుకోగలరని ఆమె పేర్కొన్నారు. అనంతరం పశువైద్యులు డాక్టర్ రాథోడ్ జీవన్ మాట్లాడుతూ, గాలికుంటు వ్యాధి లక్షణాలు మరియు దాని నివారణ మార్గాలపై రైతులకు వివరించారు. వర్షాకాలం, శీతాకాలం సమయాల్లో పశువులకు ఈ వ్యాధి సోకే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని, టీకాలు వేయించడం వల్ల వ్యాధి సోకకుండా కాపాడుకోవచ్చని తెలిపారు. ఇందులో పశు వైద్య సిబ్బంది వెంకన్న, కూన సురేష్ ఉన్నారు.

## జాతీయ వేదికపై మరోసారి విరాజిల్లిన నిర్మల్ జిల్లా ఖ్యాతి

- జిల్లాకు ప్రతిష్టాత్మక స్కాచ్ అవార్డులు
- ఢిల్లీ వేదికగా స్వీకరించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్,
- డి ఆర్ డి ఓ విజయలక్ష్మి వైద్యాధికారి రాజేందర్‌లు






**ఖానాపూర్ మార్చ్ 28 (ప్రజాజ్యోతి) :** జాతీయ వేదికపై మరోసారి నిర్మల్ జిల్లా ఖ్యాతి ప్రజరిల్లింది. జిల్లాకు రెండు ప్రతిష్టాత్మక స్కాచ్ అవార్డులు దక్కాయి. వివిధ జిల్లా శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన వినూత్న కార్యక్రమాలకు గాను స్కాచ్ అవార్డ్ లు నిర్మల్ జిల్లా సొంతం చేసుకుంది. ఢిల్లీ వేదికగా జరిగిన ఈ అవార్డులను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, సంబంధిత శాఖలతో కలిసి స్వీకరించారు. ఇందులో డియర్ డివో అధికారిని విజయలక్ష్మి జిల్లా వైద్యాధికారి రాజేందర్ లు ఉన్నారు. నిర్మల్ జిల్లాకే తలమాణికమైన కొయ్య బొమ్మల పరిరక్షణ, చారిత్రాత్మక వారసత్వాన్ని భావితరాలకు అందించాలనే సంకల్పంతో.. కొయ్య బొమ్మల తయారీకి ఉపయోగించే పొనికి కర్రల పెంపకం కోసం ఏర్పాటు చేసిన పొనికి వనానికి గాను లభించిన జాతీయస్థాయి స్కాచ్ అవార్డును జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి విజయలక్ష్మితో కలిసి స్వీకరించారు. జిల్లాలో అమ్మరక్షిత అనే వినూత్న కార్యక్రమం ద్వారా మాతృత్వ మరణాలు తగ్గించినందుకు లభించిన మరో స్కాచ్ అవార్డును వైద్యరోగ్య శాఖ అధికారి రాజేందర్ తో కలిసి కలెక్టర్ స్వీకరించారు. అవార్డు స్వీకరణ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, మరోసారి జిల్లాకు జాతీయ వేదికలో అవార్డు రావడం ఎంతో గొప్ప విషయమని పేర్కొన్నారు. అధికారుల ఉత్తమ పనితీరుతో ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేసి, అవార్డు సాధనలో కృషి చేసిన అధికారులు అందరికీ ఈ సందర్భంగా కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉప సర్పంచ్, వార్డు సభ్యుల ముగిసిన శిక్షణ తరగతులు

**సర్టిఫికెట్లు అందజేత ఎంపీ ఓ రత్నాకర్ రావు**



**ఖానాపూర్ మార్చ్ 28 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ మండలంలోని గ్రామ పంచాయతీలకు చెందిన ఉపసర్పంచ్ వార్డు సభ్యుల రెండవ దఫా శిక్షణ తరగతులు పూర్తయ్యాయని మండల ప్రజా పరిషత్ అధికారి చిక్యాల రత్నాకర్ రావు అన్నారు 12 గ్రామ పంచాయతీలకు చెందిన 94 మంది సభ్యులకు పూర్తయిన సర్టిఫికెట్లను శనివారం కార్యాలయంలో అందజేయడం జరిగిందని అన్నారు గ్రామాల్లో ప్రజా అవసరాలని ప్రతినిధులుగా పూర్తి చేయాల్సిన బాధ్యత పంచాయతీ వార్డు సభ్యులు ఉపసర్పంచ్ లపై ఉందని తెలిపారు గత వారం శిక్షణ తరగతుల్లో బోధించిన అంశాలను దృష్టిలో ఉంచుకొని పంచాయతీల అభివృద్ధికి ప్రజల అవసరాలకు సహకరించాలని రత్నాకర్ రావు కోరారు.



## పన్నులు సకాలంలో చెల్లించి పట్టణాభివృద్ధికి తోడ్పడాలి : చైర్‌పర్సన్ ఆకాష్





- ఆసిఫాబాద్‌లో పారిశుధ్య డ్రైవ్... ప్రజలకు మున్సిపల్ సూచనలు
- పన్నుల వసూళ్లకు ప్రత్యేక డ్రైవ్... బకాయిలు వెంటనే చెల్లించాలి
- పట్టణ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత: మున్సిపల్ అధికారులు
- చెత్త వేరు చేయాలి... హోమ్ కంపోస్టింగ్‌కు ప్రోత్సాహం

**ఆసిఫాబాద్ టౌన్ మార్చి 28 ప్రజా జ్యోతి :** పట్టణ ప్రజలు ఇంటి పన్ను, నీటి పన్ను, ట్రేడ్ లైసెన్స్ ఫీజులను సకాలంలో చెల్లించి పట్టణాభివృద్ధిలో భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకాష్ కోరారు. శనివారం ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ ఎండీ అహ్మద్, కమిషనర్ గజానంద్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. ప్రతి ఇంటి నుంచి వచ్చే చెత్తను తడి, పొడి, హానికర వ్యర్థాలుగా వేరు చేయాలని సూచించారు. హోమ్ కంపోస్టింగ్ విధానాన్ని అలవర్చుకోవడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని పిలుపునిచ్చారు. వైస్ చైర్‌పర్సన్ ఎండీ అహ్మద్ మాట్లాడుతూ దోమల నివారణ కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తూ మందు స్ప్రే చేస్తున్నామని తెలిపారు. ప్రజలు తమ పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ గజానంద్ మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వార్డుల్లో పన్నుల వసూళ్ల కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని, బకాయిలు ఉన్నవారు వెంటనే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 16వ వార్డు కౌన్సిలర్ దూడల లక్ష్మి, బీఆర్ఎస్ నాయకుడు దూడల అశోక్, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## మితిమీరిన వేగంతోనే రోడ్డు ప్రమాదాలు







- మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్
- ప్రతి డ్రైవర్ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి...
  బాధ్యతాయుతంగా వాహనాలు నడిపినప్పుడే ప్రమాదాల నివారణ
- మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు సూచన

**మంచిర్యాల, 28, మార్చి (ప్రజా జ్యోతి) :** మితిమీరిన వేగం రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణమవుతోందని, ప్రతి డ్రైవర్ ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ బాధ్యతాయుతంగా వాహనాలు నడిపినప్పుడే ప్రమాదాలను నివారించవచ్చని మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్ తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని ఆయన సూచించారు. మంచిర్యాల జిల్లా నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం 'అరైవ్ అలైవ్' రోడ్డుభద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నస్పూర్ పట్టణంలోని ఎంఎం గార్డెన్‌లో మంచిర్యాల రూరల్ సీఐ గోపతి రవీందర్ ఆధ్వర్యంలో 'అరైవ్ అలైవ్' ఫేజ్–03 కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి డీసీపీ ఎగ్గడి భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో లారీ డ్రైవర్లు, సింగరేణి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు, రేడియంట్ స్కూల్ మరియు మార్టిన్ గ్రామర్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. దూర ప్రయాణాల సమయంలో అలసటతో డ్రైవింగ్ చేయకుండా, నిద్ర సమస్య ఉంటే తప్పనిసరిగా విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. వేగ పరిమితు లను పాటించడం, సీటుబెల్ట్ ధరించడం, డ్రైవింగ్ చేస్తూ మొబైల్ ఫోన్ వినియోగాన్ని నివారించడం, మద్యం సేవించి వాహనం నడప కూడదని ఆయన స్పష్టం చేశారు. గత సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా సుమారు 20 వేల మంది రోడ్డు ప్రమాదాల్లో మరణించగా, వేలాది మంది వికలాంగులుగా మారినట్లు తెలిపారు. మంచిర్యాల జిల్లాలోనే గత సంవత్సరం 152 మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారని, ఇందులో 18 నుండి 40 సంవత్సరాల మధ్య వయస్సు గల వారే అధికంగా ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మరణానికి కారణమవడం హత్యతో సమానమని పేర్కొన్నారు. ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన వారిని 'గోల్డెన్ అవర్'లో ఆసుపత్రికి చేర్చి ప్రాణాలను కాపాడిన వారికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'రాహవీర్' పథకం ద్వారా 25 వేల నగదు ప్రోత్సాహకం అందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సురక్ష కంటి వైద్యశాల ఆధ్వర్యంలో డాక్టర్ అభిషేక్ డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో రూరల్ సీఐ గోపతి రవీందర్, సీసీసీ నస్పూర్ ఎస్సై మేకల ప్రశాంత్, నస్పూర్ లారీ అసోసియేషన్ అధ్యక్షుడు సదానందం, మంచిర్యాల లారీ అసోసియేషన్ అధ్యక్షుడు హుస్సేన్, డ్రైవర్లు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్పీ వినుత్న ఆలోచనకు అంకితమైన "పోలీస్ అక్క"కు జాతీయ స్థాయి లో గుర్తింపు

- ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డుకు ఎంపికైన నిర్మల్ "పోలీస్ అక్క" - ఢిల్లీలో అవార్డు అందుకున్న జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల (పోలీస్ అక్క)
- మరింత బాధ్యతను పెంచిందన్నా - జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, వెల్లడి





**ఖానాపూర్ మార్చ్ (28 ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల బాధ్యతలు స్వీకరించిన రోజు నుంచి నేటి వరకు వినూత్న ఆలోచనలతో చేపట్టిన అనేక కార్యక్రమాలు నుంచి వెలువడిన పూర్తిస్థాయి విద్యార్థిని లకు,మహిళలకు బాధ్యతని భద్రతలని మనోధైర్యాన్ని చేకూర్చి ఢిల్లీ కండంతరాల్లో జాతీయ స్థాయికి ఎదిగిన " పోలీసు అక్క " కు అవార్డు లభించడం నిర్మల్ జిల్లా ఖ్యాతి దశ దిశల పెంపొందింది. జాతీయ స్థాయిలో గుర్తింపు పొంది సాహస అధికారిగా ప్రతిష్టాత్మక స్కాచ్ అవార్డును ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఢిల్లీలో శనివారం అందుకున్నారు. "పోలీస్ అక్క"లి కార్యక్రమం మహిళా పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో నడిచే కమ్యూనిటీ పోలీసింగ్. ఈ కార్యక్రమంతో బాలికలకు "గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్" పై అవగాహన కల్పించడమే కాకుండా, భావోద్వేగ, మానసిక, శారీరక భద్రతపై కూడా శిక్షణ అందిస్తున్నారు. మహిళా పోలీస్ సిబ్బంది గ్రామాల్లో పెట్రోల్లింగ్ చేస్తూ , "డయల్–100" కాల్స్ తో అత్యవసర సేవలతో ప్రజలకు సత్వర రక్షణ సహాయం అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే మహిళా పోలీస్ అధికారులు "పోలీస్ అక్క"లుగా మారి, అక్కలా మహిళలకు, బాలికలకు నమ్మకమైన భరోసా ఇస్తున్నారు. ప్రతి నెల కస్తూరి బాలికల ఆశ్రమ ( కేజీబీవీ )పాఠశాలలో పోలీస్ అక్కలు ఒక రోజు రాత్రి బస చేస్తూ, విద్యార్థుల సమస్యలను ప్రత్యక్షంగా విని చూసి వారికి కావలసిన కౌన్సిలింగ్ చేయడం, భద్రతపై అవగాహన కల్పించడం, సమస్యల పరిష్కారం చేయడం వంటి సేవలను అందిస్తున్నారు. అలాగే నేటి సమాజంలో మహిళలు వేధింపులు, గృహహింస , స్టాకింగ్ వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. భద్రతా చట్టాలపై అవగాహన తక్కువగా ఉండటం, పోలీసులను సంప్రదించడంలో సంకోచం ఉండటం కూడా ఒక ప్రధాన సమస్యగా మారింది దీనికి పోలీసులు అంటే భయం లేకుండా ఆత్మవిశ్వాసంతో మనకు అక్క కొరకు వచ్చే కుటుంబ సభ్యులుగా మహిళలకు అర్థమయ్యే విధంగా చెప్పి అక్కున చేర్చుకున్న ఎస్పీ జానకి షర్మిల చర్యలు స్లాగనీయం "పోలీస్ అక్క"లి కార్యక్రమం వల్ల సుమారు 7వెల మంది విద్యార్థినులకు, మహిళలు నేరుగా ప్రయోజనం పొందేల విద్యార్థినులకు, మహిళలు తమ సమస్యలను నేరుగా చెప్పుకోవడం వల్ల , సమయానుకూల చర్యలు తీసుకునే అవకాశం పెరిగి విద్యార్థుల్లో మహిళల్లో ఆత్మవిశ్వాసం పెరిగిందని పోలీస్ అక్క కార్యక్రమం వలననేఅని చెప్పక తప్పదు పోకసో చట్టం, సైబర్ భద్రత, బాల్య వివాహాల నివారణపై విద్యార్థినులకు మహిళలకు అవగాహన పెరిగింది. మహిళా పోలీసులు తమ తమ పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ నిర్వహిస్తూ, వచ్చిన డయల్ 100 కాల్స్ కు తక్షణ స్పందన అందించి బాధితుల సమస్యలను వేగంగా పరిష్కరిస్తున్నారు. దీనికి తోడు నీడల ధైర్యంగా మహిళా పోలీసులకు అండగా నిలిచి విజయవంతమయ్యేలా చేసిన ఘనత ఎస్పీ జానకి షర్మిల కే దక్కింది. చిన్న ఆలోచన నుంచి జాతీయ స్థాయిలో గుర్తింపులి. తెలంగాణరాష్ట్రంలోనే తొలిసారిగా నిర్మల్ జిల్లాలో ప్రారంభం అయినా పోలీస్ అక్క కార్యక్రమం జాతీయ స్థాయిలో విశిష్ట గుర్తింపును సాధించి ప్రతిష్ఠాత్మక స్కాచ్(రాఖూజు) జాతీయ స్థాయిలో అవార్డు పొందిన సందర్భంగా జిల్లా ఎస్పీ సంతోషం వ్యక్తం చేసింది.

**జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, సందేశం :** "పోలీస్ అక్క ద్వారా ఢిల్లీలో అవార్డు పొందిన ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల స్పందిస్తూ కార్యక్రమంలో భాగస్వాములైన ప్రతి మహిళా పోలీస్ సిబ్బందికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు ఒక చిన్న ఆలోచనగా ప్రారంభమైన ఈ ప్రయాణం, నేడు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం మనందరికీ గర్వకారణం అన్నారు. మనం కేవలం చట్టాన్ని అమలు చేసే అధికారులు మాత్రమే కాకుండా సమాజానికి మార్గదర్శకులుగా సాటి మహిళా గా, మహిళలతో పాటు ముఖ్యంగా బాలికల భద్రత విషయంలో ఈ స్కోచ్ అవార్డు నిర్మల్ పోలీస్ డిపార్ట్మెంట్ కు వచ్చిన గౌరవం మాత్రమే కాదని మనపై మరింత బాధ్యతను పెంచిందని ఇకముందు మరిన్ని మెరుగైన సేవలు అందించాల్సిన బాధ్యతను ఈ అవార్డు గుర్తు చేస్తుందని అన్నారు. ఈ గుర్తింపు నిర్మల్ జిల్లాకే కాదని తెలంగాణ రాష్ట్రానికి, దేశానికే గర్వకారణం. మన సేవలు ఇలాగే ప్రజలకు ఉపయోగపడేలా కొన సాగించి ప్రతి విద్యార్థిని భద్రంగా, ధైర్యంగా, సంతోషంగా ఎదిగితేనే అది మన విజయానికి విశ్వాసమైన విధి నిర్వహణలకు నిజమైన అర్థం." అని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల (పోలీస్ అక్క) "ప్రజా జ్యోతితో" ప్రజలకుసందేశమిచ్చారు.

## మెడికల్ బోర్డు వెంటనే నిర్వహించాలి



**రామకృష్ణాపూర్, మార్చి 28 (ప్రజా జ్యోతి) :** సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి మెడికల్ బోర్డులను నిరంతరం నిర్వహించాలని టీబీజీకేఎస్ యూనియన్ డిమాండ్ చేసింది. శనివారం రామకృష్ణాపూర్ సివిల్ డిపార్ట్మెంట్‌లో యూనియన్ నాయకులు నిరసన వ్యక్తం చేసి అధికారులకు వినతి పత్రం సమర్పించారు. మెడికల్ అన్‌ఫిట్ అయిన కార్మికుల వారసులకు అర్హత మేరకు వెంటనే ఉద్యోగ నియామకాలు ఇవ్వాలని, గత సంవత్సరం నుంచి మెడికల్ బోర్డు కోసం ఎదురుచూస్తున్న కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. జూలై, నవంబర్ నెలల్లో అర్హత ఉన్నా అన్‌ఫిట్ చేయని కార్మికులకు మళ్లీ మెడికల్ బోర్డు నిర్వహించాలని డిమాండ్ చేశారు. విజిలెన్స్, మారుపేర్ల సమస్యలను పరిష్కరించాలని, మెడికల్ బోర్డు రద్దు చేసే చర్యలను యాజమాన్యం విరమించుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సీనియర్ నాయకులు కాసార్ల శంకర్, కన్నం రవి, నీలవేణి శంకరయ్య, రాజేంద్ర ప్రసాద్, కత్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్తుల ఉత్సాహం

**సీసీ రోడ్ ప్రారంభోత్సవం**



**ఆసిఫాబాద్ టౌన్ మార్చి 28 ప్రజాజ్యోతి :** గ్రామీణాభివృద్ధికి మరో ముందడుగుగా లక్ష్మంపూర్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద రూ.3 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం ప్రారంభించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొని పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గురునూలే నారాయణ మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. జిల్లా కార్యదర్శి నాగభూషణం మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా ఉపాధి కల్పనతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. మండల వైస్ ప్రెసిడెంట్ సిల్వర్ కార్ పెంటు, మాజీ సింగిల్ విండో చైర్మన్ మండోకర్ దాదాజీ కార్యక్రమంలో పాల్గొన్నారు. సర్పంచ్ కుమ్మరి చిన్ను గ్రామాభివృద్ధికి మరిన్ని పనులు చేపడతామని తెలిపారు. ఉప సర్పంచ్ టక్రే శ్రీనివాస్, ఎఫ్.ఏ సోమ, సెండే తుకారం బాబూరావు, గ్రామ పటేలు దేవాజీ తదితరులు హాజరయ్యారు. సీసీ రహదారి నిర్మాణంతో గ్రామంలో రాకపోకలు సులభతరం అవుతాయని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు. అధికారులు పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని సూచించారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో గోధుమ పంట దగ్ధం

**- ఘటనా స్థలాన్ని పరిశీలించిన రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు**



**నేరడిగొండ మార్చి 28 (ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని తేజాపూర్ గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఓ రైతుకు తీరని నష్టం వాటిల్లింది. శుక్రవారం గ్రామానికి చెందిన రైతు తీగల రమణకు చెందిన వ్యవసాయ భూమిలో ఒక్కసారిగా విద్యుత్ తీగలు ఒకదానికొకటి తగిలి షార్ట్ సర్క్యూట్ కావడంతో మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో కోతకు సిద్ధంగా ఉన్న గోధుమ పంట పూర్తిగా కాలి బూడిదయ్యింది. చేతికి వస్తుందనుకున్న పంట కళ్లముందే అగ్నికి ఆహుతి కావడంతో బాధితుడు కన్నీరుమున్నీరవుతున్నాడు. విషయం తెలుసుకున్న రెవెన్యూ మరియు వ్యవసాయ శాఖ అధికారులు శనివారం ఉదయం ప్రమాద స్థలాన్ని సందర్శించారు. ఆర్.ఐ. నాగారావు, జి.పి.ఓ. వినోద్ కుమార్, ఏ.ఈ.ఓ. శ్యాంసుందర్ పంట నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలు సేకరించారు. ఎంత మేర నష్టం వాటిల్లిందనే అంశంపై నివేదిక రూపొందించారు. తేజాపూర్ గ్రామ సర్పంచ్ సింగరి వసుంధర నవీన్ మాట్లాడుతూ.. అగ్ని ప్రమాదంలో పంట కోల్పోయిన రైతు రమణను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. బాధిత రైతుకు నష్టపరిహారం అందేలా అధికారులతో మాట్లాడి కృషి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఇందులో గ్రామస్తులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులను తెలంగాణ స్వతంత్ర సమరయోధులుగా గుర్తించాలి

**ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలి ఉద్యమకారుల డిమాండ్**

**మంచిర్యాల, 28, మార్చి (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల జిల్లా కేంద్రంలో శనివారం తెలంగాణ ఉద్యమకారుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తొలి దశ, మలి దశ తెలంగాణ ఉద్యమాల్లో పాల్గొన్న వారిని తెలంగాణ స్వతంత్ర సమరయోధులుగా గుర్తించి, వారికి ప్రతినెల 50 వేల పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలు ముగియకముందే ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా ఉద్యమకారులకు 250 గజాల ఇళ్ల స్థలాలు కేటాయించడం, ఉచిత కార్పొరేట్ వైద్య సేవల కోసం హెల్త్ కార్డులు జారీ చేయడం, ప్రత్యేక గుర్తింపు కార్డులు అందించడం వంటి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఉద్యమ కాలంలో అమరులైన వారి కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని, అలాగే సీమాంధ్ర పాలనలో కేసులు ఎదుర్కొని జైళ్ల పాలై ఆర్థిక, శారీరకంగా నష్ట పోయిన ఉద్యమకారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లు అమలు కాకపోతే ఉద్యమకారుల ఆధ్వర్యంలో మరొక ఉద్యమాన్ని చేపట్టక తప్పదని హెచ్చరించారు. సమావేశం సందర్భంగా "జై తెలంగాణ", "తెలంగాణ అమరవీరులకు జోహార్లు", "ఉద్యమకారుల ఐక్యత వర్ధిల్లాలి" వంటి నినాదాలతో ప్రాంగణం మార్మోగింది. ఈ సమావేశంలో అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, ఉపాధ్యక్షుడు మురహరి, కార్యదర్శి గంగన్న, నాయకులు కస్తూరి సూర్యం, ఆర్. మోహన్ లాల్, రమేష్, ఎన్. అంజయ్య, పులి కృష్ణ, ఎం. రాయమల్లు, రామన్న తదితరులు పాల్గొన్నారు.



## సకాలంలో పన్నులు చెల్లించాలి

**మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్**

**ఖానాపూర్ మార్చ్ 27 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ మున్సిపాలిటీలోని 12 వార్డులలో గల గృహ యజమాలతో పాటు వ్యాపా రస్తులు సకాలంలో పన్నులు చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు మార్చి 31 మంగళవారం వరకు ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున అంతలోపు పన్నులు చెల్లించలని ఒకవేళ వ్యాపారస్తులయితే లైసెన్స్ రెన్యువల్ చేసుకోవాల్సిన అవసరం ఉంటుందని అన్నారు లేనిపక్షంలో ఏప్రిల్ 1వ తేదీ నుంచి 2% వడ్డీతో పన్నులు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు ఈ విషయాన్ని గమనించి బకాయిలు చెల్లించాలని కోరారు.

# గద్వాల జిల్లాలో యాసంగి క్రాప్ బుకింగ్ 94.76% పూర్తి- రాష్ట్రంలో మూడో స్థానం

గద్వాల మార్చి 28(ప్రజా జ్యోతి ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లాలో యాసంగి క్రాప్ బుకింగ్ ప్రక్రియ వేగంగా కొనసాగుతూ రాష్ట్రస్థాయిలో మూడో స్థానాన్ని సాధించింది. జిల్లాలో మొత్తం 1,73,707 ఎకరాల్లో పంటలు సాగు చేసినట్లు గుర్తించగా,అందులో 1,64,603 ఎకరాలకు క్రాప్ బుకింగ్ పూర్తై



94.76 శాతం నమోదు సాధించినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.ఈనెల 30న యాసంగి క్రాప్ బుకింగ్ గడువు ముగియనున్న నేపథ్యంలో మిగిలిన 9,104 ఎకరాల నమోదు రెండు రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.మండల స్థాయిలో పనిచేస్తున్న వ్యవసాయ అధికారులు,వ్యవసాయ విస్తరణ అధికారుల సమిష్టి కృషితో ఈ విజయాన్ని సాధించామని కలెక్టర్ అభినందించారు.డిజిటల్ క్రాప్ సర్వేను మార్చి 30లోగా పూర్తి చేయాలని సూచిస్తూ,వ్యవసాయ విస్తరణ అధికారులు,వాలంటీర్లు సమన్వయంతో పనిచేసి పూర్తి పారదర్శకతతో రైతుల పంటల నమోదు చేపట్టాలని తెలిపారు.రైతులకు ప్రయోజనం చేకూరేలా అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## పదవ తరగతి పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించాలి:అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

గద్వాల మార్చి 28(ప్రజా జ్యోతి ప్రతినిధి): గద్వాలలో నిర్వహిస్తున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ ఆదేశించారు.శనివారం గద్వాలలోని



విశ్వేశ్వరయ్య, విశ్వభారతి పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ విధానం,విద్యార్థుల హాజరు తదితర అంశాలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలు,మౌలిక వసతులను పరిశీలించిన ఆయన,కేంద్రాల్లోకి ఎట్టి పరిస్థితుల్లోనూ ఎలక్ట్రానిక్ పరికరాలు,సెల్‌ఫోన్లు అనుమతించరాదని స్పష్టం చేశారు.ప్రశ్నాపత్రాలను పోలీస్ ఎస్కార్ట్‌తోనే కేంద్రాలకు తరలించి,పరీక్ష అనంతరం జవాబు పత్రాలను స్థానిక తపాలా కార్యాలయంలో జమ చేయాలని సూచించారు.
అనంతరం కొన్ని తరగతి గదులను సందర్శించి విద్యార్థులు పరీక్ష రాస్తున్న విధానాన్ని పరిశీలించారు.ఈ పర్యటనలో జిల్లా విద్యాశాఖ పరీక్షల అధికారి శ్రీనివాసులు సహా ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రైతుల పండించిన పంటలను ఆన్లైన్లో అప్లై చేసుకోవాలి మండల వ్యవసాయ అధికారి


కొల్లాపూర్ మార్చి 28 ప్రజా జ్యోతి
కొల్లాపూర్ మండలములో ఉన్న రైతులకు విజ్ఞప్తి మండలములో ఉన్న ప్రతి రైతు కూడా వారు సాగు చేసిన పంట వివరాలు. మండల



వ్యవసాయ అధికారి ఏ.ఈ.ఓ. వద్ద తప్పనిసరిగా ఈ నెల చివరిలోపు నమోదు చేసుకోగలరు. ప్రతి రైతు కూడా వారి పంటను ఆన్లైన్ చేయించుకోవడము వారి బాధ్యతనే. ఏ.ఈ.ఓ. లు క్షేత్ర పరిశీలన చేస్తున్నారు. మీ పొలానికి వచ్చినప్పుడు రైతులు అందుబాటులో లేకపోవచ్చు. ఏ.ఈ.ఓ కి కాల్ చేసి కూడా కరెక్టుగా రైతులు సాగు వివరాలు నమోదు చేసుకోవచ్చు.మీ సర్వే నెంబర్ చెబితే ఏ.ఈ.ఓ గారు నమోదు చేస్తారు.ఏ.ఈ.ఓ.వద్ద నమోదు చేసుకొని వారి పంటను ప్రభుత్వము వారు మద్దతు ధరకు ఆన్లైన్ లో లేకుంటే కొనరు. పంట కొనేటప్పుడు వచ్చి మా పంట ఆన్లైన్ చేయమంటే చేయడానికి రాదు కావున ప్రతి రైతు ఇప్పుడే పంట నమోదు చేసుకోగలరు. మరిన్ని వివరాలకు మీ ఏ.ఈ.ఓ. ని కాంటాక్ట్ అవ్వండి.

## పరీక్షా కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించవద్దు

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 28 (ప్రజా జ్యోతి) పదో తరగతి పరీక్షా కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించవద్దని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. నారాయణ పేట మండలంలోని కోట కొండ జెడ్పీ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాన్ని శనివారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.
కేంద్రంలో పరీక్షా సరళిని పరిశీలించారు. కేంద్రాల్లో కొంత మంది విద్యార్థులు వాచ్ లు ధరించి వస్తున్నారని తెలిసిందని, పరీక్షా కేంద్రాలలోకి వాచ్ లు, ఇతర ఏ ఎలక్ట్రానిక్ వస్తువులను తీసుకు వెళ్ళేందుకు అనుమతి లేదని, సీ.ఎస్. డీ.వో లు, ఇన్విజిలేటర్ల కు సైతం కేంద్రాల్లో సెల్ ఫోన్లు తీసుకు వచ్చేందుకు అనుమతి లేదని ఆయన స్పష్టం చేశారు. పోలీసులు కూడా పరీక్షా కేంద్రం బయటే బందోబస్తు నిర్వహించాలన్నారు. అనంతరం శనివారం నాటి పరీక్ష కు ఎంత మంది విద్యార్థులు హాజరయ్యారని ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈ.వో బాలాజీ, సీ.ఎస్. డీ.వో పాల్గొన్నారు.



# రాజీమార్గంలో కేసులకు త్వరితగతిన పరిష్కారం:హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సామ్ కోషి

గద్వాల మార్చి 28(ప్రజా జ్యోతి ప్రతినిధి): కక్షిదారులు తమ కేసులను రాజీమార్గంలో త్వరితగతిన పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ దోహదపడుతుందని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సామ్ కోషి అన్నారు.జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో



శనివారం గద్వాల కోర్టు కాంప్లెక్స్ ఆవరణలో నిర్వహించిన ఈ ఏడాదికి సంబంధించిన మొదటి జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమంను హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సామ్ కోషి,జస్టిస్ శ్రవణ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా జస్టిస్ సామ్ కోషి మాట్లాడుతూ,మెగా లోక్ అదాలత్ ద్వారా జోగులాంబ గద్వాల జిల్లాలో 5345 కేసులు పరిష్కరించడం గర్వకారణమన్నారు.చిన్న చిన్న తగాదాలతో కోర్టుల వరకు వచ్చిన కక్షిదారులు తమ కేసులను త్వరితగతిన పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ గొప్ప వేదికగా పేర్కొన్నారు.ఏదైనా సమస్య వచ్చినప్పుడు సావధానంగా పరిష్కరించుకునేందుకు ఇరుపక్షాలు ముందుకు వస్తే కోర్టుల్లో కేసులు వేయాల్సిన అవసరం రాదన్నారు.ఒకసారి కోర్టులో కేసు వేశారంటే పరిష్కారం కావడానికి కొన్ని నెలలు,సంవత్సరాలు అవుతుందని,లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవడం రాజమార్గం అని పేర్కొన్నారు.న్యాయవాదులు తమ కక్షిదారుల కేసులను త్వరగా పరిష్కరిస్తేనే ఎక్కువమంది ఆ లాయర్ల దగ్గరకు వస్తారని,ఏళ్ల తరబడి కేసులు పరిష్కారం కాకుంటే ప్రయోజనం లేదన్నారు.మనం ప్రస్తుతం 21వ శతాబ్దంలో ఉన్నామని,ఏ కక్షిదారుడు కూడా ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరగాలని కోరుకునే పరిస్థితి ప్రస్తుతం ఉండకూడదన్నారు.కక్షిదారులు న్యాయ సేవాధికార సంస్థను సంప్రదిస్తే తమ కేసుల పరిష్కారానికి సంబంధిత న్యాయవాదులు సరైన దిశానిర్దేశం చేస్తారన్నారు.ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే లోక్ అదాలత్ ద్వారా పెద్ద ఎత్తున కేసులను పరిష్కరించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. జస్టిస్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ కక్షిదారులు చిన్న చిన్న తగాదాలతో కోర్టుల వరకు రావడంతో ఆయా న్యాయస్థానాల్లో పెద్ద ఎత్తున కేసులు పెండింగ్లో ఉంటున్నాయని, ఇరుపక్షాలు రాజీమార్గంలో తమ కేసులను పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.గతంలో తమ తమ ప్రాంతాల్లోని పెద్దమనుషుల సమక్షంలోనే చిన్న చిన్న తగాదాలను పరిష్కరించుకునేవారని, మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కారం కానీ సమస్యలను కోర్టులో వేయడం జరిగేదన్నారు. ప్రస్తుతం చాలా



మంది చిన్నపాటి తగాదాలతోనే న్యాయస్థానాలను ఆశ్రయించడం వలన ఆయా కేసులను పరిష్కరించుకునేందుకు న్యాయ సేవాధికార సంస్థ కృషి చేస్తుందన్నారు.న్యాయవాదులు,లా విద్యార్థులు కూడా లీగల్ హెయిర్ సెంటర్స్,లోక్ అదాలత్ ల ద్వారా కక్షిదారులు తమ కేసులను పరిష్కరించుకునేందుకు సహకరించాలన్నారు.ఒకసారి ఇరుపక్షాలు తమ కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకునేందుకు ముందుకు వస్తే తిరిగి అప్పీల్ కు వెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు.లోక్ అదాలత్ ద్వారా ఇరుపక్షాల కక్షిదారులకు రాజీమార్గంలో సత్వరమే న్యాయం జరుగుతున్నందున న్యాయవాదులు పెద్ద ఎత్తున లోక్ అదాలత్ ద్వారా కేసుల పరిష్కారానికి సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పంచాక్షరి మాట్లాడుతూ,తెలిసో తెలియకో ప్రతి మనిషి ఏదో ఒక సందర్భంలో తప్పులు చేస్తుంటారని,ప్రశాంతంగా ఆలోచిస్తే ప్రతి సమస్యకు పరిష్కారం దొరుకుతుంది కాబట్టి చిన్న పాటి తగాదాలకే ప్రజలు కోర్టుల దాకా రావలసిన అవసరం లేదన్నారు.కేసులు వేయడం వలన ఒక కోర్టులో తమకు న్యాయం జరగలేదనీ ఒక కక్షిదారుడు పై కోర్టుల దాకా వెళ్తుండడంతో సమయం,డబ్బులు వృధా అవుతాయన్నారు.ఇరుపక్షాలు రాజీమార్గంలో కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ ను వినియోగించుకోవాలని సూచించారు.లోక్ అదాలత్ లు విజయవంతం కావడానికి అడ్వకేట్స్,పబ్లిక్ ప్రాసిక్యూటర్స్,పోలీసు శాఖ వారి సహకారం కీలకమైనదిగా ఆయన పేర్కొన్నారు.జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఛైర్మన్, మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి రవికుమార్ మాట్లాడుతూ,జిల్లావ్యాప్తంగా వివిధ కోర్టుల పరిధిలో మొత్తం 7846 కేసులు అపరిష్కృతంగా ఉన్నాయని,జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా పెద్ద ఎత్తున కేసులను రాజీమార్గంలో పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు.అనంతరం పలు కేసులకు సంబంధించి రాజీ అయిన పలువురు కక్షిదారులకు హైకోర్టు న్యాయమూర్తులు అవార్డు కాపీలను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కోర్టు యంత్రాంగం,బార్ అసోసియేషన్,పలువురు న్యాయవాదులు హైకోర్టు న్యాయమూర్తులను,ఇతర అతిథులను శాలువా,పుష్ప గుచ్చాలు,జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు.అంతకుముందు జిల్లాకు వచ్చిన హైకోర్టు న్యాయమూర్తులను ఎర్రవల్లి మండల కేంద్రంలోని పదవ పోలీస్ బెటాలియన్ వద్ద ఎస్పీ శ్రీనివాసరావు,అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ,బెటాలియన్ కమాండెంట్ జయరాజు,పలువురు జిల్లా న్యాయమూర్తులు,తదితరులు ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా న్యాయమూర్తులు పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి లక్ష్మి ,పోక్సో కోర్టు న్యాయమూర్తి శ్రీనివాస్,ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పూజిత,ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఉదయ్ కుమార్, గద్వాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు నరసింహులు,వివిధ జిల్లా న్యాయస్థానాల పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ వినోదాచారి,శ్రీనివాస్ రెడ్డి,విజయ్ కుమార్,భవాని,రేచల్,ఇతర న్యాయవాదులు,పోలీస్ శాఖ అధికారులు,కక్షిదారులు,తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న కౌన్సిలర్" సుంకరి నిర్మలా బాలరాజ్"

- బాధితులకు ఆర్థిక సాయం అందజేత
- హర్షం వ్యక్తం చేసిన కాలనీవాసులు

నాగర్ కర్నూల్ మార్చ్ 28 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డులో పూరి గుడిసెలో





జీవనం కొనసాగిస్తున్న, ఎన్ శాంతమ్మ రాములు గుడిసెలో గ్యాస్ సిలిండర్ లీకై,పేలిన ఘటనలో పూరి గుడిసె శుక్రవారం ఖాళీ బూడిదైన సంఘటన జరిగిన విషయం విధితమే కాగా శనివారం స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆదేశాల మేరకు కౌన్సిలర్ సుంకరి నిర్మల బాలరాజ్ సంఘటన స్థలానికి చేరుకొని బాధిత కుటుంబానికి కాలనీ వాసులతో కలిసి పరామర్శించి, ఇంటి నిర్మాణం కొరకు 30 బస్తాల సిమెంట్ తో పాటు 50 కిలోల బియ్యం ఒక చాప రెండు రగ్గులు ఐదు చీరలు సర్వం కోల్పోయిన కుటుంబానికి ఇచ్చి తమ ఉదార గుణాన్ని చాటుకున్నారు. అదేవిధంగా ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా సుంకరి నిర్మల బాలరాజు మాట్లాడుతూ రెండోవాడు కాలనీలో ఏ సమస్య వచ్చినా.. ముందుండి తమ సమస్యగా పరిష్కరిస్తున్నానని ఆయన స్పష్టం చేశారు. దీంతోపాటు తాసిల్దార్ సైదులుకి ఫోన్ ద్వారా ఘటనకు సంబంధించి వివరాలు తెలుపగా.. స్పందించిన తహసిల్దార్ సిబ్బందిని పంపించి ఘటనపై పంచనామా నిర్వహించడం జరిగిందన్నారు. అదేవిధంగా గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుడు పాండు మేనేజర్ గోపాల్ తో మాట్లాడి గ్యాస్ పేలడం ద్వారా పూరే గుడిసె దగ్ధమైందని సూచించారు. గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుడు బాధితులకు ఇన్సూరెన్స్ వచ్చే విధంగా కృషి చేస్తామని దీంతోపాటు గ్యాస్ సిలిండర్ ఉచితంగా ఎన్ శాంతమ్మ రాములు కుటుంబానికి అందజేశారు. అదేవిధంగా అచ్చంపేట ఏఈ ఆంజనేయులు చరవాణి ద్వారా గ్యాస్ పేలిన ఘటన వివరాలు క్లుప్తంగా వివరించడం ద్వారా ఏఈ స్పందించి మీటరు త్వరగా అమర్చి కనెక్షన్ ఇస్తామని కౌన్సిలర్ సుంకరి నిర్మల బాలరాజ్ కు హామీ ఇచ్చారు. అనంతరం కాలనీవాసులు కాలనీలో ఏ సమస్యలు వచ్చినా ముందుండి సమస్యలు పరిష్కరించే కాలనీ కౌన్సిలర్ సుంకరి నిర్మలా బాలరాజ్ ఏ సమస్యనైనా పరిష్కరించే కౌన్సిలర్ బాలరాజ్ కి కాలనీవాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా హౌసింగ్ ఏఈ తో మాట్లాడి ఇందిరమ్మ ఇల్లు బిల్లు ఇచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. ఇలాంటి ఉదార గుణం ఉన్న కౌన్సిలర్ ఉన్నందుకు కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కూడా కాలనీ వాసులు సుంకరి నిర్మల బాలరాజ్ కు అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని తెలిపారు. కౌన్సిలర్ వెంట సుంకరి లింగమయ్య మాదాసు రాజు, సుంకరి మహేష్, మంగి సత్యనారాయణ,సుంకరి సురేష్ కరెంట్ శేఖర్, అరవింద్, సుంకరి ఆంజనేయులు, రహీం, యాదవ్, చరణ్ సింగ్,సోను బాబు, పద్మ అరవింద్ బాబు, భోగరాజు మల్లయ్య కాలనీవాసులు తదితరులు ఉన్నారు

## కాలువ బ్రిడ్జి కూలి మూడు నెలలు అయినా ఇంకా నిద్రలోనే ఉన్న అధికారులు

అలంపూర్ డివిజన్ ఇటిక్యాల మండలం (ప్రజా జ్యోతి) 28: గ్రామ ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన కాలువ.జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మండలం మునగాల గ్రామానికి సమీపంలో ఉన్న జూరాల ప్రియదర్శిని కుడి కాలువ బ్రిడ్జి కూలిపోయి మూడు నెలలు గడిచినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పై గద్వాల జిల్లా బీఎస్పీ మాజీ అధ్యక్షుడు రాంబాబు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.శనివారం కూలిపోయిన బ్రిడ్జి వంతెనను పరిశీలించిన అనంతరం రాంబాబు మాట్లాడుతూ, ఈ బ్రిడ్జి గత పోయిన సంవత్సరం డిసెంబర్ 5వ తారీఖున ఈ బ్రిడ్జి కూలిపోవడం జరిగింది.ఈ బ్రిడ్జి వంతెనపై ప్రతిరోజూ గ్రామస్తులు, విద్యార్థులు,రైతులు రాకపోకలు సాగించేవారు.కానీ బ్రిడ్జి కూలిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు




పడుతున్నారు మూడు నెలలుగా తాత్కాలిక ఏర్పాట్లు కూడా చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపిస్తోంది. అత్యవసర పరిస్థితుల్లో కూడా ప్రజలు పెద్ద చుట్టుప్రక్కల మార్గాలు ఉపయోగించాల్సి వస్తోంది.ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే బ్రిడ్జి పునర్నిర్మాణ పనులు ప్రారంభించాలని బహుజన సమాజ్ పార్టీ గద్వాల జిల్లా మాజీ అధ్యక్షుడు డిమాండ్ చేస్తున్నారు.రబీ సీజన్ లో మొక్కజొన్న,జొన,మిర్చి పంట ఇతర పంటలు వేసుకోవడానికి రైతులు వెళ్లాలంటే చాలా ఇబ్బందులు పడే పరిస్థితి ఉన్నది కాబట్టి ఈ బ్రిడ్జి వంతెనపై పై అధికారులు ఎవరైతే ఉన్నారో చర్యలు తీసుకొని పూర్తి చేయాలని కోరుతున్నాం లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేస్తాము అని హెచ్చరిస్తున్నాము.ఈ కార్యక్రమంలో రైతులు రామకృష్ణ,రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడి పిల్లలకు నాణ్యతమైన భోజనం అందించాలి

### మునిసిపల్ ఛైర్మన్ రెడ్డి జ్యోతి సత్యం

కొల్లాపూర్ మార్చి 28 ప్రజా జ్యోతి
కొల్లాపూర్ మునిసిపల్ పట్టణ పరిధిలో ఉన్న 6 వార్డు కాలనీలో 11.వ.అంగన్వాడి సెంటర్లో అన్న ప్రసన్న కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డిజ్యోతిసత్యం.మాట్లాడుతూ అంగన్ వాడి పిల్లల భవిష్యత్తు కొరకై నాణ్యతమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని అంగన్వాడి టీచర్ కు సూచించారు,ఎండాకాలంలో పిల్లలకు ఎండలు అధికంగా ఉన్నందువలన పిల్లలకు ఎలాంటి



సమస్యలు తలెత్తకుండా చల్లటి నీళ్లను వారికి అందించాలని చైర్పర్సన్ కోరారు. గర్భిణీలకు బాలింతలకు అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని సక్రమంగా సరఫరా చేయాలని పిల్లల తల్లిదండ్రులకు సూచనలు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము పౌష్టిక ఆహారం అందిస్తున్న అంగన్వాడి సెంటర్లకు సరైన పద్ధతిలో పిల్లలకు తల్లిదండ్రులకు సరైన పద్ధతిలో అందించాలని మునిసిపల్ ఛైర్మన్ మాట్లాడారు.కార్యక్రమం లోపిల్లలతో పాటు తల్లిదండ్రులు ఉన్నారు.

# నాసిరకం పైపులు వేసి కాంట్రాక్టర్లు దగ్గర కమీషన్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు

### 11వ వార్డు ఇన్చార్జి ఇరగ దిండ్ల పరమేష్ బిజెపి పార్టీ నాయకులు

కొల్లాపూర్ మార్చి 28 ప్రజా జ్యోతి
కొల్లాపూర్ పట్టణంలోని వరిదెల 11 వ వార్డులో పక్కన ఉన్న చెరువుల సుందరీకరణలో భాగంగా కేంద్ర ప్రభుత్వం నుంచి విడుదల అయిన అమౌంటు1 కోటి40 లక్షల నిధులు మంజూరు,అట్టి నిధులను ఇండ్ల నుంచి బయటికి వచ్చే నీరు చెరువులోకి పోవడానికి నాసిరకం పైపులు వేస్తున్న కాంగ్రెస్ నాయకులు. ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజా సంక్షేమ పథకాలను కాంట్రాక్టర్లు కమిషన్లు దండుకోవడం తప్ప ప్రజలకు చేసేదేమీ లేదు, 11వ వార్డు ప్రజలు వాడిన మురికి నీరు పోవడానికి ఇక్కడ నాసిరకం పైపులు వేస్తున్నారని అసహనం వ్యక్తం చేయడం జరిగింది. అదేవిధంగా భారతీయ జనతా పార్టీ 11వ వార్డు ఇంచార్జ్ ఇరగదిండ్ల పరమేష్ మాట్లాడుతూ, వర్షాకాలంలో వర్షాలు ఎక్కువ పడినప్పుడు వరద ఎక్కువగా వస్తే ఈ పైపులు సరిపోవు గతంలో ఇలాగే జరిగితే తుపానులు ఎక్కువ పడడం వలన వరదలు ఎక్కువ రావడంతో చెరువు కట్టనే పగలగొట్టి నీళ్లను బయటికి పంపారు, అందుకని ఇక్కడ పెద్ద పైపులు వేయాలలి కాలనీ ప్రజలు ప్రభుత్వానికి డిమాండ్, చిన్న పైపులు వేస్తే మళ్లీ చెరువు కట్టను పగలగొట్టి పరిస్థితి వస్తుందని రాష్ట్ర ప్రభుత్వాని కాలనీ ప్రజలు హెచ్చరించారు. సోమశిల కు వెళ్లే దారిలో టూరిజం టూరిస్టులకు రాకపోకలకు ఎన్నో ఇబ్బందులకు గురిచేసిన ఈరహదారి, ఇక్కడ పక్కన ఉన్న చెరువు కట్ట వర్షాలు ఎక్కువగా పడితే చెరువు కట్ట తెంచుకొని పోయే ప్రమాదం కూడా ఎక్కువగా ఇక్కడ ఉన్నది, ఇక్కడ చెరువుకట్టకు ఉన్న సమస్యలు అన్ని స్థానిక మునిసిపల్ అధికారులకు పాలకవర్గానికి తెలుసు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన1 కోటి 40 లక్షల నిధులను 11వ వార్డు కాలనీ ప్రజలకు సరైన పద్ధతిలో ఖర్చు పెట్టడం లేదని. వార్డు ప్రజల తరఫున భారతీయ జనతా పార్టీ నాయకులు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. పనుల విషయంలో నాణ్యత కలిగిన పనులు జరగాలని లేదంటే,11వ వార్డు ప్రజల తరఫున మునిసిపల్ ఆఫీసును ముట్టడిస్తామని హెచ్చరించారు, కార్యక్రమంలో.భారతీయ జనతా పార్టీ నాయకులు ఇరగదిండ్ల పరమేష్. వారితో పాటు వార్డు ప్రజలు ఉన్నారు.

# విద్యార్థిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుల ను కఠినంగా శిక్షించాలి పిఓ డబ్ల్యు

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 28 (ప్రజా జ్యోతి)
విద్యార్థిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుల ను కఠినంగా శిక్షించాలని పిఓడబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి అన్నారు.
నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గం మద్దూరు మండలం లోని మోమినాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని పట్ల అసభ్యంగా ,అవమానకరంగా అమానుషంగా ప్రవర్తించిన పాఠశాల ఉపాధ్యాయులైన స్వామి అట్లాగే ఆ అదే స్కూల్లో చదువుతున్న మరో మైనర్ విద్యార్థికి వీడియోను పంపించిన గురునాథ్ రెడ్డి టీచర్ ను కూడా సస్పెండ్ చేసి చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలలి. ప్రధానోపాధ్యాయుల కు, ఉపాధ్యాయులకు విద్యార్థులకు తెలియకుండా కంప్యూటర్ రూమ్లో సీసీ కెమెరా బిగించి విద్యార్థిని వ్యక్తిగత గోప్యతకు గౌరవానికి భంగం కలిగించేలా కనీసం విద్యార్థిని ముఖాన్ని బ్లర్ చేయకుండా సోషల్ మీడియాలో వైరల్ చేసిన సంబంధిత పాఠశాల ఉపాధ్యాయుడు గుర్నాథ్ రెడ్డి మరియు విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించిన స్వామిని శాశ్వతంగా విధులు నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.
పుట్టినప్పటి నుండి ఎన్నో సామాజిక అవరోధాలను వివక్షతను ఎదుర్కొని ఇప్పుడిప్పుడే బాలికలు చదువుకుంటుంటే మిగతా తల్లిదండ్రుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా పాఠశాలలో పని ప్రదేశాలలో బాలికలు మరియు మహిళలు ముఖ్యంగా దళితుల పట్ల నిరంతరంగా దాడులు కొనసాగుతున్నాయని అందుకు ఉదాహరణగా కృష్ణా మండలంలో మాజీ ఎంపీపీ పై అగ్రవర్ణాల దాడి అమ్మిరెడ్డిపల్లిలో దళిత సర్పంచ్ రాములోరి కళ్యాణానికి అనుమతించకపోవడం నిదర్శనంగా ఉన్నాయన్నారు. మారుతున్న పరిస్థితులకు



అనుగుణంగా చట్టబద్ధ జీవనాన్ని కొనసాగించాల్సిన విద్యావంతులు ఇలాంటి దుర్ఘటనలకు పాల్పడడం విచారకరమైనదని నిందితుల పట్ల తక్షణ చర్యలు తీసుకోకపోతే ఉద్యమాలను లేవనెత్తుతామని హెచ్చరించారు.

## 7వ వార్డు ప్రజలు చుట్టుపక్కల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 28 (ప్రజా జ్యోతి) వార్డ్ నెంబర్ 7 లో గల తాయమ్మ మందిరం పరిసరాల్లో ఉన్నటువంటి ప్రధాన డ్రైనేజీ కాలువ మరియు మెయిన్ రోడ్ పై ఉన్న కల్వర్ట్ వద్ద పేరుకుపోయిన చెత్తను మున్సిపల్ సిబ్బంది మరియు పారిశుధ్య కార్మికులు. ఈ సందర్భంగా పనులను దగ్గర ఉండి పర్యవేక్షించిన వార్డ్ కౌన్సిలర్ భరత్ మాట్లాడితే చుట్టుపక్కల పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యంగా ఉంటావని లేకపోతే అనారోగ్యానికి గురై ప్రమాదం ఉందని కాబట్టి చుట్టుపక్కల ప్రజలందరూ తమరు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఒకవేళ ఎలాంటి ఇబ్బంది అయినా తన దృష్టికి తీసుకురావాలని వారు ప్రజలకు సూచించారు, అదేవిదంగా డ్రైనేజ్ మరియు పారిశుద్ధ నిర్వహించడంలో మున్సిపల్ సిబ్బందికి తగిన సూచనలు ఇస్తూ నిరంతరాయంగా డ్రైనేజీ వ్యవస్థ, పారిశ్యుద్ధ నిర్వహన పనులను క్రమం తప్పకుండా చేపట్టాలని ఆదేశించారు, ఈ కార్యక్రమం స్థానిక గాయత్రి నగర్ మరియు బాబా కాలనీవాసులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

- కలెక్టర్ సమక్షంలో రైస్ మిల్లర్ల సమస్యలపై చర్చ - సానుకూల స్పందన
- రైస్ మిల్లర్స్ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలి
- రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లాకేంద్రం లోని కలెక్టర్ కార్యాలయంలో ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలుగు పరాభవ నామ సంవత్సర నూతన డైరీ ఆవిష్కరణ కార్యక్రమం ములుగు జిల్లా కలెక్టర్ దివాకర,అదనపు కలెక్టర్ మహేందర్ జీల చేతుల మీదుగా జరిగింది.ఈ కార్యక్రమానికి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్ అధ్యక్షత వహించారు.కార్యక్రమం అనంతరం బాదం ప్రవీణ్ జిల్లా కలెక్టర్‌ను కలిసి రైస్ మిల్లర్స్ ఎదుర్కొంటున్న పలు సమస్యలను వివరించారు.ముఖ్యంగా మిల్లింగ్,ధాన్యం కొనుగోలు,చెల్లింపుల ఆలస్యం వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని పరిష్కారం చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.రైస్ మిల్లర్స్ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపేలా చూడాలని కోరారు.ఈ విషయాలపై స్పందించిన జిల్లా కలెక్టర్ సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు గ్రామపంచాయతీలో 99 రోజుల ప్రణాళికపై ప్రజలకు వినూత్న పెయింటింగ్‌లతో అవగాహన



**రాయపర్తి మార్చి 28 ప్రజాజ్యోతి :** రాయపర్తి మండలంలోని కొత్తూరు గ్రామంలో "99 రోజుల కార్యాచరణ ప్రణాళిక"పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సర్పంచ్ కందికట్ల స్వప్న సంతోష్ నేతృత్వంలో ఒక వినూత్న కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా, పంచాయతీ యొక్క ట్రాక్టర్ మరియు వాటర్ ట్యాంకర్‌పై సామాజిక అంశాలను ప్రతిబింబించే పెయింటింగ్‌లను వేయించారు. ట్రాక్టర్‌పై చెత్త విభజనపై అవగాహన: గ్రామాన్ని స్వచ్ఛంగా ఉంచడంలో భాగంగా, ట్రాక్టర్‌పై తడి, పొడి మరియు హానికర చెత్తను వేరుగా సేకరించడంపై అవగాహన కల్పించేలా ఆకర్షణీయమైన పెయింటింగ్‌లు వేయించారు. తడి చెత్తను కంపోస్ట్ చేయడం, పొడి చెత్తను పునశ్చక్రణం చేయడం గురించి ఈ పెయింటింగ్‌ల ద్వారా సులభంగా అర్థమయ్యేలా వివరించారు. వాటర్ ట్యాంకర్‌పై నీటి పొదుపుపై అవగాహన: అదేవిధంగా, వాటర్ ట్యాంకర్‌పై నీటి పొదుపు ప్రాముఖ్యతను తెలియజేసేలా పెయింటింగ్‌లు వేయించారు. "నీటిని ఆదా చేయండి - భవిష్యత్తును రక్షించండి" వంటి నినాదాలు మరియు వర్షపు నీటి నిల్వ పద్ధతులను ఈ పెయింటింగ్‌ల ద్వారా ప్రజలకు వివరించారు. సర్పంచ్ స్వప్న సంతోష్ మాట్లాడుతూ: "మన గ్రామం స్వచ్ఛంగా, పచ్చగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి. 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను విజయవంతం చేయడానికి గ్రామస్తుల సహకారం చాలా ముఖ్యం. ట్రాక్టర్, వాటర్ ట్యాంకర్‌పై వేయించిన పెయింటింగ్‌లు ప్రజల్లో అవగాహన కల్పించి, వారిని సామాజిక సేవలలో భాగస్వాములను చేస్తాయని ఆశిస్తున్నాను." కార్యక్రమంలో పాల్గొన్నవారు: ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, వార్డు సభ్యులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు. మరియు ప్రజలు ఈ పెయింటింగ్‌లను ఆసక్తిగా చూస్తూ, అవగాహన పొందుతున్నారు.

## సైనిక్ స్కూల్ ఫలితాల్లో సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థి



**మహాముత్తారం, మార్చి 28. ప్రజాజ్యోతి :** మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు చెందిన కట్ల శ్రీశ్వంత్ ఇటీవల విడుదలైన సైనిక్ స్కూల్ ఫలితాల్లో సత్తా చాటాడు. మండల కేంద్రానికి చెందిన కట్ల స్వప్న-రమేష్ దంపతుల కుమారుడు శ్రీశ్వంత్ మహాముత్తారం ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతున్నాడు. 6వ తరగతి ప్రవేశాల కొరకు రాసిన ఫలితాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ సమీపన గల నేతాజీ సైనిక్ స్కూల్లో సీటు సాధించడం హర్షించదగ్గ విషయమని ప్రధానోపాధ్యాయులు చేరి ప్రభాకర్ తెలిపారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ..ఇటీవల విడుదలైన గురుకుల ఫలితాలు, సైనిక్ స్కూల్ ఫలితాలే ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన బోధనకు నిదర్శనమని పేర్కొన్నారు. అత్యంత ప్రతిభ కనబరిచి సీటు సాధించిన విద్యార్థిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు.

## అక్రమంగా తరలిస్తున్న 20 కిలోల ఎండు గంజాయి స్వాధీనం

### ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులు



**రాయపర్తి మార్చి 28 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో శనివారం అక్రమంగా ఒరిస్సా రాష్ట్రంలోని మల్కాన్ గిరి జిల్లా నుండి తెలంగాణ రాష్ట్రంలోని వరంగలు జిల్లా కు కారులో తరలిస్తున్న విక్రమ్ మండల్, గౌతమ్ మండల్, బిప్రోజిత్ లు 20 కిలోల ఎండు గంజాయిని తరలిస్తుండగా విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై ముత్యం రాజేందర్ పోలీసులు మండల కేంద్రంలో తనిఖీలు చేపట్టి వారినీ అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్

# ముద్దసాని సహోదర్ రెడ్డికి శుభాకాంక్షలు



**ఆత్మకూరు, మార్చి 28 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్‌గా ఎన్నికైన దామెర మండలానికి చెందిన ప్రముఖ తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ న్యాయవాది ముద్దసాని సహోదర్ రెడ్డికి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో విజయం సాధించిన సందర్భంగా ఆయనను హనుమకొండలో పలువురు తెలంగాణ ఉద్యమ కారులు, నాయకులు, న్యాయవాదులు మర్యాదపూర్వకంగా కలసి బొకేలు అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ముద్దసాని సహోదర్ రెడ్డి న్యాయవాదుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ, వారి హక్కుల పరిరక్షణలో ముందుంటారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒకసారి, తెలంగాణ రాష్ట్రంలో రెండుసార్లు బార్ కౌన్సిల్ సభ్యునిగా ఎన్నిక కావడం ఆయన సేవలకు నిదర్శనమని కొనియాడారు. న్యాయవాద వృత్తిలో విశేష అనుభవం కలిగిన ఆయన, పేద ప్రజలకు ఉచిత న్యాయసేవలు అందిస్తూ సామాజిక సేవలో కూడా ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో న్యాయవాదుల పాత్రను బలోపేతం చేయడంలో సహోదర్ రెడ్డి కీలక పాత్ర పోషించారని, ఉద్యమ సమయంలో న్యాయవాదులను ఏకతాటిపైకి తీసుకువచ్చి ఉద్యమానికి బలాన్ని చేకూర్చిన వ్యక్తిగా ఆయనను అభివర్ణించారు. భవిష్యత్తులో ఇంకా ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు, న్యాయవాదులకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ జిల్లా కార్యదర్శి ఇర్సడ్ల సదానందం, మండల అధ్యక్షుడు ఎండి బాబుమియా (చిరు), ఇర్సడ్ల వంశీ కృష్ణతో పాటు పలువురు ఉద్యమకారులు పాల్గొన్నారు.

## సాంకేతిక విద్యకు చిరునామా..

# ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల



ఇ.వి.శ్రీనివాస్ రావు
అధ్యక్షులు



మేకల అక్షయ్ కుమార్
ప్రధాన కార్యదర్శి




**హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి 28 (ప్రజాజ్యోతి),:** వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల స్థాపనకు 70 సంవత్సరాలు పూర్తి చేసుకుని ప్లాటినం జూబ్లీ వేడుకలను 29 మార్చి 2026 ఘనంగా నిర్వహించేందుకు సిద్ధమైంది. సాంకేతిక విద్యలో విశిష్ట గుర్తింపు పొందిన విద్యాసంస్థ, చిన్న స్థాయిలో ప్రారంభమై నేడు మహావృక్షంగా అభివృద్ధి చెంది వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకంగా నిలిచింది. ప్రారంభ దశలో నగరంలోని అజంజాహి మిల్లులోని ఒక షెడ్డులో కేవలం 120 మంది విద్యార్థులతో సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ కోర్సులతో తరగతులు ప్రారంభమయ్యాయి. అనంతరం వరంగల్‌లోని ఎన్ఐటీ (ఆర్ఈసీ) తరగతులు కూడా తొలినాళ్లలో ఇదే కళాశాలలో నిర్వహించబడటం విశేషం. ఈ కళాశాలలో చదువుకున్న విద్యార్థులు దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ సంస్థల్లో ఉన్నత స్థానాలను అధిరోహించారు. ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ అధికారులు, శాస్త్రవేత్తలు, వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులుగా ఎదిగి కళాశాలకు కీర్తి తీసుకువచ్చారు. బీహెచ్ఈఎల్, ఎచ్ఏఎల్, జెన్కో, ఎన్‌పీడీసీసీఎల్, ఎచ్‌సీఎల్, డీఆర్డీవో, ఇస్రో, ఐడీపీఎల్ వంటి సంస్థల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. 1995 జూలై 10న 10 ఎకరాల విస్తీర్ణంలో నూతన క్యాంపస్‌కు శంకుస్థాపన చేయబడింది. ప్రస్తుతం కళాశాలలో 1620 మంది విద్యార్థులు చదువుకుంటుండగా, 150 మంది అధ్యాపకులు సిబ్బంది సేవలందిస్తున్నారు. 1995--96లో ఈసీఈ, కంప్యూటర్ కోర్సులు ప్రారంభించబడగా, తరువాత కేంద్ర ప్రభుత్వ సహకారంతో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులు కూడా ప్రవేశపెట్టబడ్డాయి. ఒకప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కళాశాలకు ప్రవేశానికి అత్యధిక డిమాండ్ ఉండేది. కళాశాల గ్రంథాలయంలో సుమారు 25 వేల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. ఎంసెట్, పాలిసెట్, ఐసెట్, ఈసెట్ వంటి ప్రవేశ పరీక్షల కౌన్సిలింగ్ ప్రక్రియలు కూడా ఇక్కడే నిర్వహించబడుతున్నాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఇతర రాష్ట్రాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరవుతున్నారు. అంతర్జాతీయ నాణ్యత ప్రమాణాల ప్రకారం ఈ కళాశాలకు ఐఎస్‌వో గుర్తింపు లభించడం గర్వకారణం. 120 మంది విద్యార్థులతో ప్రారంభమైన ఈ విద్యాసంస్థ ప్రస్తుతం 1620 మంది విద్యార్థులకు విద్యను అందిస్తూ క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచింది. సుమారు 20 వేల మంది విద్యార్థులు ఇక్కడి నుంచి సాంకేతిక విద్యను అభ్యసించి ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారు. ఈ నెల 29న కళాశాల ప్రాంగణంలో ప్లాటినం జూబ్లీ వేడుకలను నిర్వహించేందుకు పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు ఇ. వి. శ్రీనివాస్‌రావు నేతృత్వంలో ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయి. దేశ విదేశాల్లో ఉన్న పూర్వ విద్యార్థులందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చే ఈ మహాసమ్మేళనం ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ఈ సందర్భంగా పలువురు ప్రతిష్టాత్మక పూర్వ విద్యార్థులు దొడ్డ ఆంజనేయులు ఐఏఎస్, సంజయ్ ములుక ఐఎఫ్ఎస్, చెన్నూరి రూపేష్ ఐపీఎస్, ప్రేమ్ సాగర్ ఐఎఫ్ఎస్, ధరిపెల్లి రమేష్ డిప్యూటీ డీజిఎఫ్టి, విలాయత్ అలీ డిప్యూటీ కలెక్టర్, నాగుర్ల వెంకటేశ్వర్లు, మండల శ్రీరాములు రాజకీయవేత్త, పింగిళి రాజన్ డీఆర్డీవో శాస్త్రవేత్త, రమేష్ ఇస్రో శాస్త్రవేత్త, రామచంద్రమౌళి విశ్వకవి, ఎల్లయ్య రిటైర్డ్ ఆర్జెడీ, సాంకేతిక విద్యాశాఖ, నాగేశ్వర్ రావు రిటైర్డ్ జాయింట్ సెక్రెటరీ, సాంకేతిక విద్యాశాఖ, తదితర అన్ని రంగాలలో అత్యున్నత స్థాయి అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఇంజనీర్లు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఇ.వి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ..ఈ కళాశాలలో చదవడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఇక్కడి పూర్వ విద్యార్థులందరూ దేశ విదేశాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారు. వారందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం ఆనందంగా ఉంది.
కళాశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తాం. రూ.28 కోట్లతో నూతన భవన నిర్మాణానికి సహకరించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బైరి ప్రభాకర్ మాట్లాడుతూ.. సుదీర్ఘ చరిత్ర కలిగిన ఈ కళాశాలకు ప్రిన్సిపల్‌గా ఉండటం గర్వకారణం. మేధావుల నిలయంగా విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనం కన్నుల పండువగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నాం అని తెలిపారు. ప్రధాన కార్యదర్శి మేకల అక్షయ్ కుమార్ మాట్లాడుతూ.. ఈ ప్లాటినం జూబ్లీ వేడుకలను చరిత్రాత్మకంగా నిలిపేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. దేశ విదేశాల్లో ఉన్న పూర్వ విద్యార్థులందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఆత్మీయ వాతావరణంలో సమ్మేళనం నిర్వహించడం మా లక్ష్యం. ప్రతి పూర్వ విద్యార్థి తప్పక హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నాం అని అన్నారు.

# వన సంరక్షణే జీవకోటికి రక్షణ

## సుజాత విద్యానికేతన్‌లో ఎర్త్ హవర్, ప్రపంచ అటవీ దినోత్సవ వేడుకలు





**హసన్‌పర్తి,మార్చి-28(ప్రజాజ్యోతి) :** ప్రకృతిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, అడవులు ఉంటేనే మానవ మనుగడ సాధ్యమని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. హసన్‌పర్తిలోని సుజాత విద్యానికేతన్ పాఠశాలలో శనివారం ప్రపంచ అటవీ దినోత్సవం, ఎర్త్ హవర్ కార్యక్రమాలను పురస్కరించుకొని ఓరుగల్లు వన్యప్రాణి సంరక్షణ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రొఫెసర్ డాక్టర్ భార్గవి, ప్రొఫెసర్ డాక్టర్ రాధిక జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అడవుల సంరక్షణ ప్రాముఖ్యతను ప్రతిబింబించే అటవీ చిత్రఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ భార్గవి మాట్లాడుతూ మారుతున్న వాతావరణ పరిస్థితుల్లో అడవుల విస్తీర్ణం తగ్గిపోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి దాన్ని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. డాక్టర్ రాధిక మాట్లాడుతూ సహజ వనరులైన నీరు, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించడం ద్వారా భావితరాలకు మెరుగైన పర్యావరణాన్ని అందించవచ్చని తెలిపారు.గౌరవ అతిథి గురుమూర్తి శివకుమార్ మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఓరుగల్లు వన్యప్రాణి సంరక్షణ సంఘం, సుజాత విద్యానికేతన్ యాజమాన్యాన్ని అభినందించారు. సంఘ ప్రతినిధులు ఇందారం నాగేశ్వరరావు, చిలుపూరి శ్యామ్ సుందర్ శర్మలు మాట్లాడుతూ వన్యప్రాణుల రక్షణకు అడవులే ఆధారమని వివరించారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త శ్రీనివాస్, పాఠశాల ప్రతినిధి అకుతోట శాంతారామ్, ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణాచారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పర్యావరణాన్ని కాపాడతామని, అనవసర విద్యుత్ వినియోగాన్ని తగ్గించి భూమి గంట కార్యక్రమానికి మద్దతు ఇస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.

## పర్వతగిరి గ్రామ అంగడి వేలం రెండోసారి వాయిదా



**పర్వతగిరి, మార్చి 28 (ప్రజాజ్యోతి) :** పర్వతగిరి గ్రామ పంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న గ్రామ అంగడి (త్రైబజార్) వేలం మరోసారి వాయిదా పడింది. ఇప్పటికే ఒకసారి వాయిదా పడిన ఈ వేలాన్ని శనివారం రోజు తిరిగి నిర్వహించగా, ప్రభుత్వం నిర్ణయించిన అప్సెట్ ధర రాకపోవడంతో రెండోసారి వాయిదా వేయాల్సి వచ్చింది. శనివారం రోజు జరిగిన వేలం పాటలో మొత్తం 12 మంది పాటదారులు పాల్గొని పోటీగా ధరలు చెప్పినప్పటికీ, కనీస ధరకు చేరుకోలేకపోయారు. దీంతో వేలాన్ని ఈ నెల 31-03-2026 తేదీకి వాయిదా వేయడం జరిగినట్లు ఎంపీవో శేషు తెలిపారు. తదుపరి వేలంలో సరైన ధర లభించేలా మరియు మరింత మంది పాటదారులు పాల్గొనేలా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. పారదర్శకంగా వేలం ప్రక్రియ కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చీదురు శంకర్, ఉప సర్పంచ్ అనిత రమేష్, వార్డు సభ్యులు, పంచాయతి కార్యదర్శి రఘు, గ్రామ పంచాయతి సిబ్బంది పాల్గొనగా, గ్రామ ప్రజలు కూడా అధిక సంఖ్యలో హాజరై వేలం ప్రక్రియను వీక్షించారు.

## ఉపాధి కూలీలకు పెండింగ్ వేతనాలు

# వెంటనే చెల్లించాలి



**హసన్‌పర్తి, మార్చి 28 (ప్రజాజ్యోతి) :** ఉపాధి హామీ కూలీలకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని హనుమకొండ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం హసన్‌పర్తి మండలంలోని పలు గ్రామాల్లో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీల సమస్యలను తెలుసుకున్నారు. నాలుగు నెలలు గడిచినా తమ ఖాతాల్లో వేతనాలు జమ కాలేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ ఉపాధి కూలీలకు పని ప్రదేశాల్లో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. పనిచేసిన వారికి పదిహేను రోజుల్లోనే వేతనాలు చెల్లించాలని, కొలతలతో సంబంధం లేకుండా రోజుకు రూ.600 చెల్లించాలని, సంవత్సరానికి 200 పని దినాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా పని ప్రదేశాల్లో వైద్య పరికరాలు, తాగునీటి సౌకర్యం అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వేలు రజిత, తాళ్లపల్లి జయ, జోరుక మొగిలి, భారతక్క, వెంకటేశ్వర్లు, విజయ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## నాణ్యత ప్రమాణాలు పాటించాలి..

### డ్రైనేజీ పనులను పర్యవేక్షించిన మున్సిపల్ చైర్మన్ సునీల్, కమిషనర్ అంజయ్య..




**పరకాల, మార్చి 28, (ప్రజాజ్యోతి):** పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి చొరవతో టియుఎఫ్ఐడిసి ద్వారా మంజూరైనా నిధులతో 12,15,21,22వ వార్డులో ప్రభుత్వ ఆసుపత్రి ఏరియా,పిట్ట వాడ,నటరాజ్ టాకీస్ రోడ్డు,జయ డీలక్స్ రోడ్ ఏరియాలో నిర్మిస్తున్న నూతన డ్రైనేజీ పనులను మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్, మున్సిపల్ కమిషనర్ అంజయ్య పర్యవేక్షిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాణ్యతలో రాజీ పడకుండా పనులను పూర్తి చేయాలని సూచించారు. వారితోపాటు పట్టణ అధ్యక్షులు 19వ వార్డు కౌన్సిలర్ కొయ్యాడ శ్రీనివాస్ తో పాటుగా స్థానిక కౌన్సిలర్లు సుధమల్ల రమేష్,అల్లె దశరథశీ,బండి శ్రీధర్, కుక్కల విజయ్, కాంగ్రెస్ నాయకులు పొరండ్ల వేణు, గొడుగు నాగరాజు, ఆకుల శ్రీధర్ మున్సిపల్ ఏఈ రోహిత్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ఖురేషి,సూపర్వైజర్ శివ తదితరులు పాల్గొన్నారు.



## బిఎల్‌ఓలకు ఎస్ఐఆర్‌పై శిక్షణ

### మాస్టర్ ట్రైలర్ ఏకాంబరం

**రాయపర్తి మార్చి 28 ప్రజా జ్యోతి :** ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాయపర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో తహసిల్దార్ ఎం.శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండలంలోని బిఎల్ఓలకు ఎస్.ఐ.ఆర్‌పై శిక్షణ కార్యక్రమం మాస్టర్ ట్రైనర్ కే.ఏకాంబరం చే శనివారం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఎస్ ఐ ఆర్ కార్యక్రమం గురించి వివరించడం జరిగింది. బిఎల్ఓలు ఇంటింటికి వెళ్లి ఓటర్ల పూర్తి సమాచారం సేకరణపై శిక్షణ ఇవ్వడం జరిగింది. శిక్షణలో బిఎల్వోల సందేహాలకు సమాధానం వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల గిర్ధావార్ చంద్రమోహన్, అడిషనల్ గిర్ధవార్ సంధ్యారాణి, మండలంలోని జిపిఓ లు పాల్గొన్నారు.



## ఆపదలో అండగా అభినవ యూత్ సహాయం

భూదాన్ పోచంపల్లి, మార్చి 28 (ప్రజాజ్యోతి)
పట్టణ కేంద్రంలోని అభినవ యూత్ ఆధ్వర్యంలో పద్మనగర్ రైస్ మిల్ వద్ద నివసిస్తున్న మణికంఠ కుటుంబానికి సహాయం అందించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన తండ్రి చికిత్సలో ఉండటంతో కుటుంబ పోషణ



కష్టంగా మారగా, యూత్ సభ్యులు 3 నెలలకు సరిపడేలా 75 కిలోల బియ్యం, నిత్యావసరాలు మరియు మందులు అందజేశారు. ఈ సహాయం మరో 6 నెలలు కొనసాగిస్తామని యూత్ అధ్యక్షుడు జోగు రవీందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కార్యదర్శి వేముల నరేష్, కోశాధికారి వల్లలా బాలరాజు, క్రీడాల కార్యదర్శి బిజ్జ బాలకృష్ణ, దయాకర్, కాలనీ వాసులు రచ్చ కరుణాకర్, ఆడెపు రాజశేఖర్, కుసుమ సాయి, ఆడెపు భావనందు, మనీపూరి ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి లో హజ్ యాత్రికులకు టీకాలు మరియు,వైద్య పరీక్షలు

భువనగిరి,మార్చ్ 28(ప్రజాజ్యోతి)
యాదాద్రి భువనగిరి జిల్లా ఏరియా ఆసుపత్రిలో,హజ్ యాత్రికుల కోసం,ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన,టీకా కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్య శాఖ అధికారి, డాక్టర్ మనోహర్ ఆధ్వర్యంలో ప్రారంభిం చారు.ఈ





సందర్భంగా వారు మాట్లా డుతూ,హజ్ యాత్రికులు వివిధ వ్యాధుల నుండి రక్షణ పొందేందుకు ప్రభుత్వం తరపున ఈ టీకాలను అందిస్తున్నట్లు డాక్టర్ మనోహర్ తెలిపారుఅదే విధంగా వారి కి వైద్య పరీక్షలతో పాటు,ప్రయాణ సమయంలో మరియు అక్కడ తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలపై యాత్రికులకు అవసరమైన మార్గద ర్శకాలను అందించా మన్నారు.యాదాద్రి భువనగిరి,జిల్లా నుండి మొత్తం 14 మంది యాత్రి కులు హజ్ పర్యటనకు వెళ్తున్నారని,వారందరికీ పూర్తిస్థాయి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వెల్లడిం చారు.పవిత్ర మక్కా,మదీనా సందర్శనకు వెళ్తున్న యాత్రికులు,అల్లాహ్ అతిథులు' అని, వారికి సేవ చేయడం సంతోషంగా ఉందని డాక్టర్ మనోహర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డి ఐ ఓ డాక్టర్ రామకృష్ణ,డాక్టర్ వంశీ కృష్ణ,పబ్లిక్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ యాదాద్రి అధ్యక్షులు అహ్మద్ జమాల్ షరీఫ్ స్టాటిస్టికల్ అధికారి జిల్లా హజ్ కమిటీ సభ్యులు మహమ్మద్ గౌరీ తదితరులు పాల్గొన్నారు.

## పంపుల లోపంతో మూడు రోజుల పాటు మిషన్ భగీరథ నీళ్లు నిలిపివేత

మల్లేపల్లి, మర్చి 28,(ప్రజాజ్యోతి):
నాంపల్లి మండలం బట్లపల్లి (ఎస్‌డబ్ల్యూ లింగోటం) పంప్ హౌస్‌లోని 440 స్థాయి పంపుల బేరింగ్‌లు విరిగిపోవడంతో మిషన్ భగీరథ నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. దీంతో మూడు రోజుల పాటు




మిషన్ భగీరథ నీళ్లు నిలిచిపోనున్నాయి.దీంతో దేవరకొండ నియోజక వర్గం పరిధిలో మిషన్ భగీరథ నీళ్లు అందుకునే మండలాలకు అంతరాయం కలగనుంది. ముఖ్యంగా చింతపల్లి, కొండమల్లేపల్లి, దేవరకొండ, గుండ్లపల్లి, చందంపేట, నేరేడుగొమ్ము మండలాల్లో ప్రభావం కనిపించనుంది. ఈ కాలంలో త్రాగునీటి కొరత తలెత్తే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని సర్పంచులు ప్రతి గ్రామపంచాయతీలో ముందుగానే త్రాగునీటి నిల్వలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే అవస రమైన చోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.ప్రజలు నీటిని జాగ్రత్తగా వినియోగిస్తూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ విషయాన్ని మల్లేపల్లి ఉప విభాగ మిషన్ భగీరథ గ్రిడ్ డిప్యూటీ కార్యనిర్వాహక ఇంజనీరు వెల్లడించారు.

# కోదాడలో ఘనంగా 'రోడ్డు భద్రత, హెల్మెట్ వినియోగం' అవగాహన ర్యాలీ

**హెల్మెట్ ధరించండి, ప్రాణాలు కాపాడుకోండి**

**కోదాడ డిఎస్పీ శ్రీనివాస రెడ్డి**

**కోదాడలో ఘనంగా రోడ్డు భద్రత 'అలైవ్' అవగాహన ర్యాలీ**

**హెల్మెట్ ధరించండి,సురక్షితంగా ఇంటికి చేరండి.**

**వేగం కన్నా ప్రాణం మిన్న**

**ట్రాఫిక్ నియమాలు పాటిద్దాం, ప్రమాదాలను నివారిద్దాం**

**ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పోలీసుల వినూత్న కార్యక్రమం**

కోదాడ టౌన్, మార్చి 28 (ప్రజజ్యోతి):
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా కోదాడ పట్టణంలో రోడ్డు భద్రతపై భారీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కోదాడ పట్టణ మరియు ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన 'అలైవ్' రోడ్డు భద్రతా అవగాహన ర్యాలీ స్థానిక ప్రజలను, వాహనదారులను విశేషంగా ఆకట్టుకుంది.కోదాడ




పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని కోదాడ సబ్ డివిజనల్ డిఎస్పీ శ్రీనివాస రెడ్డి, పట్టణ ఇన్‌స్పెక్టర్ శివశంకర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ ర్యాలీ పట్టణ పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభమై ఖమ్మం క్రాస్ రోడ్డు మీదుగా రంగా థియేటర్ క్రాస్ రోడ్డు వరకు కొనసాగింది. ర్యాలీ పొడవునా పోలీసులు, పౌరులు హెల్మెట్లు ధరించి హెల్మెట్ ప్రాధాన్యతను వివరించారు.ఈ సందర్భంగా డిఎస్పీ శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం వల్ల అనుకోని రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయం నుండి రక్షణ పొందవచ్చని సూచించారు. "చాలావరకు ప్రమాదాల్లో తలకు తగిలే గాయాల వల్లే మరణాలు సంభవిస్తున్నాయి. కావున వాహనం నడిపే వారితో పాటు వెనుక కూర్చునే వారు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి" అని ఆయన స్పష్టం చేశారు.జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పిస్తున్నామని డిఎస్పీ తెలిపారు. ప్రతి పౌరుడు ట్రాఫిక్ నిబంధనలను స్వచ్ఛందంగా పాటించినప్పుడే ప్రమాద రహిత సమాజం సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. స్థానిక వ్యాపారులు, వాహనదారులు పోలీసుల సూచనలను పాటిస్తూ రోడ్డు భద్రతలో భాగస్వాములు కావాలని కోరారు.

### హెల్మెట్ ధరించని వాహనదారులపై కఠిన చర్యలు:

ఈ సందర్భంగా సిఐ శివ శంకర్ మాట్లాడుతూ,కోదాడ పట్టణంలో ట్రాఫిక్ నిబంధనల అమలును మరింత కఠినతరం చేయనున్నట్లు పట్టణ సిఐ శివ శంకర్ స్పష్టం చేశారు. శనివారం నిర్వహించిన 'అలైవ్' రోడ్డు భద్రతా అవగాహన ర్యాలీలో ఆయన పాల్గొని వాహనదారులకు కీలక హెచ్చరికలు జారీ



చేశారు.ఇకపై కోదాడ టౌన్ పరిధిలో హెల్మెట్ వాడకాన్ని తప్పనిసరి చేస్తామని తెలిపారు. "కేవలం అవగాహన కల్పించడమే కాకుండా, క్షేత్రస్థాయిలో నిబంధనలను పక్కాగా అమలు చేస్తాం.హెల్మెట్ లేకుండా ప్రయాణించే వారిపై కేవలం జరిమానాలతో సరిపెట్టం. నిబంధనలను పదేపదే అతిక్రమించే వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేయడానికి కూడా వెనుకాడబోము" అని ఆయన హెచ్చరించారు.ప్రమాదాల నివారణకు పోలీసులకు సహకరించాలని కోరుతూ, ప్రతి వాహనదారుడు తమ ప్రాణ రక్షణ కోసం స్వచ్ఛందంగా హెల్మెట్ ధరించాలని ఆయన సూచించారు. కోదాడ పట్టణాన్ని ప్రమాద రహిత జోన్‌గా మార్చేందుకు పోలీసు యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుందని, వాహనదారులు పోలీసులతో వాగ్వాదానికి దిగకుండా ట్రాఫిక్ నియమాలను గౌరవించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కోదాడ పట్టణ ఎస్సై బొలిశెట్టి సుధీర్, ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి పట్టణ పోలీస్ సిబ్బంది, ట్రాఫిక్ పోలీసులు, స్థానిక ప్రముఖులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## పోలీసుల కట్టుదిట్టమైన భద్రతలో ప్రశాంతంగా రథోత్సవం

### జైశ్రీరాం నినాదాలతో మార్మోగిన కొండ మల్లేపల్లి

కొండమల్లేపల్లి, మార్చ్ 28, ( ప్రజా జ్యోతి):
కొండమల్లేపల్లి చౌరస్తాలో ఉన్నటువంటి శ్రీ సీతారామచంద్ర మౌళీశ్వర అయ్యప్ప స్వామి దేవాలయంలోని సీతారామచంద్ర



స్వామి ఊరేగింపును ఆదివారం ఘనంగా నిర్వహించారు. సీతారామ స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమం భక్తి పారవశ్యంతో సాగింది.స్వామివారిని రథంపై ప్రతిష్ఠించి గ్రామంలోని నాలుగు రోడ్ల మీదుగా ఊరేగింపుగా తీసుకెళ్లగా భక్తులు హారతులు ఇస్తూ జైశ్రీరాం నినాదాలతో పాల్గొన్నారు. గ్రామం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, చైర్మన్, పూజారులు, కొండమల్లేపల్లి మండల కేంద్రానికి చెందిన ప్రజలు, గ్రామపంచాయతీ పాలకవర్గం, పరిసర గ్రామాల భక్తులు, యువకులు భారీగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ప్రత్యేకంగా ఈ రథోత్సవం సజావుగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహించడంలో మల్లెపల్లి సీఐ నవీన్ కుమార్,ఎస్సై అజ్మీరా రమేష్, అంగడిపేట ఎస్సై నరసింహ వారి సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు. భక్తుల రద్దీని సమర్థంగా నియంత్రిస్తూ, ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకున్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, భక్తులు ఆనందంగా, భక్తిశ్రద్ధలతో పాల్గొనేలా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.పోలీస్ శాఖ సిబ్బంది సమిష్టి కృషితో





ఈ కార్యక్రమం ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించబడినట్లు నిర్వాహకులు తెలిపారు. అలాగే విద్యుత్ శాఖ సహకారం కూడా విశేషంగా నిలిచింది.ఈ సందర్భంగా పోలీస్ శాఖ సేవలను భక్తులు, నిర్వాహకులు ప్రత్యేకంగా అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## వార్డు సభ్యుల తొలి విడత శిక్షణ విజయవంతం

భూదాన్ పోచంపల్లి, మార్చి 28 (ప్రజాజ్యోతి)
మండల పరిషత్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యుల తొలి విడత శిక్షణ శనివారం విజయవంతంగా ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ఎంపీడీఓ ఆర్. భాస్కర్, ఎంపీఓ ఎం.డి. మజీద్, సూపరింటెండెంట్ ఎ. సత్యనారాయణ రెడ్డి హాజరై, 11 గ్రామ పంచాయతీల వార్డు సభ్యులకు



ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. వారం రోజుల పాటు జరిగిన శిక్షణలో పంచాయతీ రాజ్ చట్టం, గ్రామాభివృద్ధి ప్రణాళికలు, నిధుల వినియోగంపై అవగాహన కల్పించినట్లు ఎంపీడీఓ తెలిపారు. రెండో విడత శిక్షణ సోమవారం నుంచి ప్రారంభం కానుందని అధికారులు వెల్లడించారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి


తుంగతుర్తి, మార్చి 28,(ప్రజా జ్యోతి):
పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పశుపోషకులు తప్పకుండా వేయించాలని జిల్లా పశువైద్య సహాయ సంచాలకులు డాక్టర్ బి వెంకన్న తెలిపారు.మండల కేంద్రంలో



గత నాలుగు రోజులుగా జరుగుతున్న జాతీయ పశు వ్యాధి నివారణ గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని శనివారం తనిఖీ చేసి మాట్లాడారు. గాలి కుంటి వ్యాధి సోకిన పశువులలో పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గుతుందని, రైతులు ఈ వ్యాధిని మొదటి దశలోనే గుర్తించి పశు వైద్య అధికారుల సలహాలు తీసుకుంటే పశువులను రక్షించుకోవచ్చు అని అన్నారు.తుంగతుర్తి గ్రామంలో ఇప్పటివరకు 1000 గాను 802 పశువులకు టీకాలు ఇవ్వడం జరిగింది మిగిలిన రైతులందరికీ కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. పశువులన్న ప్రతి రైతు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు డాక్టర్ బి.రవి ప్రసాద్,వి ఏ రవి, గోపాల మిత్రలు లింగయ్య, శ్రీను, గణేష్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పోలేపల్లి రాంనగర్ లో సీసీ రోడ్ల నిర్మాణం

చింతపల్లి మార్చి 28 (ప్రజాజ్యోతి):
చింతపల్లి మండలంలో పలు గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం ముమ్మరంగా సాగుతున్నాయి.నూతన సర్పంచులకు సీసీ రోడ్ల నిర్మాణంతో కొత్త ఉత్సాహం నెల కొంది. గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణంతో అంతర్గత రోడ్లకు ఇబ్బందులు లేకుండా పోయింది. చింత పల్లి మండల పరిధిలోని పోలేపల్లి రాంనగర్



గ్రామంలో 152 మీటర్ల పొడవున సర్పంచి దొంతగోని యాదమ్మ సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టారు.దీంతో గ్రామంలోని ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.ఒక్కప్పుడు వర్షం పడితే రోడ్లు బురదగా మారి నడవడానికే ప్రజలు ఇబ్బంది పడేవారు.ఇప్పుడు ప్రభుత్వం గ్రామాలకు నిధులు మంజూరు చేయడంతో గ్రామాల్లో పనులు ముమ్మరంగా సాగుతున్నట్లు సర్పంచి దొంతగోని యాదమ్మ తెలిపారు.

## కోదాడ ఎం.వి.ఐ కార్యాలయం ముందు లారీ యజమానుల ఉగ్రరూపం

### అర్ధనగ్న ప్రదర్శనతో హోరెత్తిన నిరసన

### క్యూఆర్ కోడ్ రేడియం స్టిక్కర్ల పేరిట జరుగుతున్న దోపిడీని వెంటనే అరికట్టాలి

### లారీ అసోసియేషన్ డిమాండ్

కోదాడ టౌన్,మార్చి 28(ప్రజా జ్యోతి):
రవాణా రంగంపై ప్రభుత్వం విధిస్తున్న భారానికి వ్యతిరేకంగా కోదాడలో లారీ యజమానులు కదం తొక్కారు. క్యూఆర్ కోడ్ రేడియం స్టిక్కర్ల విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం కోదాడ ఎం.వి.ఐ కార్యాలయం ముందు లారీ అసోసియేషన్ నాయకులు భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నిరసనకారులు తమ చొక్కాలు విప్పి, అర్ధనగ్నంగా ఖమ్మం-కోదాడ ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేయడం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది.ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త నిబంధనల వల్ల తమకు ఒంటిపై బట్టలు తప్ప మరేమీ మిగలడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బయట మార్కెట్‌లో అతి తక్కువ ధరకే నాణ్యమైన రేడియం స్టిక్కర్లు లభిస్తున్నప్పటికీ, ప్రభుత్వం కావాలనే ఒక జీవో తీసుకువచ్చి కొన్ని ఏజెన్సీల ద్వారా అధిక ధరలకు విక్రయిస్తూ లారీ యజమానులను, ఇతర వాహనదారులను తీవ్రంగా వేధిస్తోందని ఆరోపించారు. "ఇప్పటికే అనేక రకాల పన్నులు, డీజిల్ ధరలు, ఇతర ఖర్చులతో రవాణా రంగం కుదేలైంది. అనేక సమస్యలతో సతమతమవుతున్న మాపై, ఇప్పుడు ఈ క్యూఆర్ కోడ్ రేడియం స్టిక్కర్ల విధానాన్ని రుద్ది మరింత భారాన్ని మోపుతున్నారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ దోపిడీయే" అని వారు మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ దోపిడీని అరికట్టాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ భారీ నిరసన కార్యక్రమంలో కోదాడ లారీ అసోసియేషన్ అధ్యక్షులు తూనం కృష్ణ, సెక్రటరీ యలమందల నరసయ్య, రాష్ట్ర చైర్మన్ రామినేని శ్రీనివాసరావు, పెద్ది చంద్రమౌళి, కనగాల నాగేశ్వరరావు, లింగయ్య, గౌస్, బాబా తదితర నాయకులు మరియు అధిక సంఖ్యలో లారీ యజమానులు పాల్గొన్నారు.





# ఆర్మూర్ బరిలోకి కల్వకుంట్ల కవిత?

- వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే గా రంగంలోకి !
- ఆర్మూర్ అంటే ( ఏ ) సెంటిమెంట్ బిట్
- కొత్త పార్టీ ప్రకటించాగానే సర్వే ప్రారంభం
- బతుకమ్మజాగృతితోసూపరిచితురాలు
- బీసీ ఎస్సీ ఎస్టీ మైనర్టీ ప్రజలతో నే పార్టీ




తెలంగాణ జాగృతి



**ఆర్మూర్ ప్రజాజ్యోతి** ఆర్మూర్ నియోజకవర్గం లో కీ ఒక కొత్త కీలకమైన వ్యక్తి రాబోతున్నారు. వచ్చే ఎన్నికల్లోఆర్మూర్ నుండి పోటీ చేయాలనే ఆలోచన ఉన్నట్లు తెలుస్తుంది,?మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావ్ కూతురు కల్వకుంట్ల కవిత, వచ్చే నెల్లో కొత్తపార్టీ పెట్టబోతున్నారు. దానికోసం ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. మేధావి వర్గం తో చర్చలు జరిపి కొత్తపార్టీ పేరు అలాగే జెండా ను ఎజెండాను ప్రకటించాబోతున్నారు. పక్క ప్రణాళిక తో ముందడుగు వేస్తున్నారు. రాష్ట్ర లోనే ఒక కొత్త రాజకీయాలను సృష్టించాబోతున్నారు.అని తెలంగాణ జాగృతి కార్యకర్తలు జోష్ లో ఉన్నారు. ఆర్మూర్( ఏ ) సెంటిమెంట్ బిట్ ఆర్మూర్, మొదటి అక్షరం (ఏ)తో మొదలవుతుంది గనుక ఆర్మూర్ నుండి పోటీచేసే అవకాశం ఉంది తెలంగాణ పార్టీ ఏర్పాటు రోజు కూడ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆర్మూర్ కు మొదటి టికెట్ ప్రకటించారు. అదే సెంటిమెంట్ తో తండ్రి నేర్పిన రాజకీయ ఓనమాలు కూతురిగా కవిత కూడకొత్త పార్టీ ప్రకటించి 2029 లో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్మూర్ నుండి ఆమె పేరును ప్రకటించుకొనే అవకాశం ఉంది!

**ఆర్మూర్ సెగ్మెంట్ అవకాశం కల్పిస్తుందా?**

**ఉద్యమలకు ఊపిరిగా ఆర్మూర్**

కొత్త పార్టీ ప్రకటించాగానే ఆర్మూర్ నియోజకవర్గ రాజకీయాలు తారుమారు అయ్యే అవకాశలు ఉన్నాయ్ కల్వకుంట్ల కవితకు,ఆర్మూర్ నియోజకవర్గం లో మంచి పట్టు ఉంది జాగృతి కార్యకర్తలు కూడా చాలా జోష్ లో ఉన్నారు.నందిపేట్ లోని ఉమ్మెడ బద్గుణ వద్ద ఉన్న దేవాలయనికి ప్రతి సంవంత్సరం వచ్చి అక్కడ పూజలు చేస్తారు. అన్నదానం కూడా చేస్తారు. దైవహిక భక్తి అంటే ఆమెకు ఎంతో ఇష్టం నందిపేట్ మండలం లో ఉన్న ప్రజలతో ఆమెకు మంచి స్నేహం గౌరవం ఉంధి గనుక ఆర్మూర్ నియోజకవర్గం ఆమెకు అదృష్టం ఇస్తుందా ? పార్టీ ప్రకటించాగానే ఆర్మూర్ నియోజకవర్గం పై సర్వే చేయించి ముందుకువెళ్లేఆలోచనఉన్నట్లుతెలుస్తోంది అలాగేఆర్మూర్ లోని జాగృతి కార్యకర్తల ను ఇప్పటి నుండే కొత్త పార్టీ కొరకు చైతన్యం చేస్తున్నారు. కుల మతా బేధాలు లేకుండా ప్రతి వర్గ ప్రజలను కలుపుకొని కొత్త పార్టీ ని ముందుకు తీసుకెళ్లే ప్రయత్నలు మొదలుపెట్టారు. ఏదేమైనా ఆర్మూర్ నియోజకవర్గ రాజకీయ భవిష్యత్తు ఎవరికీ దక్కుతుందోవేచి చూడాలి.

## ఏప్రిల్ ఒకటో తేదీ నుండి ఆన్లైన్‌లో ఇసుక బుక్ చేసుకోవాలి



**ధర్పల్లి :మార్చ్/ 28 (ప్రజా జ్యోతి)** ధర్పల్లి మండల కేంద్ర0 ఎమ్మార్వో కార్యాలయం లో గతంలో అనుమతి లేకుండా డంపింగ్ చేసిన ఇసుకను జిల్లా కలెక్టర్ ఆదేశాల అనుసారం ఈరోజు వేలం పాట నిర్వహించగా 2 లక్షల రూపాయలు వచ్చినట్టు ఎమ్మార్వో తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ల ఆదేశాల అనుసారం ఇసుకను ఇక నుండి మన ఇసుక వాహనం అనే వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో బుక్ చేసుకోవాలని మండల ప్రజలకు సూచించారు. ఇట్టి ఇసుక రవాణా కు స్థానిక తాసిల్దార్, పంచాయతీ సెక్రెటరీ నోడల్ ఆఫీసర్గా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో డిటి ప్రవీణ్ కుమార్, ఆర్ ఐ రాజేశ్వర్, జి పి ఓ లు రాజారాం, గంగాధర్లు పాల్గొన్నారు.

ఇందల్వాయి మండలంలో ఇంధన నిలువపై

## ఎమ్మార్వో బాలయ్య సర్వే పెట్రోల్ డీజిల్ గ్యాస్ సరఫరా పరిస్థితిలపై సమక్ష





**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి) మార్చ్. 28** ఇందల్వాయి మండల కేంద్రంలో ఇంధన నీలువపై ఎమ్మార్వో బాలయ్య ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. మండలంలోని హెచ్పి భారత్ ఆర్టీసీ పెట్రోల్ బంకులలో పెట్రోల్ డీజిల్ నిల్వలు పరిస్థితిని పరిశీలించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సరిపడా నిల్వలు ఉన్నాయా అనే అంశాన్ని తెలుసుకున్నారు. అనంతరం గ్యాస్ సిలిండర్ల నిల్వపై కూడా సమీక్ష చేపట్టారు భారత్ గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులతో మాట్లాడి వినియోగదారులకు సరిపడా సిలిండర్లు సక్రమంగా జరుగుతుందా అని విచారించారు ఏజెన్సీ యజమాన్యం తెలిపిన వివరాల ప్రకారం బుక్ చేసుకున్న వినియోగదారులకు గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నామని ప్రస్తుతం అదనంగా 26 సిలిండర్ నిల్వలు ఉన్నాయని వెల్లడించారు. ఈ సర్వే తో మండలంలోని ఇంధన గ్యాస్ సరఫరా పరిస్థితిలపై అధికారులు స్పష్టత పొందారు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని ఎమ్మార్వో బాలయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ప్రజలు పెట్రోల్ బంక్ యజమానులు గ్యాస్ ఏజెన్సీ యజమానులు పాల్గొన్నారు

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

- ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి ప్రతినిధి మార్చి 28. (ప్రజాజ్యోతి)** మద్నూర్ మండలం పరిధిలోని శివారులో సుమారు 20 ఎకరాల విస్తీర్ణంలో



నిర్మించబడుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పనుల పురోగతిని ప్రత్యక్షంగా పరిశీలించి, గ్రౌండింగ్ నిర్మాణ తీరు పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. పనులు నాణ్యతా ప్రమాణాలకు అధికారులకు



సూచించారు.అలాగే, విద్యార్థులకు ఆధునిక సౌకర్యాలు కలిగిన ఉత్తమ విద్యా వాతావరణాన్ని కల్పించేలా స్కూల్ నిర్మాణం చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. నిర్మాణంలో ఎటువంటి లోపాలు లేకుండా, నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఈఈ సోషల్ వెల్ఫేర్ అధికారి అశోక్, డీఈఓ రాజు, ఎమ్మార్వో, ఎంపీడీవో సంబంధిత శాఖల అధికారులు, కాంట్రాక్టర్లు ఈ తనిఖీలో పాల్గొన్నారు.

# మాభూమి మాకు కావాలి





**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి) మార్చ్. 28** ఇందల్వాయి మండలంలోని గన్నారం గ్రామంలో ఉన్న మాదిగ వర్గానికి చెందిన దళితుల భూమిని గత 15 రోజుల క్రితం ఇన్చార్జిగా వచ్చిన ఎమ్మార్వో లంచం తీసుకొని మా భూమిని మాకు కాకుండా చేసిన ఎమ్మార్వో ను వెంబడి సస్పెండ్ చేయాలని అధికారులు కలిసి మెమొరండం ఇవ్వడమైనది ఈ విషయం తెలుసుకొని తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్రాములు, రాష్ట్ర కమిటీ సభ్యులు కొత్త నర్సింలు సంఘం గ్రామ నాయకులు మహేష్, నర్సింలు . కలిసి భూమి వద్దకు వెళ్లి వెంకట్రాములు మాట్లాడుతూ... 856 సర్వే నెంబరులో 7ఎకరాల 2 గుంటల భూమి గత నాలుగు దశాబ్దాలుగా దళితుల ఆధీనంలో ఉన్నది. పైగా గ్రామ అభివృద్ధి కమిటీ రూపంలో ఉన్న పెత్తందారులు అనేకమార్లు దౌర్జన్యం - దాడులు చేశారు. లక్ష రూపాయలు పెట్టి రోడ్డు కూడా వేసి ఇచ్చారు కనీసం విశ్వాసం లేకపోగా అధికారులతోటి దౌర్జన్యం చేపిస్తూ ట్రెస్ పాస్ బోర్డులు కూడా తగిలించారు. ఇది సరైనది కాదు. మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్గా ఉన్న ఎమ్మార్వో గారు పెద్దపెద్ద మాటలు కూడా అన్నారు ప్రభుత్వ భూమిని ఇంకా పేదలు ఎవరైతే ఉన్నారో వారికి ఇవ్వాలి తప్ప వారి చేతుల నుంచి గుంజుకోవడం సరైనది కాదు. పైగా ఎమ్మెల్యే ఫిర్యాదు చేస్తే ప్రజల పక్కన మాట్లాడాల్సింది పోయి ఎమ్మెల్యే మాభూమి మీకు ఏందుకు ఇవ్వాలి అనటం ఎమ్మెల్యే అలా మాట్లాడటం సరైనది కాదు. ప్రభుత్వ భూమి ప్రజలదే ఇవాళ మీరు ఉంటారు రేపు ఇంకొకరు ఉంటారు ఎల్లుండి ఇంకొకళ్ళు ఉంటారు తప్ప ప్రజలు భూమి శ్రేష్టంగా ఉంటారు. ఆ ప్రభుత్వ భూమి వారికే చెందాలి. ఒకసారి ఎమ్మెల్యే కోనే రంగారావు సిఫార్సులను చూస్తే మంచిదని హితవు పలికారు. పేద ప్రజలకు చెందిన 856 సర్వే నెంబర్లో ఉన్న గన్నారం గ్రామ పంచాయతీలోని భూమిని దళితులకు చెందినంత వరకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పోరాటం చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో దోమకొండ మహేష్, నర్సింలు. రంజిత్. రవి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం గన్నారం కార్మిక కమిటీ అధ్యక్షుడు. పాల్గొన్నారు

## కట్టుదిట్టమైన పోలీసు భద్రత మధ్య పదవ తరగతి పరీక్షలు

- పరీక్షా కేంద్రాలను స్వయంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర





**కామారెడ్డి ప్రతినిధి మార్చి 28. (ప్రజాజ్యోతి)** పదవ తరగతి వార్షిక పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో, కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జెడ్పీ బాయ్స్ హై స్కూల్ మరియు జీవధాన్ హై స్కూల్ పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర,స్వయంగా సందర్శించి, అక్కడి ఏర్పాట్లు మరియు భద్రతా చర్యలను సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తును ఎస్పీ తనిఖీ చేసి, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ఎటువంటి అంతరాయం లేకుండా సజావుగా కొనసాగుతున్నట్లు నిర్ధారించుకొని, భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని పోలీసు అధికారులకు సూచించారు.పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 163163 బి.ఎన్.ఎస్ సెక్షన్ కచ్చితంగా అమల్లో ఉండేలా చూడాలని, అనవసరంగా గుమిగూడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల భద్రతకు ఎటువంటి విఘాతం కలగకుండా ప్రతి కేంద్రం వద్ద కట్టుదిట్టమైన భద్రత కొనసాగించాలని స్పష్టం చేశారు.అలాగే పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణతో పాటు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని పోలీసు సిబ్బందికి సూచించారు.విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ ఎస్‌హెచ్ఓ నరహరి మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# జీతాలు లేక జీవనోపాధి సంక్షోభం

- ఆశా వర్కర్ల ఆవేదన ఆకాశాన్ని తాకింది
- రెండు నెలల బకాయిలు వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి

**కామారెడ్డి, రూరల్ మార్చి 28 (ప్రజా జ్యోతి):** గ్రామీణ ఆరోగ్య వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న ఆశా వర్కర్లు గత రెండు నెలలుగా జీతాలు రాక తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయారు. కుటుంబ పోషణ కూడా కష్టసాధ్యంగా మారి, వారి బతుకుదెరువు ఆగోమ్యచరంగా మారిందని వారు వాపోతున్నారు. ప్రభుత్వానికి అండగా నిలుస్తూ ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నప్పటికీ, తమకు రావాల్సిన వేతనాలు ఆలస్యమవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆశా వర్కర్లు ప్రతి రోజూ గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి గర్భిణీ స్త్రీల ఆరోగ్య పర్యవేక్షణ, చిన్నారుల టీకాలు, పోషకాహారంపై అవగాహన, వివిధ ఆరోగ్య కార్యక్రమాల అమలు వంటి బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తున్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో వారే ప్రధాన ఆధారం. ఇంతటి కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నప్పటికీ, జీతాలు సమయానికి అందకపోవడం వారి జీవితాలను సంక్షోభంలోకి నెట్టివేసింది. గత రెండు నెలలుగా వేతనాలు అందకపోవడంతో ఆశా వర్కర్లు అప్పులు చేసి రోజువారీ ఖర్చులను నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడింది. కొందరు తమ పిల్లల చదువుల ఖర్చులు భరించలేక ఇబ్బందులు పడుతుండగా, మరికొందరు ఇంటి అద్దెలు, విద్యుత్ బిల్లులు చెల్లించలేక ఆందోళన చెందుతున్నారు. కుటుంబ సభ్యుల వైద్య అవసరాలు కూడా తీరక, అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు చెబుతున్నారు. కరోనా మహమ్మారి వంటి క్లిష్ట సమయంలో కూడా ప్రాణాలకు తెగించి సేవలు అందించిన ఆశా వర్కర్లు, ఇప్పుడు తమకే సరైన గుర్తింపు లేకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పట్లో ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ముందుండి పనిచేసిన తమ సేవలను ప్రభుత్వం గుర్తించి, కనీసం జీతాలను సమయానికి చెల్లించాలని వారు కోరుతున్నారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రెండు నెలల బకాయి జీతాలను విడుదల చేయాలని ఆశా వర్కర్లు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. జీతాలు ఆలస్యమవడం వల్ల తమపై పడుతున్న ఆర్థిక భారాన్ని ప్రభుత్వం అర్థం చేసుకుని, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అలాగే, తమకు స్థిరమైన వేతన విధానం అమలు చేయాలని, జీతాలు ప్రతి నెలా సమయానికి అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. తమ సేవలకు తగిన గౌరవం ఇవ్వడంతో పాటు, కనీస భద్రతా సదుపాయాలు కల్పించాలని కూడా డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం తమ సమస్యలను పట్టించుకోకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని ఆశా వర్కర్లు హెచ్చరిస్తున్నారు. అవసరమైతే నిరసనలు, ర్యాలీలు నిర్వహించి తమ హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే బాధ్యతను నెరవేర్చుతున్న ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం అత్యవసరంగా పరిష్కరించి, వారికి న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు కూడా అభిప్రాయపడుతున్నారు. వారి సేవలను గుర్తించి, కనీసం సమయానికి జీతాలు చెల్లించడం ద్వారా వారికి ఆత్మవిశ్వాసం కల్పించాలని కోరుతున్నారు.

ప్రత్యేక ప్రతిభా పురస్కారం

## అందుకున్న కంజర ప్రిన్సిపాల్







**ఇందల్వాయి( ప్రజా జ్యోతి) మార్చ్ 28** ఇందల్వాయి. మోపాల్ మండల్ కేంద్రంలోని ఎడ్యుకేషనల్ సమ్మిట్ లో హెచ్ఎంటీవీ హాన్స్ ఇండియా వారు పచ్చదనం, పరిశుభ్రత, పారిశుద్ధ్యం పాటించడంలోనూ నాణ్యమైన ఆహారం అందించడంలోనూ 18 పాఠశాలల్లో కంజర గురుకుల పాఠశాలను ఎంపిక చేసి, రోడ్లు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి చేతులమీదుగా ప్రత్యేక ప్రతిభా పురస్కారం అందుకోవడం చాలా గర్వకారణంగాను సంతోషంగానూ ఉందని కంజర కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి విజయ లలిత గారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ గుర్తింపు మమ్ములను నాణ్యమైన విద్యను అందించడంలో విద్యార్థుల సమగ్ర అభివృద్ధిని సాధించడంలో మరింత శ్రేష్టత కోసం కృషి చేయడానికి ప్రేరణ ఇచ్చిందని, ఈ గౌరవం మా సంస్థ మొత్తానికి గొప్ప ప్రోత్సాహకం స్ఫూర్తిదాయకమైనదని వారు తెలియజేశారు. ఇంతటి మహత్తహర విజయాన్ని సాధించిన కంజర పాఠశాలను అత్యున్నత స్థానంలో నిలిపిన ప్రిన్సిపాల్ మేడమ్ గారికి తమ పాఠశాల ఎస్వీపీ రూపాని, జెవిపి సునీత, సీనియర్ పిడి ఉదయశీల ఉపాధ్యాయునీ ఉపాధ్యాయేతర బృందం, విద్యార్థినులు వారి తల్లితండ్రులు ప్రత్యేక అభినందనలు తెలపడం జరిగింది.

పదవ తరగతి

## పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రతినిధి మార్చి 28. (ప్రజాజ్యోతి)** శనివారం మద్నూర్ మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల



లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్ష వ్రాస్తున్న విద్యార్థుల హాజరు శాతం, సౌకర్యాల పై విద్యా శాఖ అధికారి రాజు ను అడిగి తెలుసుకొని, పరీక్షా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్ ను పరిశీలించి విద్యార్థుల ఆరోగ్య , భద్రత దృష్ట్యా వైద్య సిబ్బంది, అవసరమైన మెడిషన్ ను అందుబాటులో ఉంచాలని తెలిపారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# తూప్రాన్ గీతా స్కూల్‌కు రాష్ట్ర స్థాయి గౌరవం



**తూప్రాన్ ప్రజాజ్యోతి మార్చి 28:** మెదక్ జిల్లా తూప్రాన్‌లో విద్యా సేవల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన గీతా స్కూల్ యాజమాన్యానికి ప్రతిష్టాత్మకమైన విద్యా పురస్కారం లభించింది. ఈ అవార్డును హెచ్ఎంటీవీ మరియు హన్స్ ఇండియా సంస్థలు సంయుక్తంగా అందజేశాయి. మూడున్నర దశాబ్దాలుగా నాణ్యమైన విద్య, ఆధునిక సదుపాయాలు, విలువలతో కూడిన బోధన, విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం వంటి అంశాల్లో గీతా హై స్కూల్ చేసిన సేవలను గుర్తించి ఈ గౌరవం దక్కింది. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లి ఆర్టీసి కళాభవన్‌లో జరిగిన వేడుకలో రాష్ట్ర రవాణా ౘ సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ రామాంజనేయులు, చైర్‌పర్సన్ ఉష, డైరెక్టర్ భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు, ప్రిన్సిపాల్‌లు, ఉపాధ్యాయులు స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు.

# లోక్ అదాలత్‌తో సత్వర న్యాయం

– న్యాయమూర్తి హేమలత పిలుపు




**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** కోర్టుల చుట్టూ తిరుగుతూ కాలాన్ని, ధనాన్ని వృధా చేసుకోకుండా 'రాజీయే రాజమార్గం'గా మలుచుకోవాలని నర్సాపూర్ జూనియర్ సివిల్ జడ్జి, న్యాయమూర్తి హేమలత అన్నారు. శనివారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులు సుదీర్ఘ కాలం కోర్టుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా తక్కువ సమయంలోనే సత్వర న్యాయం పొందవచ్చనీ తెలిపారు. లోక్ అదాలత్‌లో వెలువడే తీర్పు అంతిమమని, దీనిపై మరెక్కడా అప్పీలుకు అవకాశం ఉండదని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు క్షణికావేశంలో గొడవపడి కేసులు నమోదు చేసుకోవడం వల్ల విలువైన సమయం వృధా అవుతుందని, పంతాలకు పోకుండా ఇరువర్గాలు రాజీ కుదుర్చుకోవాలని సూచించారు. రాజీ పడదగ్గ కేసులలో ప్రేమానురాగాలతో కలిసి ఉ ఒడటమే ఉత్తమమని హితవు పలికారు. ఏపీపీ రాఘవేందర్, ఏజీపీ శ్రీధర్ రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, బెంచ్ మెంబర్ మధుశ్రీ శర్మ, న్యాయవాదులు స్వరూప రాణి, అంజిరెడ్డి, శ్రీనివాస్, సత్యనారాయణ, సుధాకర్, ఆనంద్ కుమార్, బ్యాంకు మేనేజర్లు, కోర్టు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సర్కారు చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు!

– ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల ప్రవేశాలను పెంపొందించడమే లక్ష్యంగా శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. '99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా ప్రిన్సిపల్ హుస్సేన్ సూచనల మేరకు వైస్ ప్రిన్సిపల్ సమీరా నజ్మీన్, ఐక్యూఏసీ సమన్వయకర్త ఆదెప్ప అధ్వర్యంలో కళాశాల అధ్యాపకులు చిన్నచింతకుంట, పెద్దచింతకుంట, సీతారాంపూర్ గ్రామాల్లో పర్యటించి ఇంటర్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేసిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ కళాశాలలో ఉన్న వసతులు, నాణ్యమైన బోధన గురించి వివరించారు. ప్రైవేటు సంస్థలకు వెళ్లి ఆర్థికంగా ఇబ్బంది పడకుండా, సర్కారు కళాశాలలో చేరి తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని అధ్యాపకులు కోరారు. రవికుమార్, మహేందర్ రెడ్డి, రాజు, రాములు, ప్రభాకర్ పాల్గొన్నారు.

### ది జైన్ ఇంటర్నేషనల్‌కు

# ఉత్తమ రెసిడెన్షియల్ క్యాంపస్ అవార్డు




**తూప్రాన్ ప్రజాజ్యోతి మార్చి 28:** హన్స్ ఇండియా ఎడ్యుకేషన్ అవార్డ్స్ 2026లో భాగంగా, రెసిడెన్షియల్ విద్యలో విశిష్టతను ప్రదర్శించిన ది జైన్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు తెలంగాణలో ఉత్తమ రెసిడెన్షియల్ క్యాంపస్ అవార్డు ప్రదానం చేయబడింది. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, నాణ్యమైన విద్యా విధానం మరియు ఆధునిక సదుపాయాల కలయికతో ఈ గుర్తింపు లభించింది. హైదరాబాద్‌లోని బాగ్‌లింగంపల్లి ఆర్టీసి కళాభవన్‌లో జరిగిన అవార్డుల కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా ఈ పురస్కారం అందజేయబడింది. ఈ సందర్భంగా పాఠశాల తరఫున అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ దక్షిణామూర్తి, ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి అవార్డును స్వీకరించారు. అకడమిక్ ప్రగతి, అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులు, విలువల ఆధారిత బోధనతో పాటు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ప్రాధాన్యతనిచ్చే విధానానికి ఈ అవార్డు ఒక నిదర్శనంగా నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

# లోక్ అదాలత్‌తో త్వరిత పరిష్కారం

– జిల్లా జడ్జి సాయి రమాదేవి సూచన




**సిద్దిపేట, మార్చి 28, (ప్రజాజ్యోతి):** లోక్ అదాలత్‌ల ద్వారా వన్ టైం సెటిల్మెంట్ చేసుకొని కేసులను త్వరగా పరిష్కరించుకోవాలని జిల్లా జడ్జి కె. సాయి రమాదేవి కక్షిదారులకు సూచించారు. శనివారం జిల్లా కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన లోక్ అదాలత్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్, చెక్ బౌన్స్, కుటుంబ తగాదాలు వంటి కేసులను పరస్పర సమ్మతితో పరిష్కరించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ రాజీ మార్గం రాజమార్గమన్నారు. సంవత్సరాల పాటు కోర్టుల చుట్టూ తిరగకుండా, తక్కువ సమయంలో సమస్యలకు పరిష్కారం పొందే అవకాశం లోక్ అదాలత్‌ల ద్వారా లభిస్తుందని తెలిపారు. దీంతో సమయం, ఖర్చు రెండూ ఆదా అవుతాయన్నారు. ఈ సంవత్సరం తొలి లోక్ అదాలత్ సందర్భంగా జిల్లా కోర్టులో 7 బెంచ్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హుస్నాబాద్, గజ్వేల్, చేర్యాల కోర్టుల్లో కూడా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, పోలీస్ అధికారులు, బ్యాంకర్లు, కక్షిదారులు పాల్గొన్నారు.

# 2.62 లక్షలకు కుకునూర్ పల్లి తైబజార్ వేలం



**కొండపాక మార్చి 28( ప్రజాజ్యోతి):–** మండల కేంద్రంలోని కుకునూర్ పల్లి గ్రామ పంచాయతీ తైబజార్ వేలం శనివారం నిర్వహించారు. సర్పంచ్ మల్లం కనుకవ్వ ఐలయ్య, ఎంపీఓ నాగభూషణం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేలంలో జగదేవ్‌పూర్‌కు చెందిన నాచారం కనకయ్య రూ. 2.62 లక్షలకు తైబజార్‌ను దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వప్న రెడ్డి, ఉప సర్పంచ్ దోంతి సత్యం, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# పటిష్టంగా యాసంగి వరి ధాన్యం కొనుగోలు

- యాసంగికి 4'45'466 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణే లక్ష్యం
- జిల్లాలో 413 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు
- ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనాలి
- ధాన్యం కొనుగోలులో నాణ్యత ప్రమాణాలు పాటించాలి
- ధాన్యం కొనుగోలులో రైతులు దళారులను ఆశ్రయించ వద్దు
- అకాల, వడగండ్ల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్






**మెదక్ (ప్రజాజ్యోతి) మార్చి 28 :** యాసంగి వరి ధాన్యం కొనుగోలుకు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారుల ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సివిల్ సప్లై, వ్యవసాయ, పోలీస్, గ్రామీణ అభివృద్ధి, రెవెన్యూ, రవాణా, రైస్ మిల్లర్ అసోసియేషన్ యాజమా న్యాలతో యాసంగి వరి ధాన్యం కొనుగోలుపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడు తూ.. ధాన్యం కొనుగోలు లో రైతులు దళారులను ఆశ్రయించవద్దన్నారు. ప్రభుత్వశీ ఒక క్వింటాల్ ఏ గ్రేడ్ ధాన్యానికి 2,389 ,సాధారణ రకానికి 2,369 గా నిర్ణయించింద న్నారు. ఏప్రిల్ 1 నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలు పెద్ద ఎత్తున ప్రారంభించాలని పిలుపునిచ్చారు. యాసంగి సీజన్ కు 4'45'466 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడానికి లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. జిల్లావ్యాప్తంగా 413 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అందులో ఐకెపి 154, పిఎసిఎస్ 224, డీసీఎంఎస్ 9, ఎఫ్ పి ఓ 26 , మొత్తం 413 కేంద్రాలు ప్రారంభం కానున్నాయి అన్నారు. రైతుల వద్ద ధాన్యాన్ని చివరి గింజ వరకు కొంటామన్నారు. ధాన్యం కొనుగోలులో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. వడగండ్లు, అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. సరైన తేమశాతాన్ని నమోదు చేసి, ట్యాబ్ ఎంట్రీ చేయాలన్నారు. ప్యాడి క్లీనర్లు అందుబాటులో ఉన్నాయని, ప్యాడి క్లీనలలో సమస్యల తలెత్తితే ఉన్నత అధికారులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్, మెదక్ ఆర్డిఓ రమాదేవి, గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి... దేవ్ కుమార్.. జిల్లా సివిల్ సప్లై అధికారి. నిత్యానంద్ , సివిల్ సప్లై మేనేజర్. జగదీష్. ట్రాన్స్పోర్ట్ అధికారినీ.. శ్రీలేఖ తదితరులు పాల్గొన్నారు.

# సెన్సెస్ ఫీల్డ్ ట్రేనర్స్ కు జిల్లా స్థాయిలో శిక్షణ

- 26 మంది క్షేత్రస్థాయి శిక్షకులు
- కలెక్టరేట్ ఆఫీసులో సెన్సెస్ ఫీల్డ్ ట్రేనర్స్ కుశిక్షణ ఉద్దేశించి మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ నగేష్
- జనాభా లెక్కంపు ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి
- అదనపు కలెక్టర్ నగేష్





**మెదక్ (ప్రజాజ్యోతి) మార్చి 28 :** జనగణన – 2027 ఫేస్ – 1 గృహాల జాబితా, గృహ గణన నిర్వహణలో భాగంగా , సెన్సెస్ ఫీల్డ్ ట్రేనర్స్ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం, ఈ శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ హాజరై, వారికి జనగణనపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. జనగణన నాణ్యత క్షేత్రస్థాయి కార్యకర్తలపైనే ఆధారపడి ఉంటుందని వారికి సమర్థవంతంగా శిక్షణ ఇవ్వాలని ఆమె ఫీల్డ్ టీమ్‌లను కోరారు. క్షేత్రస్థాయి సిబ్బందికి శిక్షణ ఇచ్చే బాధ్యత వారిపైనే ఉంటుంది కాబట్టి, శిక్షణా మాడ్యూల్‌ను సమర్థవంతంగా అర్థం చేసుకోవాలని జనాభా గణన ప్రక్రియ సమయంలో వారు సజావైన సమన్వయాన్ని కూడా పాటించాల్సి ఉంటుందన్నారు.

### డిహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శిగా

# కనుకుంట్ల శంకర్ ఏకగ్రీవ ఎన్నిక



**సిద్దిపేట అర్బన్, మార్చి 28, (ప్రజా జ్యోతి):** భారత కమ్యూనిస్టు పార్టీ ( అనుబంధ ప్రజా సంఘం దళిత హక్కుల పోరాట సమితి సిద్దిపేట జిల్లా కార్యదర్శిగా కనుకుంట్ల శంకర్, అధ్యక్షుడిగా బోనగిరి రూపేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డి.హెచ్.పి.ఎస్ జిల్లా రెండవ మహాసభ హుస్నాబాద్ పట్టణంలోని అనబేరీ–– సింగిరెడ్డి అమరుల భవనంలో శనివారం నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా డి.హెచ్.పి.ఎస్ రాష్ట్ర కార్యదర్శి మారుపక అనిల్ కుమార్ హాజరయ్యారు. సమావేశంలో నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యదర్శి కనుకుంట్ల శంకర్, అధ్యక్షుడు బోనగిరి రూపేష్ మాట్లాడుతూ జిల్లాలో దళితులపై జరుగుతున్న దాడులు, అలాగే ప్రభుత్వాల దళిత వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ మహాసభలో కనుకుంట్ల శంకర్, బోనగిరి రూపేష్, బోనగిరి శంకర్, బిచాల శ్రీనివాస్, బోనగిరి శ్రవణ్‌లను ఆఫీస్ బేరర్స్‌గా ఎంపిక చేయగా, మరో 15 మందిని కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకున్నారు. తమ ఎన్నికకు సహకరించిన సీపీఐ జిల్లా, రాష్ట్ర నాయకత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

### ఆధునిక పరిజ్ఞానంతో

# ఉద్యాన పంటలు సాగు చేస్తే రైతులకు లాభాలు

– ఉపకులపతి డాక్టర్ దండ రాజిరెడ్డి




**ములుగు,మార్చి 28 (ప్రజాజ్యోతి** ఆధునిక పరిజ్ఞానంతో ఉద్యాన పంటలు సాగు చేస్తే ఖర్చులు తగ్గి లాభాలు వస్తాయని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయ ఉ పకులపతి డాక్టర్ దండ రాజిరెడ్డి పేర్కొన్నారు. శనివారం తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్రం పరిధిలోని షెడ్యూల్ కులాల ఉప ప్రణాళిక కింద రైతు విజ్ఞాన యాత్రను ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ ఉద్యాన ఆధారిత పరిశ్రమలు నెలకొల్పేందుకు పరిశ్రమలు ఎదురుచూస్తూ ఉండడంతో భవిష్యత్తులో ఉద్యాన పంటలకు మరింత ఆదరణ లభించే అవకాశాలు ఉన్నాయని అన్నారు. పెద్దపల్లి జిల్లాకు చెందిన40 మంది రైతులు కెవికె కోఆర్డినేటర్ డాక్టర్ వెంకట రమేష్ నేతృత్వంలో రైతుల బృందం మహారాష్ట్రలోని బారామతి జిల్లాలో గల కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించి అక్కడ వాళ్లు పంటల దిగుబడుల కోసం ఏ పద్ధతిని అను సరిస్తున్నారు అనే విషయాన్ని, ఆర్థిక పరిజ్ఞానాన్ని, అవగాహన పెంచు కునేందుకు బయలుదేరినట్లు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా మేలైన వర్షాల వల్ల వరి, పత్తి పంటలను రైతులు అధికంగా సాగు చేస్తున్నారని,ఎల్ నినో నేపథ్యంలో అన్ని పంటలతో పోలిస్తే కూరగాయలు సాగే తక్కువ నీటితో ఎక్కువ పంట సాగు చేయడం సాధ్యమన్నారు గోదావరి, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పరిధిలోని భూములు సారవంతంగా ఉ ఒడడం నీటి లభ్యత పుష్కలంగా ఉండడంతో ఈ ప్రాంతంలో కూరగాయల సాగు లాభదాయకమని ఉపకులపతి తెలిపారు. ఉద్యాన పంటలపై రైతులు రసాయన పురుగుమందుల అవశేషాలు తగ్గించేందుకు స్థానికంగా లభించే వనరులతో జీవ సిలీంద్ర నాశనాలు,జీవన ఎరువులు తయారు చేసుకుని వాడుకోవచ్చని తెలిపారు. వేసవి కాలంలో ఎక్కువ విస్తీర్ణంలో తక్కువ నీటితో అధిక పంటలు సాగు చేసుకోవచ్చని,సాంప్రదాయ మూస ధోరణి పద్ధతులకు భిన్నంగా ఆధునిక పరిజ్ఞానాన్ని రైతులు అందిపుచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీన్ డా చీనా, డా సురేష్ కుమార్, డా వీరాంజనేయులు, కెవికె కోఆర్డినేటర్ డా రమేష్, ప్రొఫెసర్ సైదయ్య, రైతులు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

# గోడకూలి వృద్ధుడి మృతి



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** ప్రమాదవశాత్తు ఇంటి గోడ కూలి తలకు తీవ్ర గాయమైన ఓ వృద్ధుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. నర్సాపూర్ పట్టణానికి చెందిన సయ్యద్ ఖాజామియా (65) కూరగాయల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నెల 17న సాయంత్రం భారీ ఈదురుగాలులు వీస్తుండగా, ఇంటి వరండా తలుపులు వేసేందుకు ఆయన బయటకు వచ్చారు. ఆ సమయంలో ఒక్కసారిగా గోడ తలపై పడటంతో తీవ్ర రక్తస్రావమైంది. కుటుంబ సభ్యులు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి, అనంతరం మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం మధ్యాహ్నం ఖాజామియా మృతి చెందారు. మృతుడి సోదరుడు సయ్యద్ మొయినుద్దీన్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

## ఉదారత చాటిన సామాజిక కార్యకర్త

– అంత్యక్రియలకు ఆర్థిక సాయం



**సిద్దిపేట, మార్చి 28(ప్రజాజ్యోతి):–** చెట్టంత కొడుకును కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబానికి తక్షణ కార్యక్రమాలకు అండగా నిలిచారు సామాజిక కార్యకర్త గాదగోని చక్రధర్ గౌడ్. శనివారం నాడు సిద్దిపేట పట్టణంలోని కేసీఆర్ నగర్ (డబుల్ బెడ్‌రూమ్) కి చెందిన రాచం రాజు (చంటి) అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం కాలనీ వాసులు సామాజిక కార్యకర్త చక్రధర్ గౌడ్ దృష్టికి తీసుకువెళ్లగా స్పందించి ఆర్థిక సాయాన్ని అందించారు. కొడుకుని కోల్పోయిన పుట్టెడు దుఃఖంలో ఉన్న నిరుపేద కుటుంబానికి తక్షణ సహాయం క్రింద అంత్యక్రియలకు పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించారు.

## మల్లన్నను దర్శించుకున్న గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్




**కొమురవెల్లి, మార్చి 28 (ప్రజా జ్యోతి):–** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి ఆలయాన్ని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఒంటేరు నరేందర్ రెడ్డి శనివారం కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు అర్చకులు పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు, శేష వస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కుటుంబ సభ్యులతో కలిసి మల్లన్న స్వామిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.

## పదవ తరగతి పరీక్షలు సజావుగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**




**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 28 (ప్రజా జ్యోతి) :** పదవ తరగతి పరీక్షలను ఎటువంటి అవాంతరాలు లేకుండా సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ అధికారులకు ఆదేశించారు. శనివారం నిర్వహించిన పదవ తరగతి పరీక్షల సందర్భంగా కలెక్టర్ ఆకస్మికంగా జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలోని పరీక్ష కేంద్రాన్ని సందర్శించారు. పరీక్షల నిర్వహణ విధానాన్ని స్వయంగా పరిశీలించి, అక్కడి ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం చీఫ్ సూపరింటెండెంట్ కార్యాలయాన్ని పరిశీలించి డ్యూటీ రిజిస్టర్, ప్రశ్నపత్రాల భద్రతా ఏర్పాట్లపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు శాతం, కేంద్రంలో అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాల గురించి ఆరా తీసి మందులను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పరీక్షల్లో ఎలాంటి మాల్ ప్రాక్టీస్‌కు తావు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు తాగునీటి సౌకర్యం, అత్యవసర మందులు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా విద్యాధికారి రేణుకా దేవి, చీఫ్ సూపరింటెండెంట్ రాజులు పాల్గొన్నారు.

## ఎన్ఆర్‌జీఎస్ నిధుల విడుదలలో వివక్ష

**- బీఆర్ఎస్ సర్పంచుల ఆందోళన..**

**- అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన సర్పంచులు**



**పరిగి, మార్చి 28 (ప్రజాజ్యోతి) :** పరిగి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచులు వివక్షకు గురవుతున్నారని ఆరోపిస్తూ, శనివారం వికారాబాద్ జిల్లా కలెక్టర్‌ను కలిసి తమ గోడును వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రామాలకు వచ్చే ఎన్ఆర్‌జీఎస్ (నరేగా) నిధులను బీఆర్ఎస్ మద్దతుతో గెలిచిన గ్రామాలకు విడుదల చేయడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన సర్పంచులు, స్థానిక పరిగి ఎమ్మెల్యే తమపై వివక్షత చూపుతున్నారని ఆరోపించారు. అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడిందని, వెంటనే నిధులను విడుదల చేసి గ్రామాల అభివృద్ధికి సహకరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ విషయంపై జిల్లా యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాలని సర్పంచులు కోరారు.

## వికారాబాద్‌లో విద్యార్థులకు గుడ్ న్యూస్

**- స్కాలర్‌షిప్ గడువు పొడిగింపు**

**- జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి కమలాకర్ రెడ్డి**



**వికారాబాద్ ప్రతినిధి మార్చ్ 28 (ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ నుంచి విద్యార్థులకు శుభవార్త. ఈ నెల 31తో ముగియాల్సిన స్కాలర్‌షిప్ దరఖాస్తుల గడువును రాష్ట్ర ప్రభుత్వం 20 ఏప్రిల్ 2026 వరకు పొడిగించింది. పూర్తి స్థాయిలో దరఖాస్తులు అందకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. జిల్లాకు చెందిన అర్హులైన ఎస్సీ,ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని వెంటనే దరఖాస్తు చేసుకోవాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి పి. కమలాకర్ రెడ్డి సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులకు ఈ విషయం పై అవగాహన కల్పించాలని కోరారు. దరఖాస్తుల సమయంలో ఎటువంటి సాంకేతిక సమస్యలు వచ్చినా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని సంబంధిత శాఖలను సంప్రదించవచ్చు. మరిన్ని వివరాలకు 9948663053 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

## నెలలు గడుస్తున్న పట్టించుకోని పరిగి విద్యుత్ శాఖ అధికారులు

**కౌన్సిలర్ మీర్ సమీనా తాహేర్ అలీ**



**పరిగి, మార్చి 28 (ప్రజాజ్యోతి):** పరిగి మున్సిపల్ పరిధిలోని 13 వార్డ్ లో ప్రమాదకరంగా విద్యుత్ తీగలు ఉన్నాయని 21 నవంబర్ 2025 రోజు సమాచారం అందించిన ఇప్పటి వరకు కూడా పరిగి విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదని కౌన్సిలర్ మీర్ సమీనా తాహేర్ అలీ ఆవేదన వ్యక్తం చేశారు, కాలనీవాసులకు ఎవ్వరికైనా వీటివల్ల ప్రమాదం జరిగితే పరిగి విద్యుత్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం అని అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రావణ్ కుమార్, అనిల్ తదితరులు పాల్గొన్నారు..

## హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 177వ శనివారం అన్న ప్రసన్న కార్యక్రమం

**- హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్**




**శేరిలింగంపల్లి, మార్చ్ 28 (ప్రజాజ్యోతి) :** హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ సేవలు మరవలేనివి అని,సమాజాన్ని తనవంతుగా కొంత సేవ చేయాలనే మానవత దృక్పథంతో అన్న దానంతో పాటు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వారికి ఈ సందర్భంగా అభినందనలు తెలుపుతున్నట్లు స్థానిక ప్రజలు అన్నారు.ఈ సందర్భంగా హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరవహిస్తున్న అన్న దాన కార్యక్రమంలో భాగంగా శనివారం 177వ వారం అన్న ప్రసాదం స్థానికుల తో కలిసి కొండ విజయ్ కుమార్ వడ్డించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి భోజనాలు చేయడం చేయాలా అరుదుగా జరుగుతుందాని అన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం జరగకుండా హోప్ సభ్యులు అన్ని జాగ్రత్తలు తీసుకొని వారికి ఏలోటు లేకుండా చేసుకోవటం గొప్ప విషయమని తెలిపారు.అనేక సేవకార్యక్రమలు చేస్తున్న హోప్ ఫౌండేషన్ చైర్మన్ తో పాటు సభ్యులను అభినందించారు...ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం




- **పేద ప్రజలకు పూర్తి ఆరోగ్య భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం... కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**

**శేరిలింగంపల్లి, మార్చ్ 28 (ప్రజాజ్యోతి) :** శేరిలింగంపల్లి డివిజన్... బాపునగర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా 99 రోజులు ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిభిరాన్ని పిఏసీ ఛైర్మెన్, శాసనసభ్యులు అరెకపూడి గాంధీతో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రత్యేక వైద్య నిపుణుల ఉచిత ఆరోగ్య శిభిరంలో స్త్రీల ప్రత్యేక వైద్య నిపుణుల చికిత్స శిబిరం (నేత్ర, దంత, ఎముకల, జనరల్ ఫీజీషియన్) రొమ్ము క్యాన్సర్, నోటి క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ అవగాహన మరియు 33 రకాల ఇన్వెస్టిగేషన్ చికిత్స సేవలు అందిస్తున్నారని.. ఆరోగ్యమే మహాభాగ్యమని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైద్య శిబిరానికి వచ్చిన రోగులను పేరు పేరున పలకరించి వారి ఆరోగ్య పరిస్థితులను ఆరా తీశారు.ప్రస్తుత నాగరిక సమాజంలో మానవుల యొక్క జీవన శైలి ఆహారపు అలవాట్లలో మార్పుల కారణంగా ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారన్నారు. ఏ ఒక్క చిన్న రుగ్మతను అజాగ్రత్తగా చూడకుండా ముందుగానే వైద్య పరీక్షలు చేయించుకోవడం మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ ఉమా దీపిక, డాక్టర్ రాకేష్, డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, సీనియర్ నాయకులు యాదా గౌడ్,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, కొయ్యడ లక్ష్మణ్ యాదవ్, గఫుర్, బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, పద్మారావు, డి శ్రీకాంత్, గోపినగర్ అంబేద్కర్ భవన్ ప్రెసిడెంట్ రమేష్, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్, నర్సింహా, ప్రవీణ్, పవన్, సత్యనారాయణ, సందీప్,మహేందర్ సింగ్, శశాంక్, ముంతాజ్ బేగం, సాయి, రాజేష్, సాయికిరణ్,వైద్య సిబ్బంది స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# సైబరాబాద్ క్లీన్ స్వీప్ డ్రైవ్ కార్యక్రమంలో పిఎసి చైర్మన్ గాంధీ




**శేరిలింగంపల్లి, మార్చ్ 28 (ప్రజాజ్యోతి) :** సైబర్‌బాద్ మున్సిపల్ కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో పటాన్ చెరువు నుండి మణికొండ వరకు దాదాపు 22 కి.మీ.వరకు నిర్వహించే సైబర్‌బాద్ క్లీన్ స్వీప్ డ్రైవ్ డ్రైవ్‌లో భాగంగా శనివారం గచ్చిబౌలి స్టేడియం వద్ద సీఎంసి కమిషనర్ సృజన,జోనల్ కమిషనర్ హేమంత్ భోర్ఖడే,శానిటేషన్ అడిషనల్ కమిషనర్ యాదగిరి రావు,హెల్త్ అడిషనల్ కమిషనర్ తిప్పర్తి యాదయ్య,డీసీ సేవా ఇస్లావత్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ....సైబరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ వారి ఆధ్వర్యంలో మెగా క్లిన్ స్వీప్ డ్రైవ్ ను చేపట్టడం జరిగినది అని,సైబరాబాద్ క్లీన్ స్వీప్ డ్రైవ్ ను శనివారం ఉదయం 6:00 లకు పటాన్ చెరువు నుండి మణికొండ వరకు కొనసాగుతుంది అని, ఈ డ్రైవ్ దాదాపు 22 కి.మీ.,మార్గంలో 44 విభాగాలుగా విభజించబడింది.పటాన్‌చెరు? బిహెచ్‌ఈఎల్? నల్లగండ్ల ఫ్లైఓవర్? గచ్చిబౌలి ? మల్కమ్ చెరువు? కాజాగుడా జంక్షన్ (యు-టర్న్)? లాంకో హిల్స్ ? మణికొండ వరకు కొనసాగునని, డ్రైవ్‌లో భాగంగా, ఒక్కో విభాగానికి 15 మంది పారిశుద్ధ్య కార్మికులు (ఎడమ, కుడి & మధ్యస్థం) నియమించబడతారు. చెత్త సేకరణ కోసం ఒక్కో విభాగానికి ఒక ఆటో/టిప్పర్ నిమగ్నమై ఉంటుంది.ఇంకా, సి & డి వ్యర్థాలను క్లియర్ చేయడానికి ప్రతి రెండు విభాగాలకు ఒక టిప్పర్ మరియు ఒక జెసిబి అమలు చేయబడతాయి. సమర్థవంతమైన అమలు కోసం అన్ని విభాగాలు సమన్వయం చేస్తున్నాయి. ఇంజనీరింగ్ వింగ్-ఫుట్‌పాత్, మధ్యస్థ మరమ్మతులు, టౌన్ ప్లానింగ్ వింగ్-ఆక్రమణల తొలగింపు, ఎలక్ట్రికల్ వింగ్ - హ్యాంగింగ్ వైర్ల క్లియరింగ్, యుబిడి వింగ్-చెట్ల కొమ్మల కత్తిరింపు మరియు తోటల పర్యవేక్షణలో సంబంధిత అధికారుల సమక్షంలో ఈ ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతుంది అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. రోడ్లపై చెత్త చెదారం తొలగించి రోడ్లను శుభ్రంగా చేయడమే ధ్యేయంగా ముందుకువెళుతారు అని, ఈ డ్రైవ్ వలన పౌరులను ప్రేరేపించడానికి ఉపయోగపడుతుంది అని, పరిశుభ్రమైన,ఆరోగ్యకరమైన సైబర్‌బాద్‌ను నిర్వహించడంలో పారిశుద్ధ్య సిబ్బంది చేస్తున్న కృషిని గుర్తించాలని, స్వచ్ఛమైన సైబరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ తీర్చిద్దిద్దడంలో ప్రతి ఒక్కరు బాగస్వాములు కావాలని, ప్రజలందరూ స్వచ్ఛందగా ముందుకు రావాలని, నాయకులు, ప్రజాప్రతినిధులు, కాలనీల వాసులు భాగస్వామ్యం కావాలని పిఎసి చైర్మన్ గాంధీ పిలుపునిచ్చారు. స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తీర్చిద్దిద్దడంలో మనందరం బాగస్వామ్యులు అయి ఒకే రోజు ఇంత పెద్ద కార్యక్రమంను ఒక ఛాలెంజ్‌గా తీసుకొని నిర్వహిస్తున్న అధికారులను, పారిశుధ్య సిబ్బందిని ప్రత్యేకంగా అభినదిస్తున్నాను అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు రఘునాథ్ రెడ్డి, మారబోయిన రాజు యాదవ్, గణేష్ ముదిరాజు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, మంత్రిప్రగడ సత్యనారాయణ, చింత కింది రవీందర్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, శశాంక్, పవన్, లక్ష్మణ్, సాయి, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల ప్రాణాల రక్షణకు హిపమ్ భరోసా

- హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభమైన జాతీయస్థాయి పిల్లల వైద్యనిపుణుల సదస్సు
- అత్యవసరంగా వచ్చే కేసుల్లో 70 శాతం వరకు నివారించదగ్గవే
- పిల్లల పెంపకంపై... అవగాహన పెరగాలి
- పిల్లలపై తగినంత సమయం కేటాయించాలి
- వారి మానసిక సమస్యలపైనా దృష్టిపెట్టాలి
- యువ వైద్యులకు సీనియర్ల సూచన.. ఆధునిక సవాళ్లపై లోతైన చర్చ




**శేరిలింగంపల్లి, మార్చి 28 (ప్రజాజ్యోతి) :** చిన్నపిల్లల్లో తలెత్తే అత్యవసర ఆరోగ్య సమస్యలను సమర్థంగా ఎదుర్కోవడమే లక్ష్యంగా నగరంలో ఐఏపీపీఈఎం 2026 నాలుగో జాతీయ సదస్సు ఘనంగా ప్రారంభమైంది. ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ (ఐఏపీ) ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ సదస్సులో దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి వచ్చిన 450 మందికి పైగా పిల్లల వైద్యనిపుణులు పాల్గొంటున్నారు. హైదరాబాద్‌లో తొలిసారిగా నిర్వహిస్తున్న ఈ సదస్సుకు కిమ్స్ కడల్స్ గచ్చిబౌలి ఆసుపత్రి ఆతిథ్యం ఇస్తోంది. ప్రధానంగా చిన్నారులకు అవసరమయ్యే అత్యవసర వైద్య చికిత్సలు,ఈ రంగంలో వస్తున్న సరికొత్త మార్పులు, పిల్లల పెంపకంలో తల్లిదండ్రుల పాత్ర, పిల్లలకు ఎదురయ్యే మానసిక సమస్యలు.. ఇలాంటి అంశాలన్నింటిపైనా యువ వైద్యులకు సమగ్ర అవగాహన కల్పిస్తోంది. ముందస్తు జాగ్రత్తలతో ప్రాణాపాయం దూరం చిన్నారులకు ఎదురయ్యే కేసుల్లో 70 శాతం అత్యవసర కేసులను కేవలం ముందస్తు జాగ్రత్తలు, సరైన అవగాహనతో నివారించవచ్చని కిమ్స్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ సీఎండీ డాక్టర్ బొల్లినేని భాస్కర్ రావు తెలిపారు. ముఖ్యంగా ఇంట్లో ఉండే పెట్రో పదార్థాలు, రసాయనాలు, ఆల్-అవుట్ లాంటి విషపూరిత పదార్థాలను పిల్లలు తాగడం, సైకిల్ తొక్కుతున్నప్పుడు హెల్మెట్లు ధరించకపోవడం, ప్రయాణాల్లో సీట్ బెల్టులు వాడకపోవడం లాంటి నిర్లక్ష్యపు చర్యల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఇళ్లలో పెద్దవాళ్లు కూడా ఉండడం వల్ల వాళ్లు పిల్లలపై ఎప్పుడూ ఓ కన్నేసి ఉంచేవారని, ఇప్పుడు అన్నీ చిన్నచిన్న కుటుంబాలు కావడంతో ఇలాంటి జాగ్రత్తలు తగ్గుతున్నాయని అన్నారు. పిల్లలు తెలియకుండా ఏవైనా నాణేలు,మూతలు మింగితే ఊపిరితిత్తుల్లో అడ్డుపడి ప్రాణాపాయం సంభవించే ప్రమాదం ఉందని, అలాంటప్పుడు వెంటనే నిపుణులైన వైద్యుల వద్దకు తీసుకెళ్లాలని సూచించారు. ప్రమాదాలు జరిగిన తొలి కొన్ని గంటల్లో అందించే వైద్యంతో చాలావరకు పిల్లల ప్రాణాలను కాపాడవ చ్చని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా సమాజంలో అవగాహన పెంచేందుకు రోడ్డు భద్రతపై రూపొందించిన ఒక ప్రత్యేక వీడియోను సదస్సులో ఆవిష్కరించారు. వైద్యులకు ప్రయోగాత్మక శిక్షణ సదస్సులో భాగంగా యువ వైద్యుల నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు 12 రకాల వర్క్‌షాప్‌లను నిర్వహిస్తు న్నారు. వెంటిలేషన్, పీడియాట్రిక్ ట్రామా, నియోనేటల్ ఎమర్జెన్సీ, పాయింట్ ఆఫ్ కేర్ అల్ట్రాసౌండ్ లాంటి అంశాలపై నిపుణులు ప్రత్యక్షంగా శిక్షణ ఇస్తున్నారు.హీరోస్ ఆన్ వీల్స్ పేరిట త్యవసర స్థితిలో ఉన్న చిన్నారులను సురక్షితంగా ఆసుపత్రికి తరలించే విధానాలపైనా ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. చిన్నారులు ఆహారం తీసుకుంటున్నప్పుడు పొలమారడం, ఇన్ఫెక్షన్లు, పుట్టుకతో వచ్చే గుండె సంబంధిత సమస్యలు, ఎలర్జీలను ముందుగానే గుర్తించే మెలకువలను ఈ వేదిక ద్వారా అందించారు. నిపుణుల సమక్షంలో పురస్కారాల ప్రదానం ఈ సదస్సులో ఐఏపీ జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ నీలం మోహన్, చీఫ్ యునిసెఫ్ డా. జలెలం బిర్హాన్ టఫిసే ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కిమ్స్ హాస్పిటల్స్ గచ్చిబౌలి మెడికల్ డైరెక్టర్ డా.అంకిత చావ్లా కార్యక్రమంలో భాగస్వామయ్యారు. పీడియాట్రిక్ రంగంలో విశేష సేవలందించిన డాక్టర్ సంతోష్ సోన్స్‌ను డా. జగన్నాథ్ సుర్పురే ఓరేషన్ అవార్డు అవార్డుతో ఘనంగా సత్కరిం చారు. యువ వైద్యులను ప్రోత్సహించేందుకు ఉత్తమ పరిశోధనా పత్రాలు, పోస్టర్ ప్రెజెంటేషన్,కేస్ బేస్డ్ డిస్కషన్ విభాగాల్లో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఎఫ్‌డీడీఐ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లోహిత్ రెడ్డి ఐఏఎస్ ఈ కార్యక్రమ నిర్వహణకు విశేష సహకారం అందించారు.

## ధర్మపురి కాలనీ సాయిబాబా ఆలయం వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా రాముల వారి ఊరేగింపు



**ఉప్పల్ మార్చ్ 28 ప్రజా జ్యోతి :** శ్రీ రామనవమి పండగను పురస్కరించుకుని రాముల వారి కళ్యాణ మహోత్సవ అనంతరం సాయంకాలం ధర్మపురి కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాములవారి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా గుర్రపు బగ్గిల్లో బ్యాండ్ బాజాల తో భక్తి పాటలతో కోలాటాల ఆటలతో బాణా సంచార కాల్చి ఊరేగింపు ధర్మపురి కాలనీ సాయిబాబా ఆలయము నుండి బ్యాంక్ కాలనీ, కళ్యాణపురి, రాఘవేంద్ర నగర్, సాయిరాం నగర్ కాలనీల మీదుగా కొనసాగుతూ ప్రతి చౌరస్తాలలో భక్తులు సీతారాములవారికి హారతులతో స్వాగతం పలుకుతూ ఊరేగింపు కొనసాగి సాయిబాబా ఆలయానికి చేరింది. కార్యక్రమంలో కాలనీ సభ్యులు, యువతీ యువకులు పిల్లలు పెద్ద ఎత్తున భక్తులు

**రాములవారి ఊరేగింపులో పాల్గొన్న రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్**



# పరిగిలో తైబజార్ వేలం వాయిదా

**- ఏప్రిల్ 7న నిర్వహణ..**




**పరిగి, మార్చి 28 (ప్రజాజ్యోతి) :** పరిగి పురపాలక సంఘం ఆధ్వర్యంలో శనివారం (మార్చి 28) ఉదయం 11 గంటలకు నిర్వహించాల్సిన తైబజార్ వేలం (2026-27 సంవత్సరానికి సంబంధించినది) అనివార్య కారణాల వల్ల తాత్కాలికంగా వాయిదా పడింది. పురపాలక సంఘం కమిషనర్ వెంకటయ్య విడుదల చేసిన నోటీసు ప్రకారం, ఈ వేలాన్ని వచ్చే నెల ఏప్రిల్ 7వ తేదీ మంగళవారం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొనదలచిన వారు ఏప్రిల్ 6వ తేదీ సోమవారం సాయంత్రం 5 గంటలలోపు తమ దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. ఇప్పటికే ఈ విషయంపై పత్రికలో ప్రచురితమైన నోటీసును సవరించి తాజా తేదీని ప్రకటించినట్లు అధికారులు వెల్లడించారు.

**మార్చి 30న వికారాబాద్‌లో**

## స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాల ఎంపికలు



**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 28(ప్రజా జ్యోతి) :** రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ) ఆధ్వర్యంలో స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాల కోసం జిల్లా స్థాయి ఎంపికలు ఈ నెల 30న వికారాబాద్ బ్లాక్ గ్రౌండ్‌లో నిర్వహించనున్నారు. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులు ఉదయం 9:30 గంటలలోపు హాజరుకావాలని అధికారులు సూచించారు. విద్యార్థులు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ఫామ్, ఆధార్ కార్డు, జనన సర్టిఫికెట్, 3వ తరగతి బోనఫైడ్, ప్రోగ్రెస్ కార్డు, కమ్యూనిటీ సర్టిఫికెట్‌తో పాటు ఐదు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు తీసుకురావాలి. ఈ విషయాన్ని జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఎం.ఏ. సత్తార్ తెలిపారు.

## కళ్ల గంతలతో వార్డు సభ్యురాలి వినూత్న నిరసన

- మహిళ అని చూడకుండా ఇంత అన్యాయమా.?
- మాల్ 1వ వార్డు సభ్యులు దొంతగోని స్వాతి
- సమాచారం ఇవ్వని సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి
- ప్రజా ప్రతినిధిగా కనీస గౌరవం ఇవ్వడం లేదు
- ఏ పార్టీ వాళ్ళైనా సమాన ప్రాతినిధ్యం ఇవ్వాల్సిందే
- ప్ల కార్డులతో పంచాయతీ కార్యాలయం వద్ద నిరసన



**యాచారం, మార్చి 28 (ప్రజాజ్యోతి) :** వార్డు సభ్యురాలుగా ప్రాతినిధ్యం వహిస్తున్న తన పట్ల వివక్ష చూపుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మాల్ గ్రామపం చాయతీ 1వ వార్డు సభ్యురాలు దొంతగోని స్వాతి చెప్పారు. మాల్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద శనివారం స్వాతి కళ్ల గంతలతో ప్లకార్డుల ప్రదర్శనతో వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్వాతి మాట్లాడారు. అం దరి భాగస్వామ్యంతోనే గ్రామం అభివృద్ధి సాధ్యమవుతుం దని ఇందుకు విరుద్ధంగా అభివృద్ధి పనుల విషయమై తనకు ఏ సమాచారం ఇవ్వకుండానే పనులు చేపడుతున్నా రని ధ్వజమెత్తారు. పైపెచ్చు తనను కనీసం కొబ్బరికాయ కొట్టడానికి కూడా పిలవడం లేదని ఆగ్రహించారు. తన ప్రమేయం లేకుండా తన వార్డులో ఏమి జరుగుతుందో తెలియని గందరగోల పరిస్థితి నెలకొందని చెప్పారు. పనులపై సమాచారం ఇవ్వకపోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. ప్రజా ప్రతినిధిగా తనకు కనీస గౌరవం ఇవ్వడం లేదన్నారు. ఓ మహిళకు ఇంత అన్యాయం ఏంటని.? తాను కళ్ళు మూసుకుంటే ఇష్టారాజ్యంగా పాలించుకుంటారా.? అని ప్రశ్నించింది. బిజెపి వార్డు సభ్యురాలిపై సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి చిన్న చూపు చూస్తున్నారని ఏ పార్టీ వాళ్ళైనా ప్రజా ప్రతినిధిగా సమాన ప్రాతినిధ్యం ఇవ్వాల్సిందేనని చెప్పారు. వివక్ష చూపుతున్న సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులు ఉన్నత అధికారులు విచారించి తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## 7వ వార్డు ప్రజలు చుట్టుపక్కల పరిస రాలను శుభ్రంగా ఉంచుకోవాలి

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 28 (ప్రజా జ్యోతి) వార్డ్ నెంబర్ 7 లో గల తాయమ్మ మందిరం పరిసరాల్లో ఉన్నటువంటి ప్రధాన డ్రైనేజీ కాలువ మరియు మెయిన్ రోడ్ పై ఉన్న కల్వర్ట్ వద్ద పేరుకుపోయిన చెత్తను మున్సిపల్ సిబ్బంది మరియు





పారిశుధ్య కార్మికులు. ఈ సందర్భంగా పనులను దగ్గర ఉండి పర్యవేక్షించిన వార్డ్ కౌన్సిలర్ భరత్ మాట్లాడితే చుట్టుపక్కల పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యంగా ఉంటావని లేకపోతే అనారోగ్యానికి గురై ప్రమాదం ఉందని కాబట్టి చుట్టుపక్కల ప్రజలందరూ తమరు పరిస రాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఒకవేళ ఎలాంటి ఇబ్బంది అయినా తన దృష్టికి తీసుకురావాలని వారు ప్రజలకు సూచించారు, అదేవిదంగా డ్రైనేజ్ మరియు పారిశుద్ధ నిర్వహించడంలో మున్సిపల్ సిబ్బందికి తగిన సూచనలు ఇస్తూ నిరంతరాయంగా డ్రైనేజీ వ్యవస్థ, పారిష్యుద్ధ నిర్వహన పనులను క్రమం తప్పకుండా చేపట్టాలని ఆదేశించారు, ఈ కార్యక్రమం స్థానిక గాయత్రి నగర్ మరియు బాబా కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఆర్&బీ పనులు సకాలంలో పూర్తి చేయాలి

పెద్దపల్లి, మార్చి 28 (ప్రజాజ్యోతి )
ఆర్అండ్‌బీ శాఖ చేపట్టిన అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన రోడ్లు, బ్రిడ్జిల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. పెద్దపల్లి–కాటారం పరిధిలో జరుగుతున్న రోడ్డు విస్తరణ, బ్రిడ్జి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. లింగాపూర్



రోడ్డులో విస్తరణ, మీడియన్, పైప్‌లైన్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యుత్ స్తంభాల తరలింపును కూడా ఆలస్యం లేకుండా పూర్తి చేయాలని పేర్కొన్నారు.
పెద్దపల్లిలో నిర్మించిన ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్ కాంపౌండ్ వాల్ పనులు పూర్తయ్యాయని, సంబంధిత వివరాలను ఎంబీ రికార్డుల్లో నమోదు చేసి బిల్లులు సమర్పించాలని తెలిపారు. మానేరు నదిపై ప్రతిపాదిత బ్రిడ్జి టెండర్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. రోడ్ల నిర్మాణంలో త్రాగునీటి పైప్‌లైన్‌కు నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.మంథని గెస్ట్ హౌస్ నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, కునారం ఆర్ఓబీ అప్రోచ్ రోడ్డుకు సంబంధించిన భూసేకరణ పూర్తైన నేపథ్యంలో ఇండ్లు, ఇతర నిర్మాణాల తొలగింపు పనులు చేపట్టాలని ఆదేశించారు. మంథని స్టేడియం నిర్మాణానికి అవసరమైన అనుమతులను త్వరితగతిన పొందాలని తెలిపారు.సమావేశంలో ఆర్అండ్‌బీ ఈఈ భావ్ సింగ్, డీఈలు, ఏఈలు తదితర అధికారులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ లో 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్'


ఇల్లంతకుంట మార్చ్ 28(ప్రజా జ్యోతి)
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం రహీంఖాన్ పేట్ మోడల్ స్కూల్ లో ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమాన్ని శనివారం




నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గంగాధర్ మాట్లాడుతూ దేశంలోని అన్ని భాషలకు సమ ప్రాధాన్యత కల్పించడంలో భాగంగానే ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఒక ప్రాంత ప్రజలు మరో భాష నేర్చుకోవడం పట్ల ఆసక్తి కలిగి ఉండాలన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు అందరిని అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గంగాధర్,హిందీ ఉపాధ్యాయులు అంజి రెడ్డి సరిత తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ రక్షణ కొరకు ఏర్త్ అవర్.

వేములవాడ,మార్చ్28:ప్రజాజ్యోతి.
2007వ సంవత్సరం నుండి మార్చ్ 28 వ తేదీ రోజును ప్రపంచ




వ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణ కొరకు "ఏర్త్ అవర్' 'పాటిస్తున్నాం. 28శనివారం రోజున రాత్రి 8.30నిముషాలు నుండి 9.30 గంట ల వరకు ఒక గంటపాటు విద్యుత్ దీపాలు అర్పివేసి ఈ కర్యక్రమంలో పాలుగోనటున్నాం, పర్యావరణ పరిరక్షణ లో భాగముగా ఈ కార్యక్రమంజ రుపుకొనుచున్నాముచిన్నప్ర యత్నంవల్ల,పర్యావర ణముకు మేలు జరుగు తున్నది

# పకడ్బందీగా పదవ తరగతి పరీక్షల నిర్వహణ

### మేడిపెల్లి మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

మేడిపెల్లి మార్చి 28 ప్రజా జ్యోతి
పదవ తరగతి వార్షిక పరీక్షల సందర్భంగా శనివారం మేడిపెల్లి మండల కేంద్రంలోని



జెడ్పిహెచ్ఎస్ పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు.పరీక్షా కేంద్రంలో నిర్వహణ విధానం, ప్రశ్నపత్రాల భద్రత, హాల్ టికెట్ల పరిశీలన ప్రక్రియలను ప్రత్యేకంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూవిద్యార్థులకు అవసర మైన మౌలిక సదుపాయాలు సమకూర్చడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు.
పరీక్షా గదుల్లో వెలుతురు, తాగునీరు, శౌచాలయాల నిర్వహణ సక్రమంగా ఉన్నాయా అనే విషయాలను పరిశీలించారు.
విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. మొబైల్ ఫోన్లు మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కేంద్రంలోకి అనుమతించరాదని స్పష్టం చేశారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ సక్రమంగా కొనసాగాలని సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.
పరీక్షల సమయంలో పారదర్శకత, క్రమశిక్షణ పాటించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. పరీక్షలు నిబద్ధతతో, భాద్యతగా నిర్వహించాలని సూచించారు. ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.
విద్యుత్ సరఫరా అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు.
పరీక్షలు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.
ఈ పరిశీలనలో డి.ఈ. వో. కె. రాము,కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, తహసీల్దార్, ఎంపిడివో, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల కల్పనలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

### కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, మార్చి 28 (ప్రజాజ్యోతి )
జాతీయ ఉపాధి హామీ తరహా పథకాల అమల్లో తెలంగాణ ప్రభుత్వం విఫలమవుతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. ప్రతి కుటుంబానికి ఏటా 125 రోజుల ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయిస్తున్నప్పటికీ, రాష్ట్రంలో పనిదినాలు తగిన స్థాయిలో ఇవ్వడం లేదన్నారు. శనివారం సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి, ముస్తాబాద్ మండలాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఆయన, అంకిరెడ్డిపల్లె గ్రామంలో రూ.25 లక్షలతో, ముస్తాబాద్‌లో రూ.10 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా అంకిరెడ్డిపల్లెలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఉపాధి హామీ పథకాల అమలుపై విమర్శలు గుప్పించిన మంత్రి, సిరిసిల్ల జిల్లాలో 92 వేల జాబ్ కార్డులు ఉన్నప్పటికీ సగటున 50 రోజులు కూడా పనులు కల్పించలేకపోతున్నారని తెలిపారు. కేవలం 6 వేల కుటుంబాలకు మాత్రమే 100 రోజుల ఉపాధి కల్పించారని పేర్కొన్నారు. ప్రతి లబ్ధిదారునికి 125 రోజుల పని దినాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. 2026–27 ఆర్థిక సంవత్సరానికి గ్రామీణాభివృద్ధి పథకాల కింద రూ.95,692 కోట్లను కేటాయించామని, ఇందులో ఈ పథకానికే సుమారు 40 శాతం నిధులు కేటాయించామని తెలిపారు. తెలంగాణకు ఈ



పథకం ద్వారా రూ.3 వేల కోట్లకు పైగా నిధులు వచ్చే అవకాశం ఉందన్నారు. పథకం వ్యయంలో 60 శాతం కేంద్రం విడుదల చేస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం తన వాటా 40 శాతం నిధులను ఆలస్యం లేకుండా విడుదల చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు కొనసాగించిన ఆయన, పంచాయతీలు మరియు మున్సిపాలిటీల అభివృద్ధికి తగిన నిధులు ఇవ్వడం లేదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఎరువుల సరఫరాలో లోటు లేకుండా చర్యలు తీసుకుంటున్నప్పటికీ, వాటిని రైతులకు అందుబాటులో ఉంచడంలో రాష్ట్రం విఫలమవుతోందన్నారు.అదనంగా, కొత్త రాజకీయ పార్టీ స్థాపనపై స్పందిస్తూ, ప్రజాస్వామ్యంలో ఎవరైనా పార్టీ ఏర్పాటు చేసుకోవచ్చని, ప్రజా సమస్యలపై పోరాడే పార్టీలకే ప్రజల మద్దతు లభిస్తుందని మంత్రి వ్యాఖ్యానించారు.

# ఏప్రిల్ 7వ తేదీన కోడెల పంపిణీ

### అందుబాటులో 300 కోడెలు
### ఉమ్మడి కరీంనగర్, పరిసర జిల్లాల చిన్న, సన్నకారు రైతులు దరఖాస్తు చేసుకోవాలి

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి , మార్చి – 28 (ప్రజాజ్యోతి)
ఏప్రిల్7వ తేదీన వేములవాడ పరిధి తిప్పాపూర్ లోని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించిన తిప్పాపూర్ లోని గోశాలలో కోడెలను పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఒక ప్రకటనలో తెలిపారు. వేములవాడ తిప్పాపూర్ గోశాలలోని మధ్యస్థం నుంచి పెద్దగా ఉన్న 300 కోడెలు మంగళవారం ఉదయం 07.00 గంటలకు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాతో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా, పరిసర జిల్లాల రైతులు అర్హులని స్పష్టం చేశారు. కోడెల కోసం 1.5 నుంచి 5 ఎకరాల వరకు సాగు భూమి ఉన్న సన్నకారు, చిన్నకారు రైతులు అర్హులని, వారు వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన రైతులు పట్టాదారు పాస్ బుక్, తమ సమీప మండల వ్యవసాయ అధికారి/ ఏఈఓ నుంచి ధ్రువపత్రం, ఆధార్ కార్డ్ మొదలగు సంబంధిత ధ్రువ పత్రాలతో ఈ వెబ్సైట్ https://rajannasircilla.telangana.gov.in/ లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న రైతులు దానికి సంబంధించిన పత్రాలతో వచ్చే నెల (ఏప్రిల్ ) 7వ తేదీన మంగళవారం ఉదయం 07.00 గంటలకు వేములవాడ పరిధిలోని



తిప్పాపూర్ గోశాలకు కోడెల కోసం రావాలని తెలిపారు. అర్హులైన రైతులకు మాత్రమే జియో ట్యాగింగ్ కలిగి ఉన్న కోడెలను పంపిణీ చేయనున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు.
జియో ట్యాగింగ్ ఉన్న కోడెలు, వెబ్సైట్ లో రైతుల వివరాలు నమోదు చేయడంతో జీవాలు పక్కదారి పట్టే అవకాశం ఉండదని, భవిష్యత్తులో వాటి సంరక్షణను పరిశీలించవచ్చని స్పష్టం చేశారు. కోడెలను తీసుకువెళ్లే రైతులు వాటి సంరక్షణ బాధ్యతను సక్రమంగా పక్కాగా చూసుకోవాలని సూచించారు.
పక్కదారి పట్టినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ గరిమ అగ్రవాల్ హెచ్చరించారు.

## ఇన్స్పైర్ మనక్ అవార్డ్ కి ప్రగతి విద్యార్థుల ఎంపిక

రామగిరి, మార్చి 28 (ప్రజాజ్యోతి) : రామగిరి మండలంలోని ప్రగతి హై స్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయి ప్రతిష్టాత్మకమైన




ఇన్స్పైర్ మనక్ అవార్డ్ 2025–26కు ఎంపిక కావడం స్థానికంగా ఆనందాన్ని కలిగించింది. ఈ అవార్డుకు ఎంపికైన విద్యార్థులు ఏం.వర్షిని, ఎస్.ప్రసన్న దుర్గ తమ ప్రతిభతో పాఠశాలకు గౌరవం తీసుకువచ్చారు. వీరు 2026లో నిర్వహించబడే సైన్స్ ఫెయిర్‌లో వినూత్న ఆలోచనలతో రూపొందించిన రెండు ప్రాజెక్టులతో పాల్గొననున్నారు. షాకింగ్ గ్లోవ్స్ ప్రొటెక్షన్ అనే ప్రాజెక్ట్ ద్వారా వ్యక్తిగత భద్రతను మెరుగుపరచడం లక్ష్యంగా ఉండగా, ఆటోమేటిక్ షెల్టర్ వెండర్ ప్రాజెక్ట్ ద్వారా వీధి వ్యాపారులకు వర్షం, ఎండ వంటి వాతావరణ పరిస్థితుల నుండి రక్షణ కల్పించే పరిష్కారాన్ని ప్రతిపాదించారు. ఈ రెండు ఆవిష్కరణలు సామాజిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని రూపొందించబడినవిగా ప్రత్యేకతను సంతరించుకున్నాయి. ఈ విజయానికి గైడ్ టీచర్ టీ.సత్యనారాయణ కీలక పాత్ర పోషించారు. విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందిస్తూ, వారి ఆలోచనలను ప్రాజెక్టుల రూపంలో మలచడంలో ఆయన చేసిన కృషి ప్రశంసనీయం. పాఠశాల స్థాయిలోనే పరిశోధనాత్మక దృక్పథాన్ని పెంపొందించడం ద్వారా విద్యార్థులను జాతీయ స్థాయికి తీసుకువెళ్లడంలో ఆయన సహకారం ముఖ్యంగా నిలిచింది. విద్యార్థుల ఎంపికపై పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి, ఇంచార్జ్ గోవర్ధన్ రావు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అలాగే అధ్యాపక బృందం కూడా విద్యార్థుల ప్రతిభను కొనియాడుతూ, వారి ప్రయాణానికి పూర్తి మద్దతు అందిస్తామని తెలిపారు. ఈ విజయంతో రామగిరి మండలంలోని విద్యార్థుల ప్రతిభ మరోసారి వెలుగులోకి వచ్చింది. గ్రామీణ ప్రాంతాల్లోనూ ఉన్నత స్థాయి ఆవిష్కరణలు సాధ్యమని ఈ సంఘటన నిరూపించింది.

## ప్రతినెల రెండు మెడికల్ బోర్డులు నిర్వహించాలి

### - బొగ్గు గని కార్మిక సంఘం డిమాండ్

రామగిరి, మార్చి 28 (ప్రజాజ్యోతి) :
తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎస్.అండ్.పిసి డిస్ట్రిబ్యూషన్ పాయింట్ వద్ద కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టి, మెడికల్ బోర్డు ద్వారా వారసత్వ ఉద్యోగాలను కొనసాగించాలని యాజమాన్యానికి వినతిపత్రం సమర్పించారు. సంఘ గౌరవ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్, అధ్యక్షులు మిర్యాల



రాజిరెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ కేంద్ర కమిటీ నాయకుడు ఈసంపల్లి రమేష్ మాట్లాడుతూ, అనారోగ్యంతో విధులు నిర్వర్తించలేకపోతున్న కార్మికులకు మెడికల్ బోర్డు నిర్వహించకపోవడం వల్ల జీతాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వెంటనే ప్రతినెల రెండు మెడికల్ బోర్డులు నిర్వహించి అన్‌ఫిట్ అయిన కార్మికుల వారసులకు ఆలస్యం లేకుండా ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే జూలై, నవంబర్‌లో అన్‌ఫిట్ కాలేకపోయిన కార్మికులకు మళ్లీ బోర్డు నిర్వహించాలని, విజిలెన్స్, మారుపేర్ల సమస్యలను పరిష్కరించాలని, ఏడాదిగా ఎదురుచూస్తున్న 2 వేలకుపైగా కార్మికులకు న్యాయం చేయాలని కోరారు; ఈ కార్యక్రమంలో దేవరకొండ తిరుపతి, బోట్ల శివశంకర్, కొత్తపల్లి సదానందం, కనిగంటి రాజేశం, పోతరాజు శ్రీనివాస్, షేర్ల కుమార్, దుబాసి శ్రీనివాస్, కె. చంద్రశేఖర్ తదితరులతో పాటు పెండ్రి రాజగోపాల్, కజ్జం శ్రీనివాస్, రంగు శెట్టి తిరుపతి, పడాల బుచ్చయ్య పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి బండి ని కలిసిన మొగిలిపాలెం డాక్టర్

తిమ్మాపూర్ మార్చి 28 ( ప్రజాజ్యోతి )
కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం గ్రామానికి చెందిన డా.సముద్రాల శ్రీనివాస్ కేంద్ర సహాయ మంత్రి వర్యులు



బండి సంజయ్ ను మొదటిసారి కలిసి శ్రీరామ నవమి సందర్భంగా పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపినట్లుశనివారం నాటి ప్రకటన లో పేర్కొన్నారు.ఎంఎస్ ఆర్థోపెడిక్ సర్జన్ గా సిద్దిపేట జిల్లా కేంద్రం లో ప్రజలకు వైద్య సేవలుఅందిస్తున్నట్లు తెలిపారు.బీజేపీ నాయకులు మేయర్ కొలకాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావ్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ రాం కిరణ్ లతో కలిసి మహాశక్తి ఆలయం లో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నట్లు తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో నిర్వహించే పార్టీ కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా పాల్గొంటూ ప్రజలకు అందుబాటులో ఉంటానని కేంద్ర మంత్రి తో పేర్కొన్నట్లు తెలిపారు.మొగిలిపాలెం బీజేపీ నాయకులు ఎర్రోజు లక్ష్మణ్ శ్రీనివాస్ వెంట ఉన్నారు.

## ఎల్లంపల్లి జలాలతో వేములవాడ రూరల్‌కు జీవం – రైతుల్లో హర్షం

వేములవాడ,మార్చ్28:ప్రజాజ్యోతి.
వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలోని వంక సముద్రం చెరువులో ముత్తడి దుంకుతున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రూరల్ మండల అధ్యక్షుడు వాక్కులభరణం శ్రీనివాస్ ఆధ్వర్యంలో రైతులు, ప్రజాప్రతినిధులు కలిసి ఎల్లంపల్లి జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి నీరు విడుదల కావడంతో వేములవాడ రూరల్ పరిధిలోని పలు



గ్రామాలకు సాగునీరు అందుతోంది. ఎండబారుతున్న పంట పొలాలకు నీరు చేరడంతో రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది.
ఎమ్మెల్యే ముందుచూపు – రైతులకు వరంగా ఎల్లంపల్లి జలాలు ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే పట్టుదలతో చేసిన కృషి ఫలితంగానే ఈరోజు ఎల్లంపల్లి జలాలు రైతుల పొలాలకు చేరాయని ప్రజలు ప్రశంసిస్తున్నారు. సాగునీటి సమస్యను సీరియస్‌గా తీసుకుని ఉన్నతాధికారులతో నిరంతరం సమన్వయం చేస్తూ, సమయానికి నీరు విడుదల చేయించడంలో ఎమ్మెల్యే కీలక పాత్ర పోషించినట్లు వెల్లడించారు.రైతుల ఇబ్బందులను అర్థం చేసుకుని తక్షణ చర్యలు తీసుకోవడం ద్వారా పంటలను కాపాడటంలో ఎమ్మెల్యే చూపిన చొరవ ప్రశంసనీయమని రైతులు తెలిపారు.ఈ నీటి సరఫరాతో పంటలు ఎండిపోకుండా రక్షించబడటమే కాకుండా, వ్యవసాయ కార్యకలాపాలకు నూతన ఉత్సాహం లభించిందని, వేములవాడ రూరల్ ప్రాంతంలో ఇది కీలక పరిణామంగా నిలిచిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాలకుర్తి పరశురాం. సర్పంచులు లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి.ఉపసర్పంచ్ లు అనిల్. శంకరయ్య. లడ్డు. కాంగ్రెస్ పార్టీ సీనియర్. అడ్డిక జైపాల్ రెడ్డి. మరియు రైతులు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు

### ముదిగొండ నూతన
## తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన రవి



**ముదిగొండ మార్చి 28(ప్రజా జ్యోతి)** ముదిగొండ మండల తహసీల్దార్‌గా రవి శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. గతంలో కూసుమంచి మండల తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన ఆయన, బదిలీపై ముదిగొండకు విచ్చేశారు. కార్యాలయంలో అధికారికంగా బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ రవిని రెవిన్యూ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు. సిబ్బంది ఆయనకు పూల మొక్క అందజేసి, సాదరంగా ఆహ్వానిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు గతంలో ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేసిన సునీతా ఎలిజబెత్ కలెక్టరేట్‌కు బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో రవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రవి మాట్లాడుతూ మండల అభివృద్ధికి మరియు ప్రజలకు మెరుగైన రెవిన్యూ సేవలు అందించడానికి తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని ఈ సందర్భంగా తహసీల్దార్ పేర్కొన్నారు.

## చిన్నారులకు మట్టా ఆశీర్వాదం



**సత్తుపల్లి మార్చి28(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని పాకల గూడెం పంచాయతీలో గల సత్యనారాయణ పురం గ్రామానికి చెందిన వార్డు నెంబర్ గుజ్జుల రాము, రాణి వారి కుమార్తెల నూతన వస్త్రాలు వేడుక శనివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా,రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరై చిన్నారులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని దీవించారు. ఆయన వెంట పాకలగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్మల్ల అప్పారావు, మలిశెట్టి శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు,కార్యకర్తలు ఉన్నారు.

### బేతుపల్లి అంకమ్మ
## తిరుణాలకు మంత్రి తుమ్మలకు ఆహ్వానం



**సత్తుపల్లి మార్చి28(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని బేతుపల్లి గ్రామంలో గల అంకమ్మ తల్లి తిరుణాల మహోత్సవం ఏప్రిల్ మూడు,నాలుగు తారీకులలో నిర్ణయించగా, ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రావాలని బేతుపల్లి అంకమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు,ఆయనను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దమ్మపేట మండలం గండుగులపల్లి లో ఆయన స్వగృహం నందు కలిసి, తిరుణాల బ్రోచర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తిరునాళ్లకు కచ్చితంగా రావాలని ఆయనకు తెలియజేశారు. బ్రోచర్ ఆవిష్కరించిన వారిలో చల్లగుళ్ళ లోకేశ్వరరావు,అజయ్ బాబు,రాము లతోపాటు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఉన్నారు.

## తమ్మినేనిని కలిసిన సీపీఎం మండలం కమిటీ టీమ్



**పాలేరు ఆర్.సి మార్చి28 ప్రజా జ్యోతి** ఇటీవల అనారోగ్యానికి గురై, చికిత్స పొంది, ఆరోగ్యంతో ఇంటికి తిరిగి వచ్చిన సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం నీ శనివారం ఖమ్మం రూరల్ మండలం తెల్లారుపల్లి గ్రామంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు పరామర్శించి ఆరోగ్య విషయాలను, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తమ్మినేని వీరభద్రం మండలంలో పార్టీ నిర్వహిస్తున్న కార్యక్రమాల విషయాలను, పార్టీ సభ్యుల క్షేమ సమాచారాలను, పార్టీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు మల్లెల సన్మతరావు, సిపిఎం పాలేరు డివిజన్ కమిటీ సభ్యులు ఎడవెల్లి రమణారెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు, కర్ణబాబు, మూడు గన్య నాయక్, మండల కమిటీ సభ్యులు ఎస్కే బాబు, వెంకటయ్య, చిట్టూరి వెంకన్న,హ ళవత్ నరసింహ, పందిరి వీరారెడ్డి, జీవాజి శ్రీను ,ఎర్రబోయిన సురేష్,మండల సిపిఎం పార్టీ ఆఫీస్ కార్యదర్శి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి నందు అన్న ప్రసన్న కార్యక్రమం



**చింతకాని మర్చి 28ప్రజాజ్యోతి** మండల పరిధిలోని చింతకాని సెక్టార్ నరసింహాపురం కేంద్రం 3 నందు అన్న ప్రసన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ విజయలక్ష్మి హాజరయ్యారు వారి సమక్షంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఇ సీ సీ డే నిర్వహించారు. పిల్లల యాక్టివిటీస్ ని పరిశీలించారు. గర్భిణీ స్త్రీలు మరియు పిల్లలు యొక్క అంగన్వాడి కేంద్రాన్ని ఉపయోగించుకొని చిన్నపిల్లలకు సంబంధించిన గుడ్లు మరియు పాలు అంగన్వాడి కేంద్రం అందించిన ప్రతి ఒక్క సహకారాన్ని సద్వినియోగం చేసుకొని తల్లి పిల్లలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో.. ఏఎన్ఎం రజిని, అంగన్వాడీ టీచర్ రేణుక, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో విధులకు హజరైన అధికారి
– అగ్రహించిన జిల్లా మార్కెటింగ్ అధికారి




**నేలకొండపల్లి, మార్చి 28 ప్రజా జ్యోతి :** ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యదర్శి పంతులు శనివారం మద్యం మత్తులో విధులకు హాజరయ్యారు. జిల్లా మార్కెటింగ్ అధికారి ఏం.ఏ.ఆలీం మార్కెట్ ఆకస్మిక తనిఖీలో కార్యాలయం కు వచ్చారు. మద్యం మత్తులో ఉన్న కార్యదర్శి ని గమనించారు. ఎందుకు మద్యం తాగి వచ్చారని ప్రశ్నించటంతో పొంతన లేని సమాధానాలు చెబుతూ... వాగ్వివాదం కు దిగాడు. ఏమీ చేస్తారు సస్పెండ్ చేస్తారా చేసుకోండి...కోర్టుకు వెళ్తానని గొడవకు దిగాడు. దీంతో జిల్లా మార్కెటింగ్ అధికారి అగ్రహం వ్యక్తం చేశారు. గతంలో పలు మార్లు హెచ్చరించినప్పటికీ మార్పు రావటం లేదని హెచ్చరించారు. విషయం ను సంబంధిత శాఖ 'ఉన్నతాధికారులతో పాటు, మార్కెట్ కమిటి చైర్మన్ కు ఫోన్ ద్వారా వివరించారు. డీయం 108 వాహనం కు సమాచారం అందించారు. ఈ మేరకు 108 సిబ్బంది మార్కెట్ కార్యాలయం కు వచ్చి వైద్య పరీక్షల కోసం ఖమ్మం తరలించారు. ఇటీవల కార్యాలయం లో సిబ్బంది ని కూడ దూషించినట్లు ఫిర్యాదులు ఉన్నట్లు తెలిసింది. ఈ విషయం పై మార్కెటింగ్ డీయం ఆలీం ను వివరణ కోరగా....మద్యం మత్తులో విధులకు హజరైన కార్యదర్శి పై తీరు -పై ఉన్నతాధికారులకు తెలిపినట్లు పేర్కొన్నారు. ఫిర్యాదుల పై సమగ్ర విచారణ చేసి నివేదిక ను పంపనున్నట్లు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు "తీసుకుంటామని తెలిపారు.

## జిల్లాలో మార్కెట్ కమిటిల ద్వారా రూ.45.07 కోట్ల ఆదాయం
– మత్కేపల్లి మార్కెట్ అభివృద్ధికి రూ.8 కోట్ల మంజూరు – జిల్లా మార్కెటింగ్ అధికారి యంఏ ఆలీం



**నేలకొండపల్లి, మార్చి 28 ప్రజా జ్యోతి:** జిల్లాలోని వ్యవసాయ మార్కెట్ కమిటిల ద్వారా ఈ ఏడాది రూ.45.07 కోట్ల ఆదాయం సమకూరినట్లు జిల్లా మార్కెటింగ్'అధికారి యం.ఏ.ఆలీం పేర్కొన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయం ను శనివారం ఆకస్మికంగా తనీఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... జిల్లాలోని 21 చెకోపోస్టుల ద్వారా మార్కెట్ కమిటి కార్యాలయాల ద్వారా ఈ ఏడాది టార్గెట్ కు చేరువలో ఉన్నట్లు తెలిపారు. ఈ సీజన్ లో రూ.69.50 కోట్ల ను వసూలు లక్ష్యం ఉండగా...ఇప్పటికే రూ.45.07 కోట్ల ను వసూలు చేసినట్లు తెలిపారు. "అంతే కాకుండా ధాన్యం కోనుగోలు కు సంబంధించి సివిల్ సప్లై శాఖ నుంచి రూ.3.92 కోట్లు, ప్రవేట్ గా రూ.8 కోట్లు రావాల్సి ఉందని తెలిపారు. జిల్లాలో మత్కేపల్లి నూతన మార్కెట్ అభివృద్ధి కి ఖమ్మం మార్కెట్ నుంచి రూ.7 కోట్లు, నేలకొండపల్లి మార్కెట్ నుంచి రూ.1 కోటి ని అందించాలని ప్రతిపాధనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. అదే విధంగా సిబ్బంది ని కూడ ఖమ్మం మార్కెట్ నుంచి ముగ్గురు, నేలకొండపల్లి మార్కెట్ నుంచి నలుగురు ను సర్దుబాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చోరవ తో ఖమ్మం లో రూ.155 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న అత్యాధునిక మిర్చి మార్కెట్ ను జూన్ నాటికి పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఈ మార్కెట్ వలన దాదాపు 2 లక్షల బస్తాలు నిల్వలు చేసుకునే సామర్థ్యం ఉంటుందని తెలిపారు. జిల్లాలో సీసీఐ 8 కేంద్రాల ద్వారా 20 వేల మంది రైతుల నుంచి 45 వేల మెట్రిక్ టన్నుల పత్తి ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. కపాస్ కిసాన్ విధానం రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు.

## కల్యాణ రాముడికి మహా పట్టాభిషేకం

- భక్తుల జయజయధ్వానాల మధ్య రాజలాంఛనాల సమర్పణ
- రామచంద్రుడికి అష్టోత్తర శతనామార్చన
- పట్టు వస్త్రాలు సమర్పించిన గవర్నర్ శివప్రతాప్ శుక్ల
- హాజరైన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కలెక్టర్










**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మార్చి 28, ప్రజా జ్యోతి:** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీరామనవమి వసంతపక్ష బ్రహ్మోత్సవాల్లో భాగంగా కల్యాణ రాముడికి శనివారం శ్రీరామ మహా పట్టాభిషేకం అత్యంత వైభవంగా నిర్వహించారు. పాంచరాత్రాగమ శాస్త్రం ప్రకారం సాగిన ఈ మహోత్సవంలో భక్తుల జయజయధ్వానాల మధ్య కల్యాణ సార్వభౌముడికి రాజలాంఛనాలు సమర్పించారు. శ్రీరామనవమిని పురస్కరించుకొని శుక్రవారం సీతారాముల కళ్యాణాన్ని కన్నులపండువగా నిర్వహించగా, పుష్యమి నక్షత్ర పర్వదినాన కల్యాణ రాముడికి పట్టాభిషేక ఘట్టాన్ని మిథిలా స్టేడియంలో భక్తజన కోలాహలం నడుమ నిర్వహించారు. నూతన దంపతులైన సీతారామచంద్రస్వామివారిని శనివారం ఉదయం 9.40 గంటలకు ఆలయం నుంచి మేళతాళాలు, భజన్త్రీలు, వేదపండితుల మంత్రోచ్ఛారణలు, భక్తుల కోలాటాల మధ్య మిథిలా స్టేడియంకు తీసుకువచ్చారు. ఉదయం 10.30 గంటలకు అక్కడికి చేరుకుని, 10.48 గంటలకు శిల్పకళాశోభితమైన కళ్యాణ మండపంలో ఆసీనులయ్యారు. అనంతరం అర్చకస్వాములు, వేదపండితులు పట్టాభిషేక కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రారంభంలో విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం నిర్వహించి, కలశారాధన అనంతరం రాజలాంఛనాలతో పట్టాభిషేకాన్ని ఘనంగా చేపట్టారు. ఎనిమిది మంది వైదిక మంత్రులు పాల్గొనగా, వశిష్ఠ స్థానంలో భద్రాద్రి దేవస్థానం విశ్రాంత ముఖ్య అర్చకులు అమరవాది వెంకట సీతారామానుజాచార్యులు ఉన్నారు. తదుపరి తారకమంత్రం, అష్టోత్తర శతనామార్చన నిర్వహించారు. శ్రీరామ మహాసామ్రాజ్య ఘట్టంలో భాగంగా ఒక్కొక్కటి స్వామివారికి అలంకరించారు. ముందుగా బంగారు పాదుకలను సమర్పించి, అనంతరం రాజదండం, రాజముద్రిక, భక్తరామదాసు చేయించిన పచ్చల పతకం శ్రీరాముడికి, చింతాకు పతకం సీతమ్మకు, శ్రీరామమాడను లక్ష్మణస్వామికి సమర్పించారు. తదుపరి చామరం, బంగారు చత్రం, రాజఖడ్గం సమర్పించి చివరగా సామ్రాట్ కిరీటాన్ని ధరింపజేశారు. దేవేంద్రుడు పంపిన కానుకగా చెప్పబడే ముత్యాలహారాన్ని తొలుత శ్రీరాముడికి ధరింపజేసి, అనంతరం అది సీతమ్మకు, తరువాత భక్తుల ప్రతినిధిగా హనుమంతుడికి సమర్పించారు. అనంతరం సమస్త నదీజలాలు, నాలుగు సముద్రాల నుంచి సేకరించిన తీర్థాలతో స్వామివారికి ప్రోక్షణ నిర్వహించారు. ఆ తీర్థజలాలను గవర్నర్ శివప్రతాప్ శుక్ల, మత్రి తుమ్మల నాగేశ్వరరావు భక్తులపై ప్రోక్షణ చేశారు. ఈ సందర్భంగా గవర్నర్ శివప్రతాప్ శుక్ల స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఆహోబిల మఠం, చినజీయర్ స్వామి, కంచి పీఠం, భక్తరామదాసు వారసుల తరపున కూడా ప్రతినిధులు పట్టు వస్త్రాలను సమర్పించారు. భద్రాచలం చేరుకున్న గవర్నర్‌కు బీపీఎల్ పాఠశాల హెలిప్యాడ్ వద్ద మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్ రాజ్, ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ అంకిత్, ఐటీడీఏ పీఓ బి. రాహుల్, ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, దేవస్థానం ఈవో దామోదర్ రావు, ప్రథమ శ్రేణి న్యాయాధికారి శివనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో భద్రగిరి మార్ట్
– ప్రారంభించిన రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా దంపతులు
– పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మార్చి 28, ప్రజా జ్యోతి:** భద్రాచలంలో ఐటీడీఏ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన గిరి మార్ట్ ను గవర్నర్ శివప్రతాప్ శుక్లా, రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్ట్ లోని అటవీ ఉత్పత్తులను గవర్నర్ దంపతులు పరిశీలించారు. అనంతరం గవర్నర్ శుక్లా మాట్లాడుతూ ప్రజా ఉపయోగకర అనేక అటవీ వస్తువులను ఈ మార్ట్ లో అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని, ఇవి ప్రజలకు ఎంతగానో ఉపకరిస్తాయని ఇందుకు కృషి చేసిన ఐటీడీఏ పీఓ బి.రాహుల్ ని గవర్నర్ ఈ సందర్భంగా అభినందించారు. గిరిజనుల ఆర్థికాభివృద్ధి, వారి ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ కల్పించడం లక్ష్యంగా ఈ గిరి మార్ట్ ను ఏర్పాటు చేసినట్లు అధికారులు గవర్నర్‌కు వివరించారు. అడవి ఉత్పత్తులు, సేంద్రీయ ఆహార పదార్థాలు, గిరిజన హస్తకళా వస్తువులను ఒకే వేదికపై విక్రయానికి అందుబాటులో ఉంచడం ద్వారా గిరిజనులకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు. అనంతరం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గిరిజన ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ అబ కల్పించడంతోపాటు స్థానిక గిరిజన కుటుంబాలకు ఆర్థిక బలాన్ని అందించే సదాశయంతో ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ మార్టును స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని, ఇప్పటికే ట్రైబల్ మ్యూజియం వంటి వినూత్న కార్యక్రమాలతో గుర్తింపు పొందిన పిఓ రాహుల్ భద్రగిరి మార్ట్ అందుబాటులోకి తేవడంతో మరో మైల్ రాయిగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ అంకిత్,భద్రాచలం ఐటీడీఏ పీవో బి రాహుల్, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ, శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మ, సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ మరియు ఐటీడీఏ యూనిట్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### తేనెటీగల పెంపకంతో
## ఆర్థికాభివృద్ధి సాధించాలి
శిక్షణను అందిపుచ్చుకుని స్వయం ఉపాధి వైపు అడుగులేయాలి
– ఐటీడీఏ పీవో బి రాహుల్ పిలుపు
– ముగిసిన ఐదు రోజుల శిక్షణ



**భద్రాచలం టౌన్ , మార్చి 28 ప్రజాజ్యోతి** , తేనెటీగల పెంపకంపై శిక్షణ తీసుకున్న యువతీ యువకులు మార్కెట్ సౌకర్యం కల్పించుకొని జీవనోపాధి కల్పించుకొని ఆర్థికంగా ఎదగాలని ఐటీడీఏ పీవో బి. రాహుల్ యువతి యువకులకు సూచించారు. శనివారం నాడు ఐటీడీఏ ప్రాంగణంలోని వైటీసీలో హనీ బీ (తేనెటీగల) పెంపకం ఐదు రోజులపాటు నిర్వహించిన శిక్షణ ముగింపు సందర్భంగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన గ్రామాలలో గిరిజనులు సేకరించే తేనెకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని, దానికి అనుగుణంగా శిక్షణ తీసుకున్న యువతీ యువకులు సద్వినియోగం చేసుకొని తేనెను సేకరించి మార్కెట్ సౌకర్యం కల్పించుకొని జీవనోపాధి పెంపొందించుకోవాలని అన్నారు. ఐదు రోజుల తీసుకున్న శిక్షణలో శిక్షకులు అందించిన మెలకువలు ముఖ్యంగా తేనెటీగల ప్రాముఖ్యత, తేనె ఉత్పత్తి, వ్యాపారం చేసుకునే విధానం, మార్కెటింగ్ సౌకర్యం కల్పించుకోవడం, వాట్సాప్ మరియు ఆన్లైన్ ద్వారా అమ్ముకునే విధానం, తేనెను సేకరించడానికి కాలనీలా నిర్వహణ, సీజన్కు అనుగుణంగా తీసుకునే జాగ్రత్తలు, తేనె సేకరణ విధానము, బి బాక్సులను ఎలా నిర్వహించాలో అలాగే తేనె తీగల కాలనీలను ఏ విధంగా పరిశీలించాలో క్షుణ్ణంగా తెలుసుకున్నందున వెంటనే ఆచరణలో పెట్టి తేనె తీగల పెంపకం ద్వారా అదనపు ఆదాయం పొందాలని అన్నారు. అనంతరం శిక్షణ తీసుకున్న యువతీ యువకులకు శిక్షణ పూర్తయిన సర్టిఫికెట్లు మరియు హనీ బీ బాక్సులను అందించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, జేడీఎం హరికృష్ణ మరియు యువతి యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

సర్పంచ్ రాయికంటి విజయ్ కుమార్

అంగన్వాడీలో అక్షరాభ్యాసాలు, అన్నప్రాసనలు

యాచారం, మార్చి 28 (ప్రజాజ్యోతి): బలవర్ధకమైన పౌష్టికాహారం తోనే పిల్లల్లో ఎదుగుదల ఉంటుందని సర్పంచ్ రాయికంటి విజయ్ కుమార్ చెప్పారు. ప్రజా పాలనా ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం మండల పరిధిలోని నందివనపర్తిలో మూడవ అంగన్వాడీ



కేంద్రంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో తల్లులకు సమావేశం నిర్వహించారు. పాల్గొన్నారు సర్పంచ్ మాట్లాడుతూ.. పౌష్టికాహారం తోనే ఆరోగ్యం పరిపుష్టిగా ఉంటుందని, అంగన్వాడిల ద్వారా పోషకాలతో కూడిన ఆహారాన్ని అందిస్తారని చెప్పారు. గర్భిణీలు, బాలింతలు, పిల్లలు పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. అనంతరం పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసాలు, అన్నప్రాసనలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ సరళ, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## రు. 15 లక్షల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

చిలుకూరు మార్చి 28:( ప్రజా జ్యోతి )
మండల కేంద్రంలోని ఉపాధి హామీ నిధులు రూ.15 లక్షలు నిధులు మంజూరైనట్లు ఎంపీడీవో ముక్కపాటి నరసింహారావు తెలిపారు,



శనివారం 12వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్య, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా, సర్పంచ్ కొల్లు పుల్లమ్మ,మాట్లాడుతూ. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నిలపనున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో, గ్రామ కార్యదర్శి షరీఫుద్దీన్ ఉప సర్పంచ్ నాగయ్య, వార్డు సభ్యులు స్థానిక నాయకులు గ్రామస్తులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

## ఇరాన్ నేత మొజ్తబా ఖమేనీ కూడా మరణించే ఉంటాడు

కార్యకలాపాల వల్ల ఇరాన్ బలహీనపడిందని ట్రంప్ ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. ఇరాన్ సైనిక సామర్థ్యాలను నిర్మూలించడంలో అమెరికా దళాలు అంచనాలకు మించి పనిచేశాయని ఆయన అన్నారు. 'ఇరాన్ నౌకాదళం అంతమైపోయింది. అదంతా అఖాతపు అడుగున మునిగిపోయింది.. వారి వైమానిక దళం పూర్తిగా, సమూలంగా నాశనమైంది. వారి విమాన నిరోధక, సమాచార ప్రసార సామర్థ్యాలు పూర్తిగా నిర్వీర్యమైపో యాయి. అంతేకాదు, ఇరాన్ నాయకత్వం, సైనిక శక్తి కూడా నాశనమైంది. వారి నాయకులందరూ చనిపోయారు.. వారి సుప్రీం లీడర్ ఇక సర్వోన్నతుడు కాదు. ఆయన మరణించారని ట్రంప్ అన్నారు. ఇరాన్ ఆయుధ నిల్వలను తాము చిన్నాభిన్నం చేస్తున్నామని, ఎవరూ ఊహించని స్థాయిలో వారి క్షిపణి, డ్రోన్ కర్మాగారాలను ధ్వంసం చేస్తున్నామని ట్రంప్ తెలిపారు. వారి రక్షణ పారిశ్రామిక స్థావరాన్ని తుడిచిపెట్టేశామని ట్రంప్ చెప్పుకొచ్చారు. ఆయతొల్లా అలీ ఖమేనీ మరణం తర్వాత, ఆయన కుమారుడైన మొజ్తబా ఖమేనీ ఇరాన్ బాధ్యతలు చేపట్టినట్లు వార్తలు వచ్చాయి. ఆయన ఇరాన్ రాజకీయాల్లో అత్యంత శక్తివంతుడిగా, వివాదాస్పద వ్యక్తిగా పేరు పొందారు. అయితే, ఆయన బాధ్యతలు చేపట్టిన కొద్ది రోజుల్లోనే ఇటువంటి వార్తలు రావడం గమనార్హం. ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలను ఇరాన్ ప్రభుత్వం ఇప్పటి వరకు అధికారికంగా ధృవీకరించలేదు, ఖండించలేదు. సాధారణంగా ఇరాన్ తన అత్యున్నత నాయకుల ఆరోగ్య స్థితిగతులను అత్యంత రహస్యంగా ఉంచుతుంది. గతంలో కూడా అలీ ఖమేనీ ఆరోగ్యంపై అనేక పుకార్లు వచ్చినప్పుడు ఇరాన్ నిశ్శబ్దంగానే ఉంది. ఇదే క్రమంలో వెనిజులా, ఇరాన్ తర్వాత క్యూబాపైనే అమెరికా సైన్యం దాడులు జరపనున్నట్లు ట్రంప్ హెచ్చరించారు. వెనిజులా, ఇరాన్‌పై అమెరికా సైన్యాలు విజయం సాధించాయని ట్రంప్ గొప్పగా చెప్పుకున్నారు. అమెరికా సైన్యపు విజయాలను ఈ సందర్భంగా ఆయన ప్రశంసించారు. ఈ సదస్సులో ట్రంప్ మాట్లాడుతూ.. 'మా ప్రభుత్వం ఇటీవలి వారాల్లో క్యూబా నాయకత్వంలోని కొన్ని వర్గాలతో చర్చలు ప్రారంభించాం.. అమెరికా సైన్యం క్యూబాపై ప్రత్యక్ష సైనిక చర్యకు పాల్పడవచ్చని ' అని కూడా ఈ సందర్భంగా ట్రంప్ చెప్పారు. కొన్నిసార్లు సైన్యాన్ని ఉపయోగించాల్సి వస్తుంది. అన్నట్టు తర్వాతి వంతు క్యూబాదే' అని అన్నారు. ఈ మాటలు అన్నతర్వాత ట్రంప్ మరలా.. నేను అలా అనలేదని అనుకోండి అని ట్రంప్ అన్నారు. ఈ నేపథ్యంలో భవిష్యత్తులో జరగబోయే సైనిక ఘర్షణను నివారించే ప్రయత్నంలో తమ దేశం అమెరికాతో చర్చలు జరుపుతోందని క్యూబా అధ్యక్షుడు మిగెల్ డియాజ్ కానెల్ అంగీకరించారు.

# ఎక్సైజ్ ముసుగులో నకిలీ దాడులు?

**బెల్ట్ షాపులపై బెదిరింపుల రాజ్యం**

**మద్యం సరఫరాలో డబుల్ గేమ్**

**వైన్ షాప్ సిబ్బంది అసలు సూత్రధారులు**

కోదాడ టౌన్, మార్చి 28 (ప్రజా జ్యోతి): కోదాడ మండలంలో ఎక్సైజ్ అధికారుల ముసుగులో మద్యం మాఫియా దందా నడిపిన ఘటన వెలుగులోకి రావడంతో ప్రాంతంలో కలకలం రేగింది. రాంపురం క్రాస్ రోడ్‌లోని ఒక వైన్ షాప్‌కు చెందిన సిబ్బంది ఎక్సైజ్ అధికారులమని చెప్పి బెల్ట్ షాపులపై నకిలీ దాడులు నిర్వహించినట్లు తెలుస్తోంది."తని ఖీలు" పేరుతో ఇళ్లలోకి వెళ్లి, బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారిని అక్రమ మద్యం ఉందని బెదిరిస్తూ భయభ్రాంతులకు గురిచేశారు. అయితే, ఇదే మద్యం సరఫరా చేస్తున్న అసలు వ్యక్తులే వీరని బయటపడటంతో ఈ వ్యవహారం పెద్ద ఎత్తున చర్చనీయాంశమైంది.



### డబుల్ గేమ్‌తో అక్రమ వ్యాపారం..

వైన్ షాప్ సిబ్బంది ఒకవైపు ఎక్సైజ్ అధికారుల్లా నటిస్తూ తనిఖీలు చేసినట్లు నాటకం ఆడగా, మరోవైపు గుప్తంగా అక్రమ మద్యం సరఫరా కొనసాగించినట్లు ఆరోపణలు ఉన్నాయి. బెల్ట్ షాపుల యజమానులను భయపెట్టి, తమ దగ్గర నుంచే మద్యం కొనాలని ఒత్తిడి తెచ్చి లాభాలు పొందినట్లు తెలుస్తోంది. ఈ విధంగా అధికారుల పేరును ఉపయోగించి అక్రమంగా డబ్బు వసూలు చేయడం, అలాగే మద్యం విక్రయాలు పెంచుకోవడం వంటి చర్యలు జరిపినట్లు స్థానికులు చెబుతున్నారు. మేళ్లచెరువు ఎక్సైజ్ అధికారుల దాడితో బయటపడిన నిజం స్థానికుల నుంచి సమాచారం అందుకున్న మేళ్లచెరువు ఎక్సైజ్ అధికారులు వెంటనే రంగంలోకి దిగి దాడులు నిర్వహించారు. విచారణలో నకిలీ అధికారులుగా వ్యవహరించిన వారు వైన్ షాప్ సిబ్బందేనని నిర్ధారణకు వచ్చారు. దీంతో ఈ కేసు మరింత తీవ్రతరమైంది. అధికారులు సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సమాచారం..

### వ్యాపారుల్లో భయం.. ప్రజల్లో తీవ్ర ఆగ్రహం:

ఈ ఘటనతో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారిలో భయాందోళనలు నెలకొన్నాయి. ఎవరైనా నిజమైన అధికారులా, నకిలీ వారా అన్న సందేహం కలుగుతోందని వారు చెబుతున్నారు. ఇక సాధారణ ప్రజలు కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల పేరుతో ఇలాంటి మోసాలు చేయడం సరికాదని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

### అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన..

ఈ ఘటన నేపథ్యంలో ఎక్సైజ్ శాఖ ప్రజలకు కీలక సూచనలు జారీ చేసింది. ఎవరైనా అధికారులమని చెప్పి తనిఖీలు నిర్వహిస్తే, వారి గుర్తింపు కార్డులు తప్పనిసరిగా పరిశీలించాలని సూచించింది. అనుమానం ఉన్నప్పుడు వెంటనే సమీప ఎక్సైజ్ కార్యాలయం లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని హెచ్చరించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండటం ద్వారా ఇలాంటి మోసాలను నివారించవచ్చని అధికారులు తెలిపారు.

# ఏప్రిల్ 6న పిప్పిరి కి సీఎం రేవంత్ రెడ్డి రాక

**అధికారికంగా పర్యటన ఖరారు**

**పీపుల్స్ మార్చ్ పాదయాత్ర వే దిక పిప్పిరిలో ఏప్రిల్ 6న ము ఖ్యమంత్రి భారీ బహిరంగ సభ**

**పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు మూడేళ్లు పూర్తి**

**99 రోజుల ప్రజాపాలన ఉత్స వాల్లో భాగంగా భారీ బహిరం గ సభ నిర్వహణ**

**ముఖ్యమంత్రి బహిరంగ సభ ఏర్పాట్లపై ఉమ్మడి అదిలాబాద్ జిల్లా కలెక్టర్లు, రాష్ట్ర ఉన్నత అధికారులతో డిప్యూటీ సీ ఎం భట్టి విక్రమార్క సమీక్ష**

**పీపుల్స్ మార్చ్ పాదయాత్ర లో ఇచ్చిన హామీల అమలు చేసే పత్రాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు కావలసిన అన్ని ఏర్పాట్లు చేయాలని అ ధికారులకు దిశ, నిర్దేశం చేసి న ఉప ముఖ్యమంత్రి భట్టి వి క్రమార్క**

ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 28, (ప్రజా జ్యోతి)
ఏప్రిల్ అరుణ ఆదిలాబాద్ జిల్లా బజార్హత్నూర్ మండలం పిప్పిరి గ్రామానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్నారు. ఈ మేరకు అధికారిక పర్యటన ఖరారైం ది.రాష్ట్రంలో పెద్ద ఎత్తున జ రుగుతున్న 99 రోజుల 'ప్రజా పాలన' ఉత్సవాలలో భాగం గా,కాంగ్రెస్ పార్టీ అధికారం లో కి రావడానికి బలమైన పునా ది వేసిన 'పీపుల్స్ మార్చ్' పా దయాత్ర మూడేళ్లు పూర్తి చే సుకున్న సందర్భాన్ని పురస్క రించుకుని ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం లోని బ జార్ హత్నూర్ మండలం పి ప్పిరి గ్రామంలో ఏప్రిల్ 6న ని ర్వహించే ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి భారీ బహిరంగ సభకు అ ధికారులు అన్నీ ఏర్పాట్లు సిద్ధం చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. శనివారం అసెం బ్లీ



కమిటీ హాల్‌లో రాష్ట్ర ఉన్న త అధికారులు, ఉమ్మడి ఆది లాబాద్ జిల్లా కలెక్టర్లతో మం త్రి జూపల్లి కృష్ణారావుతో కలి సి ఉప ముఖ్యమంత్రి భట్టి వి క్రమార్క సమీక్షా సమావేశం నిర్వహించి, అధికారులకు ది శ, నిర్దేశం చేశారు. ఈ సంద ర్భంగా డిప్యూటీ సీఎం మాట్లా డుతూ మూడేళ్ల క్రితం తాను చేపట్టిన 'పీపుల్స్ మార్చ్' పా దయాత్ర పిప్పిరి గ్రామం నుం చే ప్రారంభమైందని గుర్తు చే శారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మాట ఇస్తే, అధికారంలోకి వ చ్చిన తర్వాత దానిని తప్ప కుండా నెరవేరుస్తుంద న్నారు. అందుకే ఈ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా, పాదయాత్ర సమయంలో కొన్ని వర్గాల ప్ర జలకు ఇచ్చిన హామీల అమ లు పత్రాలను అందజేస్తామని స్పష్టం చేశారు. ఏప్రిల్ 6న ఉ దయం 11 గంటలకు ముఖ్య మంత్రి బాసరకు చేరుకుని ప్ర త్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం అక్కడ జరిగే కా ర్యక్రమంలో పాల్గొని, మధ్యా హ్నం 2 గంటలకు పిప్పిరి గ్రా మానికి చేరుకుని బహిరంగ స భలో ప్రసంగి స్తారని ఆయన వి వరించారు. " రాష్ట్రంలో '99 రోజుల ప్రజాపాలన ఉత్సవా లు' ఘనంగా జరుగుతున్నా యి. ఇందులో భాగంగానే గ్రా మసభల నిర్వహణతో పాటు, ముఖ్యమంత్రి భారీ బహిరంగ సభను పిప్పిరిలో ఏర్పాటు చే యాలని ప్రభుత్వం నిర్ణయిం చింది. "అని తెలిపారు.గత కాంగ్రెస్ ప్రభుత్వాలు పేదలకు పంపిణీ చేసిన అసైన్డ్ భూము లను, గత బిఆర్ఎస్ ప్రభు త్వం 'ధరణి' పోర్టల్ ద్వారా ప్రొహిబిషన్ (నిషేధిత) జాబి తాలో చేర్చిందని, దీనివల్ల రైతులు ఎదుర్కొన్న ఇబ్బందు లను 'పీపుల్స్ మార్చ్' పాద యాత్ర సందర్భంగా తన దృష్టి కి తీసుకువచ్చారని ఆయన గుర్తుచేశారు. ఆనాడు పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నాటి సీఎల్పీ నేతగా తాను కలిసి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులను వేధిస్తున్న ధర ణిని రద్దు చేసి, పారదర్శక మై న వ్యవస్థను తెస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఆ మా ట ప్రకారమే అధికారంలోకి రా గానే 'భూభారతి' చట్టాన్ని తీ సుకువచ్చామని చెప్పారు. గ త ప్రభుత్వం అసైన్డ్ భూముల ను 'పార్ట్-బి'లో పెట్టి రైతులకు హక్కులు లేకుండా చేసిందని, కానీ తమ ప్రభుత్వం చట్టబ ద్ధంగా వారి హక్కులను కాపా డుతుందని స్పష్టం చేస్తూ, ఈ దిశగా చర్యలు తీసుకోవాలని ఉమ్మడి జిల్లాల కలెక్టర్లకు సూ చించారు. 2004లో జలయ జ్ఞం కార్యక్రమంలో భాగంగా ఆడ వద్ద కొమరం భీమ్ ప్రాజె క్టు పనులు ప్రారంభమైనప్ప టికీ, గత పది ఏళ్లుగా కాలువ ల నిర్మాణం పూర్తి కాకపోవ డంతో సాగునీరు అందక రైతు లు ఇబ్బందులు పడుతున్నార ని గుర్తు చేశారు. ఈ నేపథ్యం లో కుడి మరియు ఎడమ కా లువలను వెంటనే పూర్తి చే యడానికి తగిన చర్యలు తీ సుకోవాలని అధికా రులను ఆదేశించారు. అలాగే చిక్ మా ను, పులి మడుగు, కుప్టీ, త్రివే ణి సంగమం ప్రాజెక్టులకు సం బంధించిన ప్రస్తుత స్థితిగతు లపై వివరాలు ఆరా తీశారు. గిరిజనుల అభ్యున్నతి కోసం 'ఇందిరా సౌర గిరి జల వికా సం' పథకం ద్వారా సాగును ప్రోత్సహించాలని సూచించా రు. గిరిజన మహిళలు స్వ యం ఉపాధిలో రాణించేలా వారికి వడ్డీ లేని రుణాలు అం దిస్తూ తగిన ప్రణాళికలు రూ పొందించాలని



ఆదేశించారు. గతంలో పాదయాత్ర సంద ర్భంగా కేస్లాపూర్ లోని నాగో బా దేవాలయాన్ని సందర్శించి నప్పుడు, మెస్రం వంశీయులు తమ సమస్యలను వివరించి ఆలయ అభివృద్ధిని కోరిన వి షయాన్ని ఈ సందర్భంగా ప్ర స్తావించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆలయ అభివృద్ధి కోసం నిధులు కేటా యించామని తెలిపారు.ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను క్షే త్రస్థాయిలోకి తీసుకెళ్లి, అర్హు లైన లబ్ధిదారులందరికీ అందే లా చూడాల్సిన బాధ్యత అధి కారులపైనే ఉందని స్పష్టం చేశారు. అదే విధంగా, ఈ ఏ డాది జూన్ 2 నుండి ప్రారం భించబోయే నూతన పథకాల గురించి ప్రజలకు వివరించా లని సూచించారు. ప్రతి ని యోజకవ ర్గానికి 3,500 ఇంది రమ్మ ఇళ్లను మంజూరు చేశా మని, అయితే పాదయాత్రలో చాలామంది పేదలు ఇళ్ల కో సం విన్నవించుకున్నారని గు ర్తు చేశారు. ఏజెన్సీ, గిరిజన ప్రాంతాల్లో మంజూరు చేసిన ఇళ్ల సంఖ్య కంటే ఎక్కువ దర ఖాస్తులు వచ్చినా వాటిని స్వీ కరించాలని, అర్హులందరికీ ఇ ళ్లు ఇవ్వడానికి ప్రభుత్వం సి ద్ధంగా ఉందని ప్రకటించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు, సీఎం సలహాదారులు రాజ్య సభ సభ్యులు వేం నరేందర్ రె డ్డి, ప్రభుత్వ సలహా దారులు, శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి లు మాట్లాడుతూ ప్రజా పాల న 99 రోజుల ఉత్సవాలతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం అధి కారంలోకి రావడానికి ఆనాటి సీఎల్పీ నేత ప్రస్తుత ఉప ము ఖ్యమంత్రి భట్టి విక్రమార్క పి ప్పిరి గ్రామం నుంచి చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర మూడేళ్లు పూర్తయిన సంద ర్భంగా ఈనెల 6న నిర్వహిం చే ఈ భారీ బహిరంగ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హా జరవుతున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి హాజరవు తున్న బహిరంగ సభకు అన్ని శాఖల అధికారులు సమన్వయం చే సుకొని అన్ని ఏర్పాట్లు చేయా లని కోరారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో ప్రజలకు ఇచ్చి న హామీలను నెరవేర్చ డానికి కలెక్టర్లు తగిన చర్యలు తీసు కోవాలని సూచించారు. చట్ట బద్ధంగా ఉన్న వాటిని పరిష్క రించాలని, సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న అ ర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి ముఖ్యమంత్రి చేతుల మీ దుగా వారికి మంజూరు పత్రా లను అందించే విధంగా చూ డాలన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, వెడమ బొజ్జు, ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సం దీప్ కుమార్ సుల్తానియా, ప్లా నింగ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ గౌరవ ఉప్పల్, ఎడ్యుకేషన్ సెక్రెటరీ యోగితారాణా, ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఆసి ఫాబాద్ కొమరం భీం జిల్లా కలెక్టర్ హరిత, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డిప్యూటీ సీఎం సెక్రెటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొ న్నారు.

# కాళేశ్వరం అవినీతికి కేసీఆర్ బాధ్యుడు



మొదటిపేజీ తరువాయి..

మాట్లాడుతూ..'కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు కేసీఆర్ అతిపెద్ద ఇంజనీర్. టోపి పెట్టుకొని ప్రాజెక్టును డిజైన్ చేసింది ఆయనే. ఈ ప్రాజెక్టు కుంగిపోవడానికి, ప్రజా ధనం వృథా కావడానికి కేసీఆర్ నిర్ణయాలే కారణం. ప్రజలు ప్రతి విషయాన్నీ గమనించి సరైన నిర్ణయం తీసుకుంటున్నారు' అని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై చర్యలు తీసుకోవడంలో అధికార ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని అన్నారు. 'సీఎం రేవంత్ రెడ్డి ఉపయోగిస్తున్న భాష తెలంగాణ సమాజం తలదించుకునేలా ఉంది. ప్రజలు సైతం ఆయన భాషపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి మరీ దిగజారిపోయి.. ప్రధాని నరేంద్ర మోదీపై విమర్శలు చేస్తున్నారు. ఇప్పటికైనా ఆయన వ్యవహార శైలి మార్చుకుంటే మంచిదని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శించారు. ముఖ్యమంత్రికి ఎన్నికల ముందు గుడ్లు గుర్తుకు వస్తాయి. గాడిద గుడ్లు అంటారు. ఎన్నికలు అయిపోయాక తొండలు గుర్తుకు వస్తాయి. తొక్కుడు గుర్తుకు వస్తుందన్నారు. కాళేశ్వరం గురించి ప్రస్తావిస్తూ.. ఆ ప్రాజెక్టును డిజైన్ చేసింది కేసీఆర్ ప్రభుత్వమే అన్నారు.. కాళేశ్వరం కూలిపోవడానికి అప్పుడున్న బీఆర్ఎస్ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌తో కుమ్మక్కయ్యారని విమర్శించారు. రేవంత్‌రెడ్డి, కేసీఆర్‌లు కలిసే రాజకీయం చేస్తారని ఆరోపించారు. 'ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన స్థాయి మరిచి మాట్లాడుతున్నారు. రేవంత్ రెడ్డి తెలంగాణకి ముఖ్యమంత్రి.. ఉత్తరాది రాష్ట్రాల నాయకుడు కాదు. ముందు మీరు ప్రకటించిన మొదలు ఆరు గ్యారంటీలు అమలు చెయ్యాలి. కేంద్రం ఏమిస్తున్నదో తెలంగాణ ప్రజానీకానికి తెలుసు. తెలంగాణ రాష్ట్రం ఖజానా పరిస్థితి బాగాలేదు.' అని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కొత్త పార్టీ పెడతారనే ప్రచారంపై బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన మాట్లాడుతూ..'తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు ఇది సంకేతం. ప్రజాస్వామ్యంలో ఎవరైనా రాజకీయ పార్టీ స్థాపించే హక్కు కలిగి ఉంటారు.

## ఆర్‌బిఎల్ కుంభకోణంలో 139 కోట్ల లావావేవీలు

మొదటిపేజీ తరువాయి..

ఇప్పటివరకు బ్యాంకు సిబ్బందితో సహా మొత్తం 13 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మోసంలో విస్తుపోయే నిజం ఏమిటంటే, సాక్షాత్తు బ్యాంకు మేనేజర్ , క్యాషియర్ నేరగాళ్లతో చేతులు కలిపారు. సైబర్ నేరగాళ్లు వివిధ ప్రాంతాల్లో బాధితుల నుండి కొట్టేసిన సొమ్మును ఈ బ్యాంకులోని కరెంట్ అకౌంట్లలోకి మళ్లించేవారు. నిందితులకు సహకరించినందుకు గాను బ్యాంకు సిబ్బంది భారీగా లబ్ధి పొందినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. నిందితులు సుమారు 2,000 మందితో ఒక పెద్ద నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసి, కమిషన్ల ఆశ చూపి సామాన్య ప్రజల పేరుతో ఖాతాలను తెరిపించారు. ప్రతి లక్ష రూపాయల లావాదేవీకి అకౌంట్ హోల్డర్‌కు రూ. 2,000 కమిషన్ ఇస్తూ, వారి ఖాతాలను కేవలం ఒక ముసుగులా వాడుకున్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967